ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 2

మార్చి, 2014

ఎడిటర్
**జి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

Estd. 1954
AMR-APARD

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ........ 2
సామాజిక పెట్టుబడిని పేదరిక నిర్మూలనకు సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉంది ........ 3
ఆర్.జి.పి.ఎస్. అభియాన్ కార్యక్రమం ప్రజలకే చేరేలా ఐ.ఇ.సి పై వర్క్‌షాప్ ........ 4
క్రింది స్థాయి మహిళలకు అభివృద్ధి ఫలితాలు చేరేటట్టు కృషి చేయాలి ........ 5
అపార్డ్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారుల సమావేశం ........ 6
పరిశుభ్రత, పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత ఇవ్వడం ........ 6
సర్పంచులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి ........ 7
ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీల అభివృద్ధి ........ 9
ఆదివాసి మహిళలు - సాధికారికత ........ 12
మహిళలకు చట్ట సంరక్షణలు ........ 14
గ్రామాల సమగ్ర ప్రణాళికపై (టిఓటి) శిక్షణాధికారులకు అపార్డ్‌లో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ........ 16
ప్లాస్టిక్ వల్ల కలిగే కాలుష్యం ఇతర ప్రమాదాల పై పోరాటం ........ 17
పండ్ల తోటల పెంపకం ద్వారా అభివృద్ధి చెందిన రైతు ........ 18
ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడు ........ 19
ఆరోగ్య సంరక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ........ 22
గ్రామీణ నిరుపేదల జీవితాల్లో ఆశాదీపం - సెర్ప్ ........ 25
తమలపాకు - సాగు విధానం ........ 28
నెలరోజుల ఇండక్షన్ శిక్షణా కార్యక్రమం ఏడిఎస్/ఏఎస్ఓస్ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ & స్టాటిస్టిక్స్ ప్రారంభం ........ 30
ఓటును సద్వినియోగం చేసుకొండి ! ........ 31
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ........ 32
మైక్రోసాఫ్ట్ సిఇఓగా నాదెళ్ల సత్య తెలుగు తేజం ........ 34
అమెరికా సదస్సుకు ఒడిశా మహిళా సర్పంచ్ ........ 34
భారతీయ రాజకీయాలలో స్త్రీల ప్రాతినిధ్యం - ఒక పరిశీలన ........ 35
పోషకాహార లోపాన్ని తరిమే 'ఆహార భద్రత' ........ 38
గ్రామ పంచాయతీలో ఆడిట్, సర్‌చార్జీలు ........ 39
గ్రామీణ మహిళలు, విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపిన రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన ........ 44
మహిళల వేతనాలలో సమానత్వం ఉండాలి ........ 44
ఒకే ఏడాది "పునాదిపాడు" గ్రామంకు రెండు పద్మ పురస్కారాలు ........ 45
భారతదేశంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ........ 47
గ్రామ పంచాయతీల పరిపాలనలో అధికారుల పాత్ర ........ 49
రాష్ట్ర మహిళా కమీషన్ ........ 50
గ్రామ సభ ........ 51
స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు మహిళ ........ 52
సర్కారు బడిలో బడుగు వర్గాల పిల్లలకు-బలవర్ధక ఆహారం-గ్రామ పంచాయితీల పాత్ర ........ 56
ప్రభుత్వ భూములు మంజూరు చేసే విధానంలో సమస్యలు - సందేహాలు సమాధానాలు ........ 58
గ్రీన్ హౌసులో పూలమొక్కల సాగు రైతులకు లాభదాయకం ........ 60
స్థానిక పాలన వికేంద్రీకరణ - కలెక్టర్ పాత్ర గ్రామ పంచాయితీల కర్తవ్యం ........ 63

# మహిళాభ్యుదయంకు సంస్కరణల తోడ్పాటు

"మార్పు" మానవ జీవనంలో సహజం. ఆ మార్పు తిరోగమనం లేదా పురోభివృద్ధి అయిన కావచ్చు స్థిరమైన బంధనాలనుండి బయటపడి స్వేచ్ఛతో అధికులకు ఉపయోగపడేది మార్పు దాని నుండి ఏ దేశం తప్పించుకోలేదు. మార్పు పేరుతో భారత్ సంస్కరణల వైపు మొగ్గు చూపి విశ్వవిఖ్యాతి నార్జించింది. భూస్వామ్య వవస్థ నుండి అర్ధ పెట్టుబడిదారీ, అర్థ వాణిజ్య వ్యవస్థల నుండి "మార్పు" చెంది పెట్టుబడి దారి వ్యవస్థ లో ఉంది ఆర్థికంగా స్వేచ్ఛా సమానత్వాలు భాగస్వామ్యంతో మహిళలు విశృంఖలాలును త్రెంచుకొని విహంగంవైపు అన్నిరంగాలలో పుంజుకొనడం ముదావాహం. ఈ మార్పు ఒక నిశ్చలస్థితి నుండి చలనంకలిగిన సమాజిక విధానం వైపు వెళుతున్నప్పుడు కొన్ని సద్గుణాలు, దుర్గుణాలుంటాయి. కాని దుర్గుణాలు ఎక్కువై జెండర్ సమానత్వం పై దాడి చేస్తుంది. అయిన మార్పు సహజం. అది ఆగదు నడుస్తూనే ఉంటుంది. పురుషాధిక్యత గల భారతీయ కుటుంబ వ్యవస్థ మహిళా సమానత్వంను అంగీకరించదు. అందువలనే మార్పును అహ్వానించకుండ వ్యతిరేకిస్తూ దాడులు చేస్తుంది. మీడియా కూడా ఆ దాడులను అతిగా వెలుగులోకి తెస్తుంది. గతంలో మహిళలపై దాడులు జరిగాయి, కాని అవి నేటి విధంగా వెలుగులోకి రాలేదు కారణం పురుషాధిక్యతగల వ్యవస్థ వాటిని గూర్చి పట్టించుకోలేదు. అలాంటి సర్వ సమాన్యం అని వదిలేసింది. కాని సంస్కరణల యుగం మన దేశంలో కుటుంబవారసత్వ అనుభవిస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయంచే స్థితికి ఎదిగింది పురుషాధిక్య సమాజం రాజ్యంలో మహిళలకే రక్షణ లేదని గగ్గోలు పెట్టింది. ఎదిరించి మార్పుకు తావులేదని గ్రహించి సమ్మతించింది.

ఆ సమర్ధన జెండర్ సమానత్వంకు దారి తీస్తుందా లేదా దాస్యం వైపు పోతుందా? చెప్పలేము. భారత దేశంలో వ్యక్తి గత సమాజం వేళ్ళూను కొనలేదు. పురుషులు కుటుంబ వ్యవస్థలో సమానత్వ పాత్రను స్త్రీకి ఇచ్చేందుకు సందేహిస్తున్నారు. కనుక స్త్రీల మీద దాడులను ఎత్తి చూపెడుతుంది. సరళీకరణ సంస్కరణవలన జెండర్ సమానత్వంకు దారితీస్తుంది. చదువుకున్న సమాజం ఏర్పడడంలో ఎక్కువ తక్కువులకు ప్రాముఖ్యత లేకుండ నాయకత్వానికి ప్రాముఖ్యం లభించింది. దానితో మహిళలు వ్యాపార రంగాలతో పాటు రాజకీయాలలో ప్రవేశించి మరో అడుగు ముందుకేసి దేశీయ సమాజంను నడిపించుతున్నారు.

నేడు యుపిఏ అధ్యక్షులు ! కాంగ్రెస్ పార్టీనేత దేశానికి దిశ, దశను నిర్ధేశించుతుంది. అందుకు తగినట్లుగా ప్రతి పక్షనేతగా కూడా దేశానికి మార్గ నిర్ధేశనం చేస్తుంది. సార్వ భౌమత్వం కలిగిన పార్లమెంట్‌లో ప్రజాప్రాతినిధ్య మంత్రులుగా వ్యవహారిస్తు పశ్చిమ బెంగాలును, తమిళనాడు రాష్ట్రానికి రధ సారధులు మహిళలే. భారతీయ బ్యాంకు వ్యవస్థలకు నాయకత్వం వహిస్తున్న మహిళలు ఎందరో ఉన్నారు. ఇట్లా ఎన్నో రకాలుగా మహిళలు స్థానం పొందడం కాదు ఆధిక్యతను ప్రదర్శించడం తో పాటు అధికారం ను చెలాయిస్తున్నారు. జెండర్ సమానత్వం అంగీకారంకు సరళీకృత సంస్కరణలకు లింకుగా ఉపయోగ పడింది. మార్పును ఆహ్వానించకపోతే పిడివాదం అవుతుంది. కనుక ఇది చారిత్రక సత్యం. అలాంటి స్థితికి భారతీయ సమాజం నెట్టివేయకూడదు.

"మార్పు" ను సంస్కరణలు స్వంతం చేసుకొని నడిపించెందుకు ముందుకు వస్తున్నాయి. వాటిని సంస్కరించి ముందుకు తీసుకొని పోవడానికి ప్రయత్నిద్దాం. చిన్న ప్రయత్నమే పెద్ద మార్పుకు దోహదం చేయవచ్చు. ఆ మార్పు ఇరువర్గాలను ఐక్యతతో నడిపించెందుకు తోడ్పడాలి తప్ప భారతీయ కుటుంబ వ్యవస్థను విచ్చిన్నం చేయరాదు. కుటుంబమే దేశ పతిష్టతకు పునాది. కనుక మార్పు దేశాన్ని బలో పేతం చేయాలే కాని బలహీన పర్చరాదు. కనుక ప్రతి ఒక్కరు మహిళాభ్యుదయానికి పాటుపడుతూనే దేశీయతను బలపర్చేందుకు సహకరించాలి.

( జి.డి. ప్రియదర్శిని )

# సామాజిక పెట్టుబడిని పేదరిక నిర్మూలనకు సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉంది

**సమర్థవంతమైన వ్యూహాలతో, నిర్వహణతో అభివృద్ధి కార్యక్రమాలను పేదలకు ఉపయోగపడే విధంగా అమలు చేసి సామాజిక పెట్టుబడులను సద్వినియోగం చేయవలసిన అవసరం ఉందని గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమెండ్ పీటర్ అన్నారు.**



ఆయన ఫిబ్రవరి 6న అపార్డ్‌లో జరిగిన 'సెర్ప్' ప్రాజెక్టు డైరెక్టర్లు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్స్ సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధిని అమలు చేయటంలో తలమానికగా ఉందని చెబుతూ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం ద్వారా ఫలితాలు పొందాలి. డెలివరీ మెకానిజం ఎంతవరకు చిత్తశుద్ధితో పని చేస్తుందనే దాని మీద ఆధార పడి ఉంటుందన్నారు.

గ్రామాలలో ఎస్.సి, ఎస్.టిలు, మహిళలకు అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు చేరుతున్నాయా లేదా? అనే దానిపై దృష్టిపెట్టి పథకాలను ముందుకు తీసుకొని వెళ్ళాల్సిన అవసరం ఉందని రేమండ్ పీటర్ కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమలులో గ్రామపంచాయితీలను కూడా సమభాగస్థులను చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మన రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి ఉప-ప్రణాళిక ద్వారా రూ. 8,600 కోట్లు సాంఘిక పెట్టుబడులు సృష్టించి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎస్.సిలో 30 లక్షలు, ఎస్టిల్లో 13 లక్షల పేదవారిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. అందుకు 'సెర్ప్' మరింతగా పనిచేయాలని ఆదేశించారు.

'సెర్ప్' (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ రాజశేఖర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సెర్ప్ గత మూడు సంవత్సరాలుగా సమర్థవంతమైన నాయకత్వంతో పథకాలను పేదలకు అందేలాగా ముఖ్యంగా గ్రామీణ పేదలకు చేరేలాగా కృషి చేస్తోందని చెప్పారు.

రాష్ట్రంలో పేదరిక స్థాయికి 46% నుండి 12% కు తగ్గించేందుకు 'సెర్ప్' పని చేస్తూ దేశంలోనే మన రాష్ట్రం తలమానికగా ఉందని రాజశేఖర్ చెప్పారు.

ఐ.కె.పి కార్యక్రమాలను ఎస్ఇఆర్‌పి సమర్థవంతంగా క్రింది స్థాయిలో అమలు చేస్తుందని చెప్పారు. సబ్‌ప్లాన్ విషయంలో గ్రామ పంచాయతీల సమన్వయంతో మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సెర్ప్ అడిషల్ సి.ఇ.ఓ మురళి, ఎ.ఎం.ఆర్-అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

*- సి.ఎం.పి*




# ఆర్.జి.పి.ఎస్. అభియాన్ కార్యక్రమం ప్రజలకే చేరేలా ఐ.ఇ.సి. పై వర్క్‌షాప్

**రాజీవ్ గాంధీ పంచాయిత్ స్వశక్తి కరన్ అభియాన్ కార్యక్రమంపై 20.02.2014న వర్క్‌షాప్ ఇన్ ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ (ఐఇసి) ను ఎ.ఎం.ఆర్-అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐఎఎస్ ప్రారంభించారు. స్వశక్తి కరన్ అభియాన్ కార్యక్రమాలను (ఆర్‌జిపిఎస్ఏ) ప్రజల వద్దకు పంచాయతీలు పనిచేయు విధంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో వివిధరకాలైన విద్య, ఇన్ఫర్‌మేషన్, కమ్యూనికేషన్స్‌ను చేపట్టి ప్రజల్లోకి చేరే విధంగా చూడవలసి మోడ్యుల్స్‌ను తయారు చేసి ఆర్‌జిపిఎస్ కార్యక్రమాలకు మరింత ప్రచారంను చేకూర్చవలెనని సూచించారు.**

ఈ సందర్భంగా ముఖ్య అథితిగా పాల్గొన్న ఆర్‌జిపిఎస్ఎ కేంద్ర కమీటి సభ్యులు, మాజీ ఎం.పి. ఎస్. రామచంద్రా రెడ్డి మాటత్లాడుతూ, స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయుటకు కేంద్రం 10 విషయాలను మాత్రమే ఇచ్చిందని ఇంకా 19 అంశాలకు ప్రాధాన్యతను కల్పించ వలసిన అవసరం ఉందని అన్నారు. గ్రామ సభను పటిష్టంగా నిర్వహించి ప్రజలందరిని భాగస్వాములుగా చేయాలని సూచించారు సిడిపిఏ సెంటర్ హెడ్ మాట్లాడుతూ ఆర్‌జిపిఎస్ఏ లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరారు.

అంతకు ముందు పంచాయితీ రాజ్ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ రామారావు మాట్లాడుతూ పంచాయితీలలో గ్రామ సభను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని వివరించారు. మాజీ పంచాయితీ అధికారి ఆర్‌జిపిఎస్ఏ సభ్యులు కె. శంకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాలను బలో పేతం చేయుటకు ఆర్‌జిపిఎస్ఏ ప్రత్యేక అధికారులను నియమించిందని, కనుక గ్రామ సభలు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ పంచాయితీల అధ్యక్షులు వార్డు సభ్యులు, టెలివిజన్, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని చేపట్టివలసిన ప్రచార కార్యక్రమాలను రూపొందించారు.

ఈ సమావేశం ముగిపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.ఎల్.సి. ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మాట్లాడుతూ, మీడియా మాడ్యుల్స్ ద్వారా ప్రజలలో అవగాహన కల్పించి గ్రామ సభ కార్యక్రమాలను క్రింది స్థాయి వరకు తీసుకెళ్ళి ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు.

**- సి.ఎం.పి**

# క్రింది స్థాయి మహిళలకు అభివృద్ధి ఫలితాలు చేరేటట్లు కృషి చేయాలి



**ప్రభుత్వం అమలు చేసే మహిళాభివృద్ధి కార్యక్రమాలను క్రింది స్థాయి మహిళలకు కూడ చేరేలాగున అధికారులు కృషి చేయాలని, ముఖ్యంగా ప్రాంతీయ సమన్వయ కర్తలు పాటు పడాలని మహిళా, శిశుసంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆమె 07.02.2014 రాజేందర్‌నగర్ అపార్డ్ లో జరిగిన "సెర్ప్" ప్రాజెక్టు డైరెక్టర్లు, (పి.డి.లు) ప్రాంతీయ సమన్వయ కర్తల (ఎసిలు) సమావేశం లో పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో అతి పేదరికంలోనున్న మహిళలు, ఏ అధారం లేని మహిళలను ఆర్థికంగాను, ఆదుకొంటూ, వారిని స్వయం సేవక సంఘాలలో చేర్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచుకొనేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. మహిళలు సంఘంలో గౌరవంగా జీవితంను కొనసాగించెందుకు ఈ పథకాలన్ని తోడ్పడాలని, మహిళలకు బ్యాంకు ఖాతాలను తెరిచి సహాయం చేయుటే కాకుండ వారు బ్రతుకులను నిలకడగా కొనసాగించే స్థితిని కల్పించెందుకు అధికారులు పనిచేయాలని ఆమె కోరారు.**

మహిళా సంక్షేమ శాఖలో ఉప-ప్రణాళికాల ద్వారా ఎస్.సి, ఎస్.టి ల అభివృద్ధికి కృషి జరుగుతోందని అందుకు గాను రూ. 200 కోట్ల నిధులను ఖర్చుచేయడం జరుగుతుందని సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. బంగారు తల్లి, "మార్పు" పథకాలను ప్రజల వద్దకు వెళ్లింది. కాని అందుకు తగిన ఫలితాలను మహిళలకు చెందెలా చూడాలన్నారు. ఎస్.సి, ఎస్.టికి చెందిన గర్భవతియైన మహిళలు తగిన లబ్ధిపొందే విధంగా విఓ లు కృషి చేయవలసిన అవసరం ఉందని మంత్రి లక్ష్మారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉపప్రణాళికలను మరింత శ్రద్ధతో అమలు చేయాలని ఆమె కోరారు.

సెర్ప్ సి.ఇ.ఓ రాజశేఖర్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను అమలు చేయడంలో సెర్ప్ ముందంజలో ఉందని మంత్రి సూచనలను అన్ని అమలు చేయుటకు ప్రయత్నం చేస్తామన్నారు. జిల్లా సమాఖ్య అధ్యక్షులను కూడా ఈ సమీక్షా సమావేశం లో చేర్చడం క్షేత్ర స్థాయికి అభివృద్ధి ఫలితాలు చేరెందుకు మరింత దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ సెర్ప్ కార్యక్రమంలో వివిధ జిల్లాల ప్రాజెక్టు కో-ఆర్డినేటర్సు, ప్రాంతీయ సమన్వయకర్తలు, సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ మురళి తదితర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని పేదరినిర్మూలన కార్యక్రమాలను అమలు చేయుట ద్వారా సమాజిక మార్పును తీసుకొనెందుకు సమన్వయంతో వ్యవహారించుట ద్వారా మంచి జరుగుతుందని ఆశిద్దాం.

**- సి.ఎం.పి**



# అపార్డ్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారుల సమావేశం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న అభివృద్ధి కార్యక్రమాల పై జిల్లా అధికారులకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమంను జి.డి. ప్రియదర్శిని ఐఎఎస్ అపార్డ్, డైరెక్టర్ ఈ రోజు ప్రారంభించారు.**

ఆ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి మిలియన్ గోల్ కార్యక్రమాలను అమలు చేయటంలో ఆంధ్రప్రదేశ్ ఎంతో శ్రద్ధ వహిస్తూ ముందుకు తీసుకెళుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్యా, పరిశుభ్రతా కార్యక్రమాలను క్రింది స్థాయి పేదలకు అందేలా అధికారులు శ్రద్ధతో పనిచేయాలన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రజలకు - ప్రభుత్వాలకు మధ్య వారధి గా భారత్ నిర్మాణ్ వాలంటీర్లు పని చేస్తున్నారని వారి ఉచిత సేవలను మరింతగా ఉపయోగించుకోవాలని జి.డి. ప్రియదర్శిని అధికారులను కోరారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమంలో చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, నల్గొండ జిల్లాల నుండి పాల్గొంటున్నారు.

ఈ కార్యక్రమంలో సహజ వనరుల నిర్వహణ శాఖ అధిపతి హెచ్. కూర్మారావు మాట్లాడుతూ, మిలియనం గోల్స్‌ను ప్రచారం చేయటం వలన విద్యా, ఆరోగ్యం, పరిశుభ్రత మీద అవగాహన పెరిగిందని, ఈ కార్యక్రమాలను గ్రామాలలోని క్రింది స్థాయి వరకు తీసుకెళ్ళి తగిన ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

*- సి.ఎమ్.పి*

# పరిశుభ్రత, పారిశుధ్యంకు ప్రాధాన్యత ఇవ్వడం



**పారిశుధ్యంను, పరిశుభ్రతపై గ్రామీణ ప్రజలలో అవగాహన కల్పిస్తూ, వ్యక్తి గత పారిశుధ్యంతో పాటు, త్రాగునీరు, పరిసరాల శుభ్రతపై అవగాహనను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని శ్రీమతి జి.డి. ప్రియదర్శిని ఐఏఎస్ సూచించారు.**

పారిశుధ్యం, త్రాగునీరులపై మెటీరియల్ తయారు చేయటంపై జరిగిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతూ, గ్రామాలలో ఇంకా 50% మంది బహిర్భూమికిపోతూ మరుగుదొడ్లు ఉపయోగించటం లేదు. దానితో ఆరోగ్య సంబంధమైన ఇబ్బందులు ఎదురౌతున్నాయని, వాటిని అధిగమించాలని ఆమె అన్నారు. ఈ మహత్తర కార్యాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తే ప్రజలకు పారిశుధ్యం, త్రాగునీరు సౌకర్యాలను మెరుగు పరచేందుకు శిక్షణ, అవగాహన కల్పించేందుకు శానిటరీ శాఖ, త్రాగునీరు శాఖ అధికారులు ఆయా పంచాయతీలలో పనిచేయాలని అన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిలో త్రాగు నీటి సౌకర్యాల ను కల్పించేందుకు (రాజీవ్ గాంధీ త్రాగునీటి మిషన్ క్రింద) తగిన శిక్షణనిచ్చేందుకు మెటీరియల్‌ను తయారు చేసేందుకు వివిధ రాష్ట్రాల నుండి తమిళనాడు, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, సి.డబ్ల్యుఎస్, పి.ఆర్. శాఖలు ఆ పారిశుధ్యానికి కావలసిన మెటీరియల్ తయారు చేసి దేశ వ్యాప్తంగా పంచాయతీలు పారిశుధ్యానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి పాఠ్యాంశాలను గూర్చి చెప్పారు. అందుకు తగిన మెటీరియల్‌ను అపార్డ్‌లోని త్రాగునీరు, పారిధ్యం శాఖ ఆధ్వర్యంలో తయారవుతుంది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

*- సి.ఎమ్.పి*




# సర్పంచులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి

## విజయనగరం జిల్లా కలక్టరు శ్రీ కాంతిలాల్ దండే

**విజయనగరం జిల్లాలో సర్పంచుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. (శ్రీ వి.నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మరియు శ్రీమతి జి.డి ప్రియదర్శిని,ఐ.ఎ.ఎస్, సంచాలకులు, ఎ.ఎం.ఆర్. అపార్డు, హైదరాబాదు వారి ఉత్తర్వుల మేరకు) జిల్లా శిక్షణా మండలి చైర్ పర్సన్, జిల్లా కలక్టరు శ్రీ కాంతిలాల్ దండే మార్గదర్శకత్వంలో జిల్లా శిక్షణా మండలి కన్వీనరు, జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ.ఎన్. మోహనరావు పర్యవేక్షణలో విజయనగరం జిల్లాలో నిర్వహించిన సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.**

జిల్లాలో 919 మంది సర్పంచులు ఎన్నిక కాగా, 850 మంది సర్పంచులు శిక్షణకు హాజరయ్యారు. ఈసారి నిర్వహించిన ఎన్నికల్లో యువత, మహిళలు ఎక్కువ మంది ఎన్నికయ్యారు. 919 మంది సర్పంచులలో 21 నుండి 50 ఏళ్ళలోపు వారిలో 694 మంది సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఈసారి 50 శాతం మహిళలకు రిజర్వు చేయగా, సర్పంచులుగా 58 శాతం మంది మహిళలు ఎన్నియ్యారు. (మహిళా సర్పంచులు 535 మంది, పురుష సర్పంచులు 384 మంది ఎన్నికయ్యారు.) దీంతో పంచాయతీరాజ్ చట్టం, సర్పంచుల విధులు, బాధ్యతల గురించి తెలుసుకుందామన్న ఆసక్తితో అత్యధిక శాతం మంది ఈ శిక్షణకు హాజరయ్యారు.

విజయనగరం జిల్లాలోని పార్వతీపురం, విజయనగరం రెండు డివిజన్లలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా పూర్తి ఆవాస పద్ధతిలో(రెసిడెన్షియల్) శిక్షణకు ఏర్పాట్లు చేయడమైనది.

విజయనగరం డివిజనులో మహిళలకు సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రంలోను, పురుషులకు యూత్ హాస్టల్‌లోను, పార్వతీపురం డివిజనులో జోగంపేటలోని గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ప్రతిభా పాఠశాలలో పురుషులకు, మహిళలకు వేర్వేరుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది.

విజయనగరం డివిజనులో జనవరి 6న సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా శిక్షణా మండలి చైర్‌పర్సన్ మరియు జిల్లా కలక్టరు శ్రీ కాంతిలాల్ దండే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్పంచులు రాజకీయాలకు అతీతంగా పని చేయాలన్నారు. విద్య, త్రాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పనలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను వారికి చేరువ చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న వివిధ శాఖల పనితీరును కూడా సర్పంచులు స్వయంగా పరిశీలించి, మెరుగైన సేవలు అందించేలా వారికి సూచనలు చేయాలన్నారు. విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం పంపిణీ వంటి కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.

గ్రామంలో ఉన్న బడిఈడు పిల్లలందరూ పాఠశాలలకు వెళ్లేలా చేయడంతో పాటు వారు ఆయా పాఠశాలల్లో నిలకడగా కొనసాగే విధంగా చూడాల్సిన గురుతర బాధ్యత సర్పంచులదేనన్నారు. గ్రామంలో ఎవరూ పౌష్టికాహార లోపంతో బాధపడకూడదని, అంగన్వాడీల ద్వారా ప్రతి చిన్నారికి, గర్భిణీ స్త్రీకి, బాలింతలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందేలా చూడాలన్నారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా వారిని చైతన్యపరచాలన్నారు. ఇలా అన్ని రంగాలలో సర్పంచులు దృష్టి పెట్టి పని చేసినప్పుడే నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన సర్పంచులను, రెండు, మూడు విడతలుగా ఎన్నికయిన సర్పంచులను ఆయన అభినందించారు. శ్రీ.ఎన్.మోహనరావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్తు, విజయనగరం వారు మాట్లాడుతూ, మహిళా సర్పంచులు సొంతంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. బి.ఆర్.జి.ఎఫ్, 13వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. నిధులు మురిగిపోకుండా సకాలంలో పనులు





పూర్తి చేయాలని సర్పంచులకు ఉద్బోధించారు.




అనంతరం మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ రీసోర్సు పర్సన్లు నాయకత్వం, అధికార వికేంద్రీకరణ గ్రామ స్థాయి ప్రణాళికలు, గ్రామ పంచాయతీ అధికారాలు విధులు, సర్పంచి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి విధులు బాధ్యతలు, గ్రామసభ, గ్రామ పంచాయతీ సమావేశాలు తదితర అంశాల గురించి దృశ్య, శ్రవణ విధానం ద్వారా తరగతులను నిర్వహించారు.

రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో పునఃశ్చరణ అనంతరం గ్రామ పంచాయతీ వ్యయ నియమాలు-బడ్జెట్, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ఇంటి పన్ను మదింపు విధానం, లేఅవుట్లు, భవన నిర్మాణ నియమ నిబంధనలు, వేలములు, పనులు చేయు విధానం-చెల్లింపు విధానం, రికార్డుల నిర్వహణ, కంప్యూటరీకరణ తదితర అంశాలపై సర్పంచులకు శిక్షణ ఇచ్చారు.

మూడో రోజు పునఃశ్చరణ అనంతరం ఆడిట్ సర్‌చార్జీ/సోషల్ ఆడిట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, పిల్లల సంరక్షణ-ఎదుగుదల, పారిశుధ్యం-త్రాగునీరు, చట్టాలు తదితర అంశాలపై మాస్టర్ రీసోర్సు పర్సన్లు సర్పంచులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా శిక్షణా మండలి కన్వీనరు, ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ.ఎన్.మోహనరావు అధ్యక్షతన



నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమములో అదనపు జిల్లా సంయుక్త కలక్టరు శ్రీయు.జి.సి నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ వి.సత్యసాయి శ్రీనివాసరావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు శ్రీ గోవిందరాజులు, విజయనగరం రెవెన్యూ డివిజను అధికారి జె.వెంకటరావు, డి.ఆర్.డి.ఎ పథక సంచాలకులు శ్రీమతి టి.జ్యోతి, జిల్లా పరిషత్తు గణాంకాధికారి శ్రీ కె.రామచంద్రరావు, విజయనగరం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలక్టరు ఉత్తర్వుల మేరకు వివిధ శాఖలకు చెందిన అధికారులు మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అంశాలను సర్పంచులకు తెలియజేశారు. ప్రతి బ్యాచ్‌లోని సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ముగింపు రోజున శ్రీయుత జిల్లా కలక్టరు మరియు జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి సంతకాలతో కూడిన సర్టిఫికెట్లను కూడా సర్పంచులకు ఇవ్వడమైనది.

పార్వతీపురం డివిజనులో మొత్త 408 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమైనది. ఈ డివిజనులోని సర్పంచులకు జోగంపేటలోని ప్రతిభా పాఠశాలలో జనవరి 6న సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీరజత్‌కుమార్ సైనీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, గ్రామానికి సర్పంచే సర్వాధికారి అని, గ్రామ సర్వతోముఖాభివృద్ధికి, తనకున్న అధికారాన్ని సర్పంచులు వినియోగించుకోవాలన్నారు. ప్రజల వాణిని వినిపించే ప్రజాప్రతినిధి సర్పంచేనని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో సేవలందిస్తున్న ప్రతి ప్రభుత్వ సంస్థ పనితీరును పరిశీలించ వలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. పంచాయతీరాజ్ విస్తరణ చట్టం ద్వారా గ్రామసభకు విశేష అధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు. పీసా గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడానికి సర్పంచులందరూ కృషి చేయాలన్నారు. పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలలో పంచాయతీలు విశేషాధికారాలతో సమర్ధవంతంగా పని చేస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో కూడా పంచాయతీలకు ఇంకా మెరుగైన అధికారాలు వస్తాయని ఆశిద్దామన్నారు.

ఈ సందర్భంగా సర్పంచుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో నాయకత్వం, అధికార వికేంద్రికరణ్‌గ్రామ స్థాయి ప్రణాళికలు, గ్రామ పంచాయతీ అధికారాలు విధులు, సర్పంచి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి విధులు బాధ్యతలు, గ్రామసభ, గ్రామ పంచాయతీ సమావేశాలు తదితర అంశాల గురించి దృశ్య, శ్రవణ విధానం ద్వారా తరగతులను మాస్టర్ రీసోర్సు పర్సన్లు నిర్వహించారు.

మొదటి రోజు సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు శ్రీ.ఎం.అమ్మాజీరావు గారు సాక్షర భారత్ కార్యక్రమం, గ్రామ పంచాయతీల పాత్ర గురించి వివరించారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా శిక్షణా మండలి సభ్యుడు మరియు పాచిపెంట మండల పరిషత్తు అభివృద్ధి అధికారి శ్రీ బి.సుధాకరరావు, పార్వతిపురం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ కోటేశ్వరరావు, సీతానగరం, సాలూరు, పార్వతీపురం మండల పరిషత్తు అభివృద్ధి అధికార్లు శ్రీ వెంకటరమణ, శ్రీ శంకరరావు, శ్రీమతి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

*- అవనాపు దేముడు,*
*జిల్లా ట్రైనింగు మేనేజరు, విజయనగరం*

# ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీల అభివృద్ధి

**మన భారత దేశం ప్రజా సంక్షేమ రాజ్యం. సామాజిక న్యాయం, రాజకీయాలకు, కులాలకు, తెగలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా స్వచ్ఛంద సుపరిపాలన అందించడం, సమగ్రాభివృద్ధి అందించడం భారత రాజ్యాంగం ముఖ్య ఉద్దేశ్యం, లక్ష్యం కూడా. ఏ దేశంలోనైనా విపరీత పరిస్థితులు, అసాధారణ సందర్భాలు, అపరిమితమైన విపత్తులు ఎక్కువ కాలం కొనసాగితే అవి, మహా నాయకులను సృష్టిస్తాయి. ఈ కోవకు చెందిన వారిలో ముఖ్యులు - జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగం నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం.**

ఒక వైపు పరదేశంలో భారతీయుల పట్ల ప్రదర్శింప బడ్డ అవమానాలను, వివక్షను అనుభవించి, దేశ దాస్య విమోచనకై ఉద్యమించి, నాయకుడైనాడు గాంధీజీ. గాంధీగారి పిలుపు మేరకు, ఆంగ్లేయుల అరాచకాలను ఎదిరించి, సర్వాన్ని దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన నాయకుడైనాడు ప్రకాశం.

మరోవైపు భారతదేశంలోని సమాజపు అసమానతల్ని కుల, మత వివక్షతను స్వయంగా చవిచూసి పీడనకు గురై ఎదురించి మహానాయకుడిగా ఉద్భవించారు డా॥ బి.ఆర్. అంబేద్కర్.

వీరందరి అనుభవాల, ఆశయాల, ఆదర్శాల, దూరదృష్టి క్రియాశీలక పరిజ్ఞాన ఫలితమే ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అనడంలో అతిశయోక్తి ఆవగింజంతైనా లేదు.

భారతదేశంలో ఈ రోజుకు కూడా పల్లెసీమలు భారత మాత పట్టు కొమ్మలు. నేటికి మన దేశంలో దాదాపు 70 శాతం ప్రజానీకం సుమారు 6,08,786 గ్రామాలల్లో, తాండాలలో నివసిస్తూ ఉన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన మాట నిజమే. కానీ భారత దేశానికి నిజమైన స్వరాజ్యం లభించిందా అని ప్రశ్నించుకుంటే సరైన సంతృప్తికర సమాధానం దొరకటంలేదు. కాని ఇక్కడ గమనించ వలసిన విషయమేమిటంటే మన రాజ్యంగ నిర్ణేతల కేంద్ర బిందువు సామాన్యుడు. వాడి సంక్షేమం మన పరిపాలనా విధానం. దాని చరిత్రలోకి కొద్దిగా దృష్టిసారించి, పరిశీలించినట్లైతే దేశ సర్వతోముఖాభివృద్ధి మన సొంతం కాగలదు. ప్రధానంగా యువత ఈ అంశాలను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

దేశ విదేశాల రాజ్యాంగాలని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాత భారత రాజ్యాంగ రచన పూర్తి అయింది. అది యావత్ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా ఉద్భవించి, ముసాయిదా తయారైంది. ఆ రోజుల్లోనే అందులోని లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నాలు



చోటుచేసుకున్నాయి. ఈ దిశలోనే ప్రకాశంగారి కృషి చిరస్మరణీయం.

"అంకెలలో రాష్ట్ర బడ్జెట్, కేంద్ర బడ్జెట్ సరి పుచ్చినంత మాత్రాన జరిగేది ఏమి లేదు. ఇంత మాత్రానే ప్రభుత్వాల భాధ్యత తీరిపోదు. గ్రామ బడ్జెట్ గ్రామంలోని ప్రతి కుటుంబ బడ్జెట్ తయారు చేయండి. ఈ పరిశీలనతోనే పరిపాలన జరిగిననాడే అందరికీ కూడు, గుడ్డ, గూడు ఏర్పడి సుఖశాంతులు కలగగలవు. ఇందుకే గ్రామ స్వరాజ్యం వాంచిస్తున్నాం" అని ఆనాడే అంటే 1942 ఫిబ్రవరి 7వ తేదీన తన స్వరాజ్యం పత్రికలో సంపాదకీయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గ్రామ స్వరాజ్యాన్ని నిర్వచించారు.

ఆర్థిక వికేంద్రీకరణ తప్ప గ్రామాల శ్రేయోరాజ్య స్థాపనకు మరో మాటలేదు, మరో మార్గం లేదని వారి అకుంఠిత విశ్వాసం. సకల ధర్మాలలో సత్యం అహింస మూల ధర్మాలు. వీటి మీదనే సర్వోదయ సమాజం వర్ధిల్లగలదని వారి భావన. ఇదే గాంధీగిరి, గాంధీ ఆశ ఆదర్శం, గాంధీగారి ఆదర్శ, నిర్మాణ కార్యక్రమాలు, స్వదేశీ తత్వం కూడాను. గాంధీగారు నమ్మిన, ప్రచారం చేసిన గ్రామ స్వరాజ్యం కోసం ప్రకాశంగారి కృషి అసమానం, అపూర్వం.

1948 నవంబర్ 22న భారత రాజ్యాంగ సభ్యులుగా, రాజ్యాంగ పరిషత్‌లో ప్రకాశంగారి గళం సాగిందిలా...

"ప్రకటించిన ప్రతిపాదనలో రాజ్యాంగాన్ని పైనుండి క్రిందికి నిర్మించారు. కాని రాజ్యాంగం క్రింది నుండి గ్రామం పునాదిగా ఆరంభం కావాలని మేము కోరుతున్నాం. ఇదే మహాత్మాగాంధీ చెబుతూ వచ్చింది. 30 ఏళ్లుగా కృషి చేస్తూ వచ్చినదీనూ".

పరిషత్‌లోని ఇతర సభ్యులూ ఈ అంశాన్ని బలపరిచారు. మహాత్ముడు తథాస్తు అన్నాడు.

ఒకరకంగా గ్రామ స్వరాజ్యం ప్రకాశం మానస పుత్రిక అయితే, గాంధీ ముద్దు బిడ్డ అనవచ్చును. ఎట్టకేలకు సుదీర్ఘ తర్జన భర్జనల తర్వాత రాజ్యాంగ నిర్మాతలు గ్రామ పంచాయితీలను ఆదేశిక సూత్రాలలో పొందుపరిచారు. దీని పరిణామమే కాలక్రమేణ 73వ రాజ్యాంగం చట్ట సవరణగా ఆమలులోకి వచ్చింది.

ప్రజలను కేంద్ర బిందువుగా పరిపాలనా వ్యవస్థలను తీర్చిదిద్దాలని, అనేక ప్రజాకర్షక, ప్రజారంజక సంక్షేమ పథకాల రచనలల్లో అభివృద్ధి ప్రక్రియల్లో సామాన్య అట్టడుగు ప్రజానీకాన్ని అత్యధికంగా భాగస్వాములను చేయడానికి భారత ప్రభుత్వం స్వాతంత్ర్యానంతరం కృషి చేసింది. రాజ్యాంగ నిర్మాతల ఆశలు, ఆశయాలు రాజకీయ స్వాతంత్ర్యం లభించిన తర్వాత కాలంలో ఆశించిన మేరకు కార్యరూపం దాల్చ లేదనే చెప్పాలి. అభివృద్ధి కార్యక్రమాల అమలు ఏ మేరకు అవుతోందో అధ్యయనం చేయడానికిగాను ప్రభుత్వం శ్రీ బలవంతరాయ్ మెహతా కమిటీని నియమించింది.

ఆ కమిటీ ఎన్నో ముఖ్యమైన సూచనలను చేసింది. వీటిలో ప్రధానమైనవి 'ప్రజల భాగస్వామ్యం'. పథకాల అవగాహన ప్రజలలో లేకపోవడం, తద్వారా ప్రజా సంక్షేమ కార్యక్రమాల రచన, ఆచరణలకు ప్రజల సహకారం లేకపోవడం గుర్తించడం జరిగింది. పథకాల మంజూరీ కూడా ప్రజాభీష్టాలకు అనుగుణంగా లేదనే వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అమలు యంత్రాంగంలో ప్రజా ప్రాతినిధ్యం తప్పనిసరి అని సూచించింది.

ఆంధ్రప్రదేశ్ కమిటీ సూచనల మేరకు పంచాయితీ సంస్థలను ప్రవేశ పెట్టిన ప్రప్రథమ రాష్ట్రాలలో ఒకటి. గ్రామ పంచాయితీలకు సంబంధించిన అంశాన్ని రాజ్యాంగ నిర్మాతలు 40వ అధికరణలో గల రాజ్యాంగ నిర్దేశిక సూత్రాలలో చేర్చడం జరిగింది. ప్రకాశంగారి కృషి ఈ విధంగా ఫలించింది. గ్రామ పంచాయితీలు స్వయం పరిపాలనా యూనిట్లుగా పని చేయాలని గ్రామ స్వరాజ్యానికి ఇది అవసరమని మహాత్ముడు నొక్కి వక్కాణించాడు. ఫలితంగా ఈ లోటును తీర్చడానికి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీలకు రాజ్యాంగ ప్రతి పత్తిని కల్గించి కొన్ని నిధులు, విధులను సమకూర్చింది. గ్రామ పంచాయితీలకు ఈ సవరణ ద్వారా ఆర్థిక స్థిరత్వం, అనేక వనరులు కేటాయించడం జరిగింది. కనుక ప్రతి గ్రామంలోని కనీస అవసరాలను తీర్చవలసిన బాధ్యత ఆ గ్రామ పంచాయితీలపై ఉంది.

మన రాష్ట్రంలో మూడు విభాగాల పంచాయితీరాజ్ వ్యవస్థకు 1958 నవంబర్‌లో శ్రీకారం చుట్టారు. 73వ రాజ్యాంగ సవరణకు ముందు గ్రామ పంచాయితీల తీరూ తెన్నూ రాష్ట్ర ప్రభుత్వం కనుసైగలోనే ఉండేది. గ్రామ సభ అనే మౌలిక అంశాన్ని ప్రజలలోకి తీసుకొని పోనందున అట్టడుగు స్థాయి నుంచి వెనుకబడిన వర్గాల, తెగల, కులాల ప్రజల భాగస్వామ్యం కొరవడింది. తద్వారా అగ్ర కులాల జమిందారీల, రాజకీయ దురంధరుల, సంపన్న వర్గాల ప్రాబల్యం పెరగసాగింది.

1975లో జరగవలసిన మూడవ సామాన్య ఎన్నికలు 1981లో రాష్ట్ర ప్రభుత్వం జరిపింది. అంటే ఎన్నికలు కూడా ప్రజా ప్రతినిధుల ఇష్టానుసారం జరిగేవి. కనుక ఈ లోటును తీర్చడానికి, ఎస్.సి, ఎస్.టి. లకు, మహిళలకు స్థానం కలిగించడానికి 1/3 రిజర్వేషన్‌లు కలిగిస్తూ 73వ సవరణ పంచాయితీల రూపురేఖలు మార్చి వేసింది.

గ్రామ పంచాయితీలలో ముఖ్యమైన పదవులు విభాగాలు ఇవి: ఓటు హక్కు ఉన్న వాళ్ళందరూ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ కార్యదర్శి ఎన్నికైన వారి పదవీకాలం 5 సంవత్సరాలు. ఎన్నికల్లో ఎక్కడా రాజకీయపార్టీల అభ్యర్థులు ఉండరు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఈ ఎన్నికలను నిర్వహిస్తుంది. ముఖ్యవిషయం ఏకగ్రీవ ఎన్నికల ప్రభుత్వం నగదు బహుమతులనిచ్చి ప్రొత్సహిస్తున్నది. ఇంకో గమనించవలసిన విషయం ఏమంటే - ఈ యాక్ట్ (ఆం.ప్ర. పంచాయితీరాజ్ యాక్ట్, 1994) ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న తల్లి దండ్రులను ఎన్నికలలో పోటీ చేయడానికి నిషేధించింది.


ఇది ఒక సంచలనాత్మక నిర్ణయంగా స్వతంత్ర భారత చరిత్రలో లిఖింపబడింది. 1993 ఏప్రిల్ 24 నుంచి అమలులోకి వచ్చింది. చట్టానికిఅనుగుణంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు (ఒక్క బీహార్ తప్ప) యావత్తూ 7,16,234 మహిళా ప్రతి నిధులను ఎన్నుకొన్నాయి. అధికార వికేంద్రీకరణ, పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యం, నియంత్రణ, నిర్ణయాలలో ప్రజల చొరవ, సామాన్యుడి అభీష్టం ఈ చట్టం స్థూల ఉద్దేశ్యం.

కరణం, మునసబు, పటేల్ పట్వారీలను 1985లో తీసివేసి గ్రామ పాలనాధికారులను ప్రవేశ పెట్టారు. పంచాయితీల నుంచి రెవెన్యూ వ్యవస్థను వేరు చేసిన నేపథ్యంలో 2007 ఫిబ్రవరి నుంచి విఆర్ఓల విధానం అమలులోకి వచ్చింది. 5,000 జనాభాకు ఒకరు, 5,000 నుంచి 10,000 వరకు ఇద్దరు, పదివేల నుంచి పదిహేను వేల మందికి ముగ్గురు చొప్పున గ్రామ రెవెన్యూ అధికారి వీఆర్వోలుండడానికి అనుమతి

దొరికింది. కొన్ని గ్రామాలను కలిపిఒక సమూహంగా (క్లస్టర్స్)గా ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో సుమారు 14,800 మంది విఆర్వోలుండగా, కనీసం 17,008 మంది అవసరం ఉంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 21,943 గ్రామ పంచాయితీలను పరిపాలనా సౌలభ్యం కోసం సుమారు 12,397 క్లస్టర్లుగా ఏర్పాటు జరిగింది. ప్రస్తుతం మన రాష్ట్రంలో 1127 రెవెన్యూ మండలాలు, 1094 మండల పరిషత్తులు, 28,124 రెవెన్యూ గ్రామాలు, 26,614 నివాసిత గ్రామాలుండగా, వాటిలో 1510 నివాసేతర గ్రామాలున్నాయి.

పంచాయితీలకు తమ తమ గ్రామాల పరిధిలో చేపట్టవలసిన పథకాలకు తాము రూపొందించిన ప్రతిపాదనల ఆధారంగా నిధులు మంజూరు కానున్నాయి. ఒక్కొక్క పంచాయితీకి రూ. 5.5 లక్షల నుంచి 6 లక్షల వరకు ఉపాధి హామీ నిధులు వాటి వాటి ఖాతాల్లో చేరనున్నాయి.




మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలపై 11 తప్పనిసరి విధుల ను 26 అభిప్రాయ విధులను మోపింది. రోడ్ల నిర్మాణం, నిర్వహణ, రోడ్ల విద్యుద్దీకరణ, పారిశుధ్యం, శ్మశానాల నిర్వహణ, పర్యవేక్షణ, జనన మరణాల రిజిస్ట్రేషన్, నిత్యావసర వస్తువుల సరఫరా, చౌకధరల దుకాణాల నిర్వహణ మొదలైనవి పంచాయితీల విధులు, అభివృద్ధి పథకాల బాధ్యతలలో, విద్యా, వైద్యా, ఆరోగ్య, విజ్ఞాన రంగాలున్నాయి. బడులు, కాలేజీలు, వైద్యాలయాలు, కుటుంబ సంక్షేమం, పార్కులు, ఆటలు మైదానాలు చేర్చబడ్డాయి.

భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్ ప్రకారం ఈ విధులను పంచాయితీలకు బదిలీ చేయవచ్చు. సమీప భవిష్యత్తులో అడవుల, వ్యర్థ భూముల, దేవాలయాల నిర్వహణ కూడా పంచాయితీలకు అప్పచెప్పే అవకాశాలున్నాయని సమాచారం. ఈ విధంగా గ్రామ సమగ్రాభివృద్ధి ఆ పంచాయితీలపైనే ఉన్నదన్నది అక్షర సత్యం. మరి పనితీరు ఎలా ఉంది? పథకాల రచన, నిర్వహణ, పని తీరులలో పారదర్శకత, నీతి నిజాయితీ నూటికి నూరు శాతం చిత్తశుద్ధి ఉండాలంటే ప్రజలలో చైతన్యం రావాలి. వీటి గురించి సంపూర్ణ అవగాహన ఊరూరా, వాడవాడలలో పెరగాలి. అక్షరాస్యత పెరగాలి.

ముఖ్యంగా గ్రామీణ యువత, మహిళాలోకం మేల్కొనాలి. గ్రామాలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలలో శిక్షణ పొందాలి. అక్కడి వనరులను సద్వినియోగ పరుచుకొనే సామర్థ్యం, పరిజ్ఞానం పెంచుకొవాలి. వీటన్నంటిని దృష్టిలో పెట్టుకున్న మార్గమే గాంధీ మార్గం. అదే గాంధీయిజం, గాంధీగిరి.

గాంధీజీ దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం తెచ్చారు. కానీ స్వతంత్ర భారతావనికి ఆర్థిక స్వాతంత్ర్యం అంటే ప్రజలకు ఆర్థికంగా, సామాజిక, పరిపాలనా స్వాతంత్ర్యం కోసం తపించారు. ప్రతి ఒక్కరు దీనికోసం పాటుపడాలని బోధించారు. ఈ గురుతర బాధ్యతను మన తెలుగు ప్రాంతంలో ప్రకాశం పంతులు తన భుజస్కంధాలపై ఎత్తుకున్నాడు. అహర్నిశలు శ్రమించాడు.

గ్రామ స్వరాజ్యం కోసం తన స్వంత స్థలంలో సొంత వ్యయంతో గ్రామీణ విద్యాలయాలను స్థాపించాడు. ఖాదీ తీవ్రతను చేపట్టాడు. వృత్తి విద్యలో గ్రామీణ యువజనులకు శిక్షణ తరగతులను నడిపించాడు. చేనేత, ఖాదీ, వినియోగ, ఉత్పత్తిదారుల సంఘాలను ప్రవేశ పెట్టారు.... 1935లోనే గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడానికి సన్నాహాలు చేశాడు.

1946లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫిర్కా అభివృద్ధి ప్రణాళికను ప్రవేశపెట్టారు. ఈ పథకాలే రూపాంతరాలు చెంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ యూనిట్స్‌గా వెలుగులోకి వచ్చాయి. వీరి కృషిని గుర్తెరిగి 1981లో ప్రకాశంగారి జన్మదినాన్ని 'గ్రామ స్వరాజ్యదినంగా' ప్రకటించి ఘనమైన నివాళులర్పించింది మన రాష్ట్ర ప్రభుత్వం.

ప్రస్తుతం మన దేశంలో, రాష్ట్రంలో గ్రామ పంచాయితీల తీరు ఈ ఉదాహరణ చెప్పకనే చెప్తుంది. కరీంనగర్ జిల్లా ఎపిటిసి రాజక్క ఉవాచ ఇలా ఉంది.

"మా ఊరి వెల్మాయనతోని నాకొడుకు మంచిగుంటడు. వేరే మెల్మాయిన నా మీద యింకొకామెను పోటికి బెట్టినా మా వెల్మాయన నన్నే గెల్పించిండు. ఎందుకంటే నా కొడుకు మంచితనం. అన్నీ కొడుకే జూస్కుంటడు. సంతకం నేబెడ్త మీటింగ్లుకు పోతగాని ఏమ్మాట్లాడ. నవ్వుతరని గుబులు పడ్త. కూలికి నాలికి బోత. గెట్ల బతకాలె?"

ఇలాంటి పరిస్థితులను రూపుమాపాలి. అట్టడుగునుంచి జిల్లా పరిషత్ వరకు ప్రక్షాళన గావించాలి. నిరక్షరాస్యత నిర్మూలన, మహిళా సాధికారికత, జన చైతన్యం. రాజకీయ, సామాజిక, ఆర్థిక సాంఘిక అసమానతల తుడిచివేత బడుగు, వర్గాల, కులాల ప్రోత్సాహం, అవినీతి నిర్మూలన పూర్తి స్థాయిలో జరిగిన నాడే గాంధీ, ప్రకాశం, అంబేద్కర్ లాంటి మహానాయకులెందరో అందరి ఆశయాలు నెరవేరతాయి. వారి కృషికి త్యాగానికి అసలైన ఫలితం లభిస్తుంది.

*- సి.ఎం.పి - ఐ.ఇ.*

*(భారత ప్రభుత్వం ఆధారంగా)*



**సమాజంలోని ప్రధాన స్రవంతికి అల్లంత దూరాన ఉన్న ఆదివాసి మహిళలు అడవుల్లో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. వీరి జీవన విధానం గురించి రేఖా మాత్రమైన అంశాలను పరిశీలించడం జరిగింది. వరంగల్ జిల్లా సరిహద్దు ఏజెన్సీ గ్రామమైన 'మడగూడ'లో నివసిస్తున్న ఆదివాసి మహిళల, బాలికల స్థితిగతులను తెలుసుకోవడానికి క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. వారి ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, అటవీ ఉత్పత్తుల సేకరణ, స్వయం సహాయక సంఘాల పని విధానం ప్రధానాంశాలుగా అధ్యయనం సాగింది. వీరు చెప్పిన సమాధానాల్లో నిత్యం ఆదివాసీలు ఎదుర్కొంటున్న శ్రమ దోపిడి, వారనుభవిస్తున్న దుర్భర జీవితాలకు సంబంధించిన మార్పు రాకపోవడం శోచనీయం. ఇప్పటికీ తునికాకు, తునికిపండ్లు, చింతపండు, బంక, విస్తళ్ల సేకరణే ఉపాధిగా వీరు కాలం వెళ్ళదీస్తున్నారు.**

# ఆదివాసి మహిళలు - సాధికారికత

### మడగూడ గ్రామం సామాజిక పరిస్థితి

వరంగల్ నగరానికి సుమారు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న మడగూడ గ్రామానికి వెళ్లాలంటే వరంగల్ నుంచి నర్సంపేటకు చేరుకోవాలి. అక్కడి నుంచి 10 కిలోమీటర్ల ప్రయాణం అనంతరం కనిపించే పాకాల చెరువు దాటాక ఎత్తైన కొండల వరుసలు, పచ్చని పాములా అడవిలో మెలికలు తిరుగుతున్న నల్లటి తారు రోడ్డు పైనే ప్రయాణం. ఇది నర్సంపేట - ఇల్లందు రహదారి. దీనిపై 25 కిలోమీటర్ల దూరం వెళ్లాక వచ్చే ఒక మట్టి రోడ్డుపై మరో 4 కిలో మీటర్ల కాలినడక. ఇక్కడే నాగరిక ప్రపంచం నుంచి విసిరి వేసినట్లుండే మడగూడ గ్రామం కనిపిస్తుది.

ఎటువైపు చూసినా గంభీరంగా ఉండే ఎత్తైన కొండలు, ఆహ్లాదాన్నిచ్చే పచ్చని అడవి ఆ పక్క నుంచే వెళ్లే రాళ్లవాగుతో ఊరు ప్రకృతి రమణీయంగా ఉంటుంది. మూడు గుంపులుగా (యాప, దనసరి) ఉన్న ఈ గ్రామంలో సుమారు 480 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 9 వెనుకబడిన వర్గాలకు, 42 దళితులకు, 3 ఓసీలకు చెందిన కుటుంబాలు ఉండగా, మిగతావన్నీ ఆదివాసీలవే. అక్కడ ఉన్న 1101 జనాభాలో 573 మంది మహిళలు, 528 పురుషులు ఉన్నారు. యాప, దనుసరి, సువర్ణపాక, చుంచ, ఆగబోయిన, బూర్క సోలం, గుంట, దుగ్గరవు, కత్తి, ఈసం ఈక, చింత, వజ్జ, కుంజ, బచ్చల, మోకాళ్ల, మాకి, కొడ్డెం, ఇర్ప, వట్టం, బిజ్జ, గొగ్గెల తదితర ఇంటిపేర్లతో ఆదివాసీ కుటుంబాలు ఉన్నాయి. జనగం, గోగు, రాజం, దుర్గం, పాయం, గాండేర్ల ఇంటిపేర్లతో దళితుల కుటుంబాల ఉన్నాయి. ఇదీ మడగూడ గ్రామం సామాజిక స్థితి.

### సున్నపు (నాంముద్దల) ముద్దల తయారీ

ఈ గ్రామం సమీపం నుంచి ప్రవహించే వాగులో సున్నపు రాయిని తీసుకొచ్చి ఇళ్లలో ముగ్గులు వేయడానికి ఉపయోగించే నాంముద్దలు తయారు చేస్తారు. ఈ పని శీతాకాలం, వేసవి కాలాల్లో జరుగుతోంది. రోజుకు వెయ్యి వరకూ తయారు చేసి ఎండబెడతారు. గత 30 సంవత్సరాలుగా ఆదివాసి మహిళలకు ఇదో కుటీరపరిశ్రమగా మారింది. వీరు తయారు చేసిన నాంముద్దలే వరంగల్, ఖమ్మం జిల్లాలే గాక, సూర్యపేట వరకు ఉన్న అనేక గ్రామాల్లో ఇళ్లలో వాకిళ్లలో ముత్యాల ముగ్గులవుతున్నాయి. ఇంతటి ఘనకీర్తి ఉన్నా వీరి శ్రమకు మాత్రం ఫలితం దక్కడం లేదు.

### దళారుల దోపిడి

వీటిని తీసుకుని ఊళ్లో ఉన్న షావుకారి (అక్కడే చాలా కాలంగా స్థిరంగా ఉంటున్న కోమటి) దుకాణానికి వెళ్తే వెయ్యి ముద్దలకు గాను 20 రూపాయలు విలువచేసే కిరాణా సామాను ఇస్తాడు. ఇది ప్రాచీన వస్తుమార్పిడి విధానానికి కొనసాగింపులా కనిపిస్తుంది. ఇలా 300-350 కుటుంబాల దగ్గర చౌకగా కాజేసిన వందలాది బస్తాల నాంముద్దల ను లారీల ద్వారా ఖమ్మం, ఇల్లందు, మహబూబాబాద్, నర్సంపేట్ డివిజన్‌లకు సరఫరా చేస్తాడు. ఇద్దరు ముగ్గురు దళారుల చేతులు మారిన అనంతరం చివరికి కిరాణ దుకాణాల్లో వినియోగదారులకు మాత్రం ఒక్కటి అర్థ రూపాయి చొప్పున అమ్ముడవుతుంది. అంటే వెయ్యిటికి 500 రూపాయల మేర ధర పలుకుతుంది. ఆదివాసి మహిళలకు, వినియోగదారుడికి మధ్య సుమారు 25 రెట్ల లాభాల దోపిడి చేతులు మారుతుంది.

మడగూడ నుంచి సుమారు 5 నుంచి ఒక వేయి బస్తాల నాంముద్దలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీటి అమ్మకం ధర, కొనుగోలు ధరను లెక్కగట్టి చూస్తే దోపిడి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. గిరిజన ఉత్పత్తుల కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిజన సహకార సంస్థ (జీసిసి) కూడా వీటిని మార్కెట్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించకపోవడం విచారకరం.

సున్నపు సేకరణ చాలా ప్రమాదకరమైన పని. నేలను తవ్వి సొరంగంలా చేసుకొని సున్నపురాయిని బయటికి తీస్తుండగా మట్టి దిబ్బలు కూలిన ఘటనలు కోకొల్లలు. ఈ ఘటనల్లో గతంలో ఓ యువకుడు మృత్యువాత పడగా అనేక మంది మహిళలు నడుము, కాళ్లు విరగ్గొట్టుకున్న విషాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదం అని తెలిసినా 20 రూపాయలు కిరాణా సామాను కోసం నాంముద్దలు తయారు చేయడం తప్పదు కదా అని అంటున్నారు ఇక్కడి మహిళలు, సున్నపురాయిని వినియోగంలోకి తీసుకురావాలని గత 30 సంవత్సరాల నుంచే ఆ గ్రామ యువకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. సున్నపు ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేస్తామని మడగూడను అనేకసార్లు సందర్శించిన ప్రభుత్వం. ప్రైవేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు ఎన్నోసార్లు హామీ ఇచ్చారు. 2006లో డి.ఆర్.డి.ఏ. సంస్థ చాక్‌పీసుల తయారీలో ఇక్కడి మహిళలకు శిక్షణ ఇచ్చింది. తీరా అక్కడి సున్నం చాక్‌పీసుల తయారీకి అనుగుణంగా లేకపోవడంతో శిక్షణను మధ్యలోనే నిలిపివేసింది.

### అటవీ ఉత్పత్తుల సేకరణ

ఆదివాసీలు అనగానే అడవి. దాంతో పాటు వారు సేకరించే అటవీ ఉత్పత్తులు గుర్తుకు వస్తాయి. తునికాకు, తునికిపండ్లు, చింతపండు, విస్తళ్లు, బంక ఇప్పపూవు, తేనె మొదలైన వాటిని సేకరిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీటి వివరాల్లోకి వెళితే... తొలకరి వర్షం పడగానే విస్తళ్లకు ఉపయోగించే ఆకులు వృద్ధి చెందుతాయి. మహిళలు అడవికి వెళ్లి వీటిని తీసుకొచ్చి 50 ఆకులను ఒక కట్టగా కడతారు. ఒక్కో కట్ట 14 రూపాయల ధర పలుకుతుంది. అంతేగాక వందల క్వింటాళ్ల చింతపండును అడవిలో ఉన్న చింత చెట్ల నుంచి దులుపుకొస్తారు. దీనిని జీసీసీ కొనుగోలు చేస్తుంది. గింజ తీయకుండా కిలో రూ॥ 5కు, గింజ తీస్తే రూ. 12-15 ధర చెల్లిస్తుంది. ఈ ధర మైదాన ప్రాంతంలో ఉండే ధరతో పోల్చితే సగం మాత్రమే.

### ప్రధాన ఆదాయ వనరు తునికాకు

ఆదివాసీలు తునికాకును ఒక వ్యవసాయ పంటగా భావిస్తారు. మే నెలలో ప్రారంభమయ్యే తునికాకు సేకరణ 10-15 రోజుల పాటు సాగుతుంది. ఇంటిల్లిపాదీ అడవికి వెళ్లి ఆకలి దప్పికలు లెక్క చేయక, చెట్టూ, పుట్ట తిరిగి తునికాకు తెంపుకొస్తారు. 50,100 ఆకులు కట్టగా కట్టి ఆరబెడుతారు. ఈ పనిలో కూడా మహిళల భాగస్వామ్యమే అధికం. తునికాకు ధరలను ఏజెన్సీలో పనిచేస్తున్న విప్లవ పార్టీలు కాంట్రాక్టర్లతో చర్చించి న్యాయమైన ధరను నిర్ణయిస్తున్నాయి. దీని ద్వారా ఒక్కో కుటుంబం 6 నుంచి 10 వేల రూపాయల వరకు సంపాదిస్తుంది.

అయితే 'ఆకు సేకరణకు వెళ్లి అడవి జంతువుల బారినపడి గాయాలపాలైన సందర్భాలు అనేకం ఉన్నాయి' అని ఇక్కడి మహిళలు చెప్పుకొచ్చారు. తునికి చెట్ల నుంచి తునికి పండ్లను తెంపుకొచ్చి అమ్ముతారు. వీరంతా మార్చి, ఏప్రిల్ నెలల్లో తెల్లవారకముందే ఇప్పచెట్ల కిందకు వెళ్లి రాలిన ఇప్పపూలను ఏరుకొస్తారు. వాటిని ఎండబెట్టిన తరువాత కిలోకి 6 రూపాయల ధరకు జీసీసీ కొనుగోలు చేస్తుంది.

### పోడు వ్యవసాయం

ఆదివాసీల వ్యవసాయం పోడు వ్యవసాయం ఇందులో మహిళల పాత్ర విశిష్టమైంది. అడవిని నరికిన తరువాత వీరే రాళ్లు లేకుండా నేలను వ్యవసాయానుగుణంగా చేస్తారు. ఇక్కడి పంటలు వర్షాధారం కావడం వల్ల వర్షాలు ఎప్పుడు విస్తృతంగా కురిస్తే అప్పుడే నాట్లు వేయ వలసి ఉంటుంది. కాబట్టి ఒకరి పొలంలో మరొకరు కూలీకి వెళ్లే పరిస్థితి తక్కువ. మైదాన ప్రాంత మహిళలకు వ్యవసాయంలో లభించినంతగా కూలి పని ఇక్కడి ఆదివాసి మహిళలకు లభించడం లేదు. సంవత్సరానికి ఒక్క పంటే పండుతుంది. పండిన ఆ కొద్దిపాటి ధాన్యాన్ని సంవత్సరం పొడవునా తినడానికి దాచుకుంటారు.

### ప్రభుత్వ పథకాల అమలులో ఆదివాసి మహిళల పాత్ర

ఈ గ్రామంలో 15 స్వయం సహాయక గ్రూపులున్నాయి. ఇలా కొత్తగూడ మండలంలో ఉన్న గ్రూపులన్నింటిని అధ్యక్షురాలిగా మడగూడకు చెందిన యాపభద్రమ్మ అనే మహిళే కొనసాగుతుంది. ఈ గ్రూపులు గ్రామంలో ప్రతి ఏటా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారు. ఇలా 2006 సంవత్సరలో 210 క్వింటాళ్ల మొక్కజొన్నలు సేకరించి వెలుగు సంస్థకు అమ్మగా క్వింటాళ్లకు 18 రూపాయల చొప్పున కమీషన్ వచ్చింది.

అదే విధంగా ప్రభుత్వం ఈ సభ్యులందరికి కలపి మూడు లక్షల రూపాయల సూక్ష్మ రుణ సహాయం అందించింది. అయితే వారి ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ఈ మొత్తాన్ని సొంత ఖర్చులకు వినియోగించారు.

ఐటిడిఏ పథకమైన ఎకనామికల్ సపోర్టు స్కీం (ఈఎస్ఎస్) కింద అందిస్తున్న రుణసాయం అర్హులైన లబ్ధిదారులకు అందేవిధంగా గ్రామసభల నిర్వహణను మహిళలే పర్యవేక్షిస్తున్నారు.'ఇందిరప్రభ' పథకం ద్వారా గ్రామ శివారులో ఎత్తు పల్లాలుగా ఉన్న 170 ఎకరాలు బంజరు భూమిని వ్యవసాయ భూమిగా చదును చేశారు. అంతేగాక పురుషులకు గుట్కా, పాన్‌మసాలా, నాటుసారాయి, బ్రాందీ వంటి దురలవాట్లను దూరం చేసేందుకు ఇక్కడికి వచ్చే విప్లవపార్టీల పరోక్ష సహకారంతో వీటి అమ్మకాలను, వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించి, అమలు చేస్తున్నారు.

### ఆదివాసి బాలికలు - విద్య

విద్య మనోవికాసానికి మూలం. ఇలాంటి విద్య అందించడంలో భాగంగా ఆదివాసుల కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు వెచ్చించినట్లు ప్రకటించినప్పటికీ ఆచరణలో వారికి ఆ ఫలాలు పూర్తిగా అందడం లేదు. అనేక మంది గిరిపుత్రికలు తమ చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. ఇలా బడి మానేసిన బాలికలు ఈ గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్నారు. దీనికి గల కారణాలు తెలుసుకోవడానికి బడిమానేసిన పది మందిని ఇంటర్వ్యూ చేయగా స్థూలంగా నాలుగు కారణాలు చెప్పారు. అవి 1) అనారోగ్యం 2) ఆర్థిక పరిస్థితులు 3) కుటుంబ పరిస్థితులు 4) విద్యావాతారణ లేమి.

### అనారోగ్యం

వర్షాకాలంలో విషజ్వరాల బారినపడి నెలల తరబడీ పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పరిశుభ్రత లోపించి, వైద్య సదుపాయాలు కరువై చర్మవ్యాధుల బారిన పడుతున్నారు. ఒళ్లంతా కురుపులు కావడంతో జ్వరాలు వచ్చి హాస్టల్‌లో ఉండలేక ఇంటి దారి పడుతున్నారు. ఇలా వచ్చి నెలల తరబడి ఇంటి దగ్గరే ఉండే అలవాటుతో తిరిగి బడికి వెళ్లడానికి విముఖత చూపుతున్నారు.

### ఆర్థిక, కుటుంబ పరిస్థితులు

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో పిల్లల తల్లిదండ్రులు బాలికలను పాఠశాలలకు పంపడం కంటే పనులకు పంపించడానికే మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయ పనుల సీజన్‌లోనే పాఠశాల కూడా ఇందుకు కారణం. పొలం పని చేయడానికి కూలీలు దొరక్కపోవడంతో తమ పిల్లలతోనే పని చేయించుకుంటున్నారు. తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలైతే పనులు చేయడానికి ఇంటికి పరిమితమవుతున్నారు.

ఆదివాసి ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు అదేవిధంగా స్థానిక అధికారాలు చర్యలు తీసుకుంటే అభివృద్ధికి అవకాశం ఉంటుంది.. బాలికల్లో విద్య అవసరాన్ని గురించి ప్రతినెల కౌన్సిలింగ్ సమావేశాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి. గ్రామసభలో గ్రామ ఆర్థిక పరిస్థితులు, ఉపాధి అవకాశాల గురించి ప్రజలంతా చర్చించుకునే విధంగా పరిపాలనాధికారులు చొరవ చూపాలి. ఆదివాసి మహిళల్లో ఉన్న మూఢాచారాలను పోగొట్టేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి. విద్యా అవకాశాలను మెరుగుపరిచే విధంగా కృషి చేయాలి. ◆

# మహిళలకు చట్ట సంరక్షణలు



**భారతదేశంలో న్యాయవ్యవస్థ చాల పురాతనమైంది. మన న్యాయవ్యవస్థ అపుడపుడి సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్దబడింది. ప్రాచీనకాలపు న్యాయవ్యవస్థలో హోదాను బట్టి, కులాన్ని బట్టి న్యాయంతీర్చబడుతుండేడి. అణగారిన వర్గాల వారికి ఒక రకం శిక్ష, ఉన్నత కులాలవారు అదే నేరం చేస్తే తక్కువ శిక్ష పడేది. ఆ కాలంలో రాజ్యమే ఉన్న వాడి సంరక్షణకు పనిచేస్తుందేవి. ఈ స్థితిలో బలహీనురాలైన మహిళలకు న్యాయం జరిగేది కాదు. పురుషాధిక్య భారతీయ సమాజంలో మహిళ నిస్సహాయురాలు. చట్టాలున్నా వాటిని అమలు చేసేది పురుషులే కాదా. ఈ స్థితిలో మహిళల సంరక్షణ దొరుకుతుందా?**

మహిళల హక్కులకై ఇప్పటికే అనేక దళిత సంఘాలు ఇతర సంఘాలు పనిచేస్తున్నాయి. లింగవివక్ష, సామాజిక హింస, కుటుంబ హింస, అన్ని కులాల మహిళలపై జరుగుతున్నది. కాని 15 శాతం వున్న దళిత మహిళలపై అనేక రూపాల్లో జరుగుతుంది. భౌతిక దాడులు, అత్యాచారాలు, దళిత మహిళలపై అనేకం జరుగుతున్నాయి. ఎన్నో విధాలుగా నిరసనలు తెలుపుతున్నారు. అయినా ఆ హింస తగ్గడంలేదు. కారణం మగవారి మనస్తత్వంలో మార్పురానంతవరకు మహిళల మీద అత్యాచారాలు తప్పవు. మహిళలు తక్కువ వేతనాలతో శ్రమదోపిడి, వెట్టిచాకిరి, అత్యాచారాలు, లైంగిక దోపిడి, బలవంతపు వ్యభిచారం, బలవంతపు జోగిని దురాచారం, కుటుంబహింస, అవిద్య, పౌష్టికాహారలోపం, అనారోగ్యం, ఇలాంటి వాటి బారిన పడుతున్నారు.

1948 డిసెంబరు 8 మహిళలకు కూడ హక్కులున్నాయని అంతర్జాతీయంగా గుర్తించింది. ఈ మహిళా హక్కులను ప్రకటించుకొనేందుకు అనేక విధాలుగా కృషి చేయడం జరిగింది. చివరకు 1979 డిసెంబర్ 18న ఐక్యరాజ్యసమితి స్త్రీలపట్ల అన్ని విధాల వివక్షకు వ్యతిరేకంగా ఒప్పందం ఆమోదించింది. ఇది అంతర్జాతీయ చట్టంగా ఒడంబడికగా 1981 సెప్టెంబర్ 3న అమలులోకివచ్చింది. స్త్రీల సమానత్వ స్థాయిని గుర్తిస్తూ, వారి అభ్యున్నతికి దోహదపడేందుకు అవసరమైన అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. లింగవివక్షత చూపకూడదు. 30 నిబంధనలతో ఒప్పందం మహిళల సమానత్వంకు సాధికారికతకు అజెండాను రూపొందించారు. 1995 సెప్టెంబర్ 4 నుండి 15 వరకు బీజింగ్ (చైనా)లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశం లో ప్రపంచ దేశాలన్నీ కలసి కొన్ని నిర్దుష్టమైన చర్యలకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించాయి. వాటి తర్వాత 2010లో U.N. woman గా ఐక్యరాజ్య సమితి మహిళా అంగం ఆవిర్భవించింది. (Convention on elimination of all forms of discrimination against woman)

మనరాజ్యాంగంలో మహిళలకు పొందుపరిచిన హక్కులు సమర్ధవంతంగా రక్షించేందుకు కుటుంబ హింసకు గురౌతున్న మహిళల రక్షణ కొరకై కుటుంబ హింస తత్సంబంధిత అంశాలపై ఒక చట్టాన్ని 200లో చేయడం జరిగింది. ఈ "కుటుంబ హింస నుండి మహిళలను రక్షణ చట్టం - 2005"ను 24.08.2005న లోక్ సభలోను 29.08.2005న రాజ్యసభలోను ఆమోదించాయి. ఈ చట్టం నవంబర్ 1, 2006 నుండి అమలులోకి వచ్చింది. కాని ఈ చట్టంను అమలు చేయుటకు ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మహిళానాయకులు విమర్శిస్తున్నారు.

కుటుంబ హింస చాల పాతదే. ఆ హింసను అరికట్టే ప్రయత్నం మాత్రమే ఈ చట్టం. కుటుంబ హింస అంతర్జాతీయంగా ఇంట్లో ఆడవారిని (భార్య, అక్క, చెల్లి, తల్లి తదితరులు) కొట్టడంలో అన్ని దేశాలవారు ఒకటేనంటారు. ప్రపంచ దేశాలలో ఈ హింస 20-50

శాతం వరకుందని యునెసెఫ్ నిర్ధారించింది. ఇటీవలనే నవంబర్ 2005న హూహ్ సంస్థ నివేదికలో కుటుంబ హింస విస్తృతంగా ఉన్నట్లు తేలింది. ఈ కుటుంబ హింస ఐదు రకాలుగా ఉంటుందన్నారు.

- **పుట్టుకముందు :** గర్భంలో ఉండగా లింగనిర్ధారణ పరీక్షల ద్వారా జరిగే భ్రూణ హత్యలు, గర్భంలో ఉండగనే తల్లిని హింసించడం వలన దాని ప్రభావం బిడ్డపై పడి పుట్టుక తర్వాత కూడకొనసాగడం.
- **పసిపిల్లగా నున్నప్పుడు :** ఆడ పిల్లలను చంపి వేయడం చెత్తకుప్పల్లో కాలువల్లో పడవేయడం, భౌతికంగా, మానసికంగా లైంగికంగా హింసించడం.
- **బాలికగా :** బాల్య వివాహం, భౌతికంగా, లైంగికంగా, మానసికంగా హిసించడం, కుటుంబంలో రక్త సంబంధీకుల నుంచి లైంగిక అత్యాచారం, బాలికల్ని వ్యభిచార వృత్తిలో దించడం. బాలికతో నీలి చిత్రాలు మొదలైనవి.
- **యువతి :** ప్రేమవివాహం ముందుగా ఒకరినొకరు అర్థం చేసుకోవడం కోసం కలిసిమెలిసి ఉండడం సందర్భాల్లో జరిగే హింస యాసిడ్ పోయడం, కలిసి మెలిసి ఉండే సమయంలో అత్యాచారం ఇంకొన్ని రకాల హంసలు.
  - > ఆర్థిక పరిస్థితి ఆసరాగా తీసుకొని లైంగిక సంబంధం పెట్టుకోవడం స్కూలు ఫీజు వగైరాలకు అర్థిక సహాయం చేసి ఆ బాలికతో లైంగిక సంబంధం పెట్టుకునే .... సంస్కృతి.
  - > కుటుంబంలో రక్తసంబంధీకులచే లైంగిక అత్యాచారం (తండ్రి, అన్న వగైరా నిషేధిత వరసలో వారు ఆడపిల్లతో లైంగిక సంబంధం పెట్టుకోవడం)
  - > ఉద్యోగం చేసే దగ్గర లైంగిక దోపిడి, అత్యాచారం, లైంగిక వేధింపులు.
  - > పురుషభాగస్వామి చేసే హింస, భర్త చేసే అత్యాచారం, వరకట్న వేధింపులు, హత్యలు.
  - > భాగస్వామి చేసే హత్య, మానసిక హింస, వికలాంగులైన మహిళలను హింసించడం, బలవంతంగా గర్భం చేయడం.
- **ముసలితనంలో :** విధవరాళ్లను ఆర్థిక కారణాల వల్ల బలవంతంగా ఆత్మహత్యకు పురికొల్పడం లేదా హత్యచేయడం లైంగిక, భౌతిక, మానసిక హింసకు గురిచేయడంను కుటుంబ హింస క్రింద పరిగణిస్తారు.

అంతర్జాతీయ స్థాయిలో నిర్దేశించినవి మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఆయా ప్రాంతీయ ఒడంబడికలను రూపొందించు కున్నాయి. మహిళలపై హింసను అరికట్టడం, శిక్షించడం, నిర్మూలించడం పై అంతర అమెరికా ఒప్పందం, మానవుల ప్రజాహక్కులపై ఆఫ్రికా ఒప్పందం దేనికి అనుబంధంగా మహిళ హక్కులపై ........ ........ వీటిననుసరించి 44 దేశాలలో ఈ చట్టాలు వచ్చాయి. మనదేశంలో కూడా 1980లో శిక్షాస్మృతిలో 478 ఎ, 304 బి సెక్షన్లు, 1983, 1986లలో చేర్చబడ్డాయి. భార్యను కట్నంకోసం క్రూరంగా హింసించడం వరకట్న హత్యలు ప్రత్యేక నేరాలుగా నిర్వచించబడ్డాయి. 1992 నుండి లాయర్లు కూడ మహిళల హింసపై చట్టం తేవాలని డిమాండ్ చేశాయి. మహిళ సంఘాలు కూడ సమగ్ర చట్టం కొరకు కృషి చేశాయి. దానితో భారతప్రభుత్వం 2001లో కుటుంబ హింసపై ఒక బిల్లు ప్రవేశపెట్టింది. ఐతే ఆ బిల్లులో లొసుగులుతో వ్యతిరేకత వచ్చింది. దాన్ని పార్లమెంటు స్టాండింగ్ కమిటీకి పంపించారు. అనంతరం ఈ చట్ట మార్పులతో ప్రస్తుత చట్టం అయ్యింది. కుటుంబ హింస నుండి మహిళల రక్షణ చట్టం - 2005ను 13 సెప్టెంబర్ 2005న రాష్ట్రపతి - ఆమోదం పొందింది.

ఇవి కాకుండా దళిత మహిళలను సరక్షించేవి 1989 అంటరాని నిషేధ చట్టం తదితర చట్టాలు ఎన్నో ఉన్నాయి. కాని వాటిని అమలు చేసేవారు ఎవరు, ప్రజలలో చట్టాలను గురించి అవగాహన లేదు. కుటుంబంలో వారి మీద కోర్టు పోలీస్ స్టేషన్‌కు వెళితే పరువు పోతుందని ఎవరు వెళ్లరు. అందుకే ప్రజల్లో మహిళల సంరక్షణను గూర్చి అవగాహనను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అదే విధంగా 2013లో 'నిర్భయ' మహిళారక్షణ చట్టంను పార్లమెంటు ఆమోదించింది 2013లో ఈ చట్టం ద్వారా మహిళల జరుగుతున్న హింసకు కఠిన శిక్షలు విధించాలని, కంప్లయింట్ అందిన వెంటనే బెయిల్ లేని అరెస్టులు చేయడం తదితర రక్షణలను కల్పించింది. నేడు మీడియా జాతీయ స్థాయిలో మహిళా హింసపై స్పందించింది. పాలకపక్షాలు కూడా మీ ఆధినేత మహిళ, ప్రతి పక్షనాయకురాలు మహిళ, స్పీకరు మహిళ, గవర్నర్లు మంత్రుల ప్రభుత్వ కార్యదర్శులుగా మహిళలున్నారు. కాని వారిని దిశ నిర్దేశకులుగా చాలామంది చూడడం లేదు. సమాజ దృష్టి మారనంత వరకు జెండర్ అసమానత్వం కొనసాగుతుంది.

**సి.ఎం.పి.**



# గ్రామాల సమగ్ర ప్రణాళికపై (టిఓటి) శిక్షణాధికారులకు అపార్డ్‌లో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం

గ్రామాల సమగ్ర ప్రణాళికను తయారు చేయడం ఏ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి, పారిశుద్ధ్యం, విద్యా పేదరిక నిర్మూలన కార్యక్రమాలపై శిక్షణాధికారులకు (టిఓటి) మూడు రోజుల శిక్షణా కార్యక్రమంను అపార్డ్ శిక్షణ వ్యవహారాల జాయింట్ డైరెక్టర్ వి. రాంగా 13.02.2014 ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణా షెడ్యూల్డును పూర్తి చేసుకొని క్రింది అధికారులు గ్రామ శెక్రటరీలు, పంచాయితీ అధ్యక్షులు గ్రామ ప్రణాళికలను అభివృద్ధి కొరకు అమలు చేయు తీరును క్రిందిస్థాయికి అందించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రణాళికను తయారుచేసి లైన్‌శాఖల ద్వారా వాటిని అమలు చేసేందుకు పనిచేయాలి వికేంద్రీకరణ పాలన శాఖ అధిపతి ప్రొ.సూర్యనారాయణ రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో విస్తరణకేంద్రాల నుండి అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, శిక్షణా సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

- సి.ఎమ్.పి

# ప్లాస్టిక్ వల్ల కలిగే కాలుష్యం - ఇతర ప్రమాదాలపై పోరాటం

**మనం మార్కెట్‌కు వెళ్లి స్టైల్‌గా పట్టుకు వచ్చే ఆ ప్లాస్టిక్ కవర్ పర్యావరణానికి... తద్వారా మనకూ ఎంతో హాని కలిగిస్తుంది. ఈ విషయం తెలిసీ పట్టనట్లుగా వదిలేస్తున్నాం. నాశనం కానీ ప్లాస్టిక్... మానవ మనుగడను నాశనం చేస్తుందన్నదీ తెలుసు.... కానీ లైట్‌గా తీసుకుంటున్నాం... ప్లాస్టిక్‌ను వదలకుండా పట్టుకుంటున్నాం. ఆయన మాత్రం 'ప్లాస్టిక్‌ను వెలివేశారు....' దాన్ని తన దరిదాపులో కనిపించకుండా తరిమేస్తున్నారు. నిత్యం దానిపై యుద్ధం చేస్తున్నాడు...**

రామకృష్ణారెడ్డి ఓ సాధారణ బ్యాంకు ఉద్యోగి... కానీ ఆయన ఆశయం అసాధారణం... ఆయన ప్లాస్టిక్‌పై కొనసాగిస్తున్న సమరం అందరికీ ఆదర్శం... ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ పదిహేనేళ్లుగా నిరంతరం పోరాటం చేస్తున్నారు.

### ఆవు సంఘటన కదిలించింది

ఉత్తరప్రదేశ్ 1997లో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఓ ఆవు చనిపోయిందన్న విషయం తెలుసుకున్న రామకృష్ణారెడ్డి అప్పటి నుంచి ప్లాస్టిక్‌ను వాడకాన్ని వదిలేయాని నిశ్చయించుకున్నారు. అంతేకాదు, తన చుట్టూ వారితోనూ మాన్పించేందుకు ప్రతినబూనారు. నిజామాబాద్‌లో ఎస్‌బీహెచ్ జోనల్ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు తనవంతుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రతి నెల ఒక వెయ్యి కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కరపత్రాలతో పాటు బట్టసంచులు వాడకం గురించి ప్రచారం చేస్తున్నారు.



### మీ బ్యాగులు మీరే తెచ్చుకోండి....



ఈ నినాదంతో నగరంలో ప్లాస్టిక్ గురించి ప్రచారం నిర్వహిస్తున్నారు. బ్యాంకులో విధులు ముగిసిన తర్వాత సైకిల్‌పై తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ప్రచారం చేస్తున్నారు. సైకిల్ వెనుక ప్లాస్టిక్ వద్దు అంటూ చిన్నబోర్డును కూడా అమర్చారు.

### ప్రశంసలు

ప్లాస్టిక్ చేస్తున్న సమరానికి మెచ్చి ఎన్నో సంస్థలు రామకృష్ణారెడ్డిని సన్మానించాయి. యు.ఎస్.కౌన్సిల్ జనరల్, హైదరాబాద్ అధికారిని క్యాథరిన్ చేతుల మీదుగా, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ సి.ఎస్. రామలక్ష్మి నుంచి అవార్డులు అందుకున్నారు.

### ఆఫీస్‌లోనూ

"నేను పనిచేస్తున్న జోనల్ కార్యాలయంలోనూ ప్లాస్టిక్‌ను దూరం చేశాం. గుడ్డనంచులనే ఉపయోగిస్తున్నాం. చెత్త పేపరుల కోసం ప్రత్యేక బ్యాగులను ఏర్పాటు చేశాం. కాఫీ, టీల కోసం స్టీల్ వాటర్ బాటిల్, స్టీల్ కప్పుల వాడుతున్నాస్త్రం. నాతోటి ఉద్యోగులూ అనుసరిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత ప్రపంచమే నా లక్ష్యం.

### ప్లాస్టిక్‌పై రామకృష్ణా రెడ్డి సూచనలు

- ప్లాస్టిక్ క్యాలెండర్లు ముద్రించవద్దు, పాత పత్రికలతో చేసిన సంచులు మళ్లీ వాడండి
- కేంద్ర ప్రభుత్వం తాజా చట్టం ప్రకారం ప్లాస్టిక్ సంచులు ఉచితంగా ఇవ్వడం మానాలి.
- ప్లాస్టిక్ ఆట వస్తువుల బదులు పిల్లలకు హస్తకళల బొమ్మలు కొనండి
- ఫ్లెక్సీ బోర్డులు వాడకుండా పెయింటర్‌లను ప్రోత్సహించండి
- శుభకార్యాల్లో ప్లాస్టిక్ గ్లాస్‌లు కాకుండా స్టీలుగ్లాసులనే ఉపయోగించండి
- ఒకవేళ ప్లాస్టిక్ వస్తువులను వాడితే అనంతరం వాటిని రీసైకిల్ కోసం ఇవ్వండి. ■

# పండ్ల తోటల పెంపకం ద్వారా అభివృద్ధి చెందిన రైతు



| | | |
|---|---|---|
| **పేరు** | : | **దండు ప్రభాకర్** |
| **గ్రామము** | : | **లక్ష్మిదేవి పల్లి** |
| **మండలం** | : | **సిద్దిపేట** |
| **జిల్లా** | : | **మెదక్** |
| **జాబ్‌కార్డు నెం** | : | **063** |
| **సర్వే నెం.** | : | **1300 విస్తీర్ణం 2.10 ఎకరంలు** |
| **వివరాలు సేకరించిన తేది** | : | **02.11.2013** |

సిద్దిపేట మండలంలోని లక్ష్మిదేవి పల్లి గ్రామంలో దండుప్రభాకర్ తండ్రి స్వామి అతనికి 2.10 ఎకరంలు భూమికలదు అట్టి భూమిలో వర్షాధార పంటలైన మొక్కజొన్న, పెసర, బొబ్బెర తదితర పంటలను పండించేవాడు. ఆ సమయంలో సంవత్సరంలో కేవలం ఒక పంటమాత్రమే అదికూడా వర్షాలపై ఆధారపడి పండించేవాడు. సకాలంలో వర్షాలు పడినచో సంవత్సరంలో 15 వేల నుండి 20 వేల అధాయంవరకు వర్షాలు పడనిచో పూర్తిగా పెట్టుబడులు సైతం రాకా ఇబ్బందులు ఎదుర్కొనె వారు మిగత సమయంలో వేరె ఇతర వ్యవసాయ కూలీగా పనిచేసేవాడు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా అతని భూమిలో ఒక వ్యవసాయ బావిని మంజూరు చేసుకోని అట్టి బావిని స్వయంగా తన తోటి కూలీలతో కలిసి, కుటుంబ సభ్యులతో కలిసి 12 మీటర్ల వరకు త్రవ్వడం జరిగింది. ఇందుకుగాను కూలీల వేతనంలో, మెటీరియల్ కలిపి సూమారుగా 72 వేల రూపాయల వరకు ప్రభుత్వం నుండి లబ్ది పొందడం జరిగింది. అట్టి బావిలో ప్రస్తుతం ఉన్న నీరు ద్వారా అతనికి గల మొత్తం భూమి సాగులోకి రావడం జరిగింది.

ఉపాధి హమీ పథకం ద్వారా రెండు ఎకరాలు పండ్లతోటల పెంపకంలో భాగంగా మామిడితోటను (140) మొక్కలను నాటడం జరిగింది. అందులో అంతర పంటల క్రింద గత రెండు సంవత్సరాల నుండి టమాట, బీర, చిక్కుడు, కాకర, మిరుప, ఉల్లి, బెండ, తదితర కూరగాయలను సంవత్సరం పొడువున పండించడం ద్వారా కేవలం అంతర పంటల ద్వారా సంవత్సరమునకు 1.50 లక్షల అదనపు ఆదాయాన్ని పొందటం జరుగుతున్నది వీటి అన్నిటికి డ్రిప్ సౌకర్యం ప్రభుత్వం ద్వారా కల్పించడం వలన తక్కువ నీటితో అతనికి గల భూమిని సంవత్సరంలో ఏ రోజుకూడా ఖాలి ఉండకుండ సాగుచేసుకొనటం జరుగుతున్నాది. గత సంవత్సరం మామిడి తోట ద్వారా కొంత ఆదాయం సుమారుగా 5 వేల ఆదాయం రావటం జరిగినది. కూరగాయలను అతను సమీపంలోని కరీంనగర్ జిల్లాలోని ముస్తాబాద్, సిద్దిపేట లోని రైతుబజారుకు తరలించి అధిక లాబాన్ని పొందటం జరుగుతుంది. ప్రస్తుతం అతను కూలి పనిమానేసి తనపొలంలో ఇతరులకు కూలి కల్పించే స్థాయికి రావటం జరిగింది.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా తన భూమికి నీటి వసతి కాకుండా పండ్లతోటల పెంపకం, డ్రిప్ సౌకర్యం కల్పించటం, భూమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటం జరిగిందని ఈ పథకం కల్పించినందుకు అతను ప్రభుత్వంనకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

**- ఎర్ర రాములు**

# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడు



**విద్యలేనివాడు వింతపశువు అనే నానుడి మనందరికి తెలుసు. అసలు 'విద్య'ని వివరించడం చాలా కష్టం. 'విద్య' అనేది ఒక వజ్రం లాంటిది. చూసే కోణాన్ని బట్టి అది అనేక రంగుల్లో కన్పిస్తుంది.**

*గుణాన్ని తయారు చేసేదే విద్య* - **దయానంద సరస్వతి**

*నీతిని అభివృద్ధిచేస్తుంది విద్య* - **హార్‌బేట్**

*ఒకవ్యక్తిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దేదే విద్య* - **నెహ్రూ**

*మెదడుకు పదును పెట్టేది, ఆలోచనలను అభివృద్ధి పరిచేది విద్య* - **రామకృష్ణ పరమహంస**

*మంచి ఆలోచనలు అన్ని మార్గాల నుండి లభించడానికి విద్య సహకరిస్తుంది* - **ఋగ్వేదం** చెబుతుంది.

ఇలా ఎంతోమంది మహానుభావులు, మేధావులు విద్యను వారి వారి ఆలోచనా విధానంతో నిర్వచించడం జరిగింది. ఒక పౌరుడి ప్రగతి, సమాజ ప్రగతి, దేశ ప్రగతి అంతా విద్య మీదే ఆధారపడి ఉంది. ఒక మనిషి మనుగడకు విద్య చాలా అవసరం. ఒక మనిషి మనీషిగా తయారయ్యేది విద్య ద్వారానే. మానవుడి అవసరాలైన తిండి, నిద్ర మరి సమాజంలో మనుగడ విద్య ద్వారానే లభిస్తాయి. విద్య మనిషి తెలివితేటల్ని పెంచుతుంది. మంచి జ్ఞానాన్ని ఇస్తుంది. మంచి అలవాట్లు అలవరుస్తుంది, మనలోని నైపుణ్యాలను పెంచుంతుంది.

విద్య గురువు ద్వారా అనగా ఉపాధ్యాయుని ద్వారా సంక్రమిస్తుంది. ఉపాధ్యాయుని పాత్ర అంతులేనిది, అనంతమైనది, ప్రధానమైనది.

"నిజమైన చరిత్ర సృష్టికర్త ఉపాధ్యాయుడు" అని హెచ్.జి.వెల్స్ అభిప్రాయపడ్డారు. పూర్వకాలంలో ఉపాధ్యాయుడు దేవుడి తర్వాత దేవుడిగా పరిగణించబడేవాడు. దేవుడు తనకి నచ్చిన విధంగా మనిషి తయారుచేస్తే, ఉపాధ్యాయుడు ఆ మనిషిని ఒక ఉత్తమ పౌరుడిగా తయారుచేసి, సమాజానికి అందిస్తున్నాడు. హిందూశాస్త్రం ప్రకారం మనిషి తన మొదటి జన్మను భగవంతుని చేతుల మీదుగాను రెండవ జన్మను ఉపాధ్యయుని చేతుల మీదుగా పొందుతాడు. ఉపాధ్యాయుడు విద్యార్థికి మంచి గుణం, మంచి అలవాట్లు నేర్పుతాడు. విద్యార్థి ఉపాధ్యాయుడి చేతిలో ఒక మట్టిముద్ద లాంటివాడు. ఆ మట్టిముద్దని తన నైపుణ్యంతో ఉపాధ్యాయుడు సమాజానికి అవసరమైన విధంగా మలుస్తున్నాడు ఉపాధ్యాయుడు.

బ్రహ్మస్వరూపుడు, తండ్రి ప్రజాపతి, తల్లి భూమి వంటిది అని వివరించింది మరి ఎవరో కాదు 'మను' అనే పురాతన హిందూ ధర్మశాస్త్ర బోధకుడు. హిందూ ధర్మశాస్త్రంలో ఉపాధ్యాయుడు ఈ విధంగా పూజింపబడుతున్నాడు.

*"గురుర్బ్రహ్మా గురుర్విష్ణు : గురుర్దేవో మహేశ్వర :*
*గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః"*

కబీర్‌దాస్ తన గురువు పట్ల తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తీకరించారు. గురువు దేవుడు నా కళ్ళముందు ప్రత్యక్షమై, నీవు వీరు ఇరువురిలో ఎవరికి ముందుగా నమస్కరిస్తావు అని అడిగితే నేను గురువుకే ముందుగా నమస్కరిస్తాను ఎందుకంటే భగవంతుని వైపు మార్గాన్ని చూపించింది నా గురువు అంటాడు. ఉపాధ్యాయుడికి విద్యా వ్యవస్థలో ఇంత ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఉపాధ్యాయ వృత్తిలో అనునిత్యం అనేక సవాళ్ళను ఎదుర్కోవలసి వుంటుంది. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి. అతను అనేక రకాల విధులు నిర్వహించవలసివుంటుంది.

### ఉపాధ్యాయుడు - విధులు

**ప్రణాళిక :** ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన నిర్వహించాలి. ఏ పాఠ్యాంశం బోధించాలి ఎంతవరకు బోధించాలి. ఏ ఏ బోధనోపకరణాలు అవసరం అనేది ముఖ్యంగా నిర్ణయించుకొని అపుడు తన పాత్రని విద్యార్థి ముందు ప్రదర్శించాలి.

**బోధన :** బోధనాంశం మీద ఉపాధ్యాయునికి పూర్తి పరిజ్ఞానం ఉండాలి. తరగతి గదిని తన బోధనకు అనుగుణంగా తయారుచేసుకోవాలి. తరగతి గది క్రమశిక్షణగా ఉండేలా చూసుకోవాలి. పిల్లలకు పాఠ్యాంశం పట్ల మంచి సత్వర సంబంధాలు కలిగిఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థి ప్రగతి గురించి వివరణ ఇవ్వాలి. మానసిక ఒత్తిళ్ళకు తావివ్వకుండ, ఒంటరితనానికి లోనుకాకుండా విద్యార్థులతోను, సహ ఉపాధ్యాయులతోను మంచి సంబంధాలు కొనసాగేలా చూసుకోవాలి.

**మార్గదర్శకత్వం :** విద్యార్థులకు ఉపాధ్యాయుడు మార్గదర్శకుడిగా ఉండాలి. విద్యార్థి తనకిష్టమైన కోర్సును నిర్ణయించుకోవడంలో ఉపాధ్యాయుడు సహకరించాలి. విద్యార్థులు అనేక మానసిక ఒత్తిళ్ళు, సంఘర్షణలకు లోనయినపుడు అతనిని ఆ ఒత్తిళ్ళ నుండి బయటకు వచ్చేలా వారికి అవసరమైన సహాయాన్ని అందించాలి. సర్దుబాటు తత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలి. విద్యార్థి ప్రజ్ఞ ఆధారంగా విద్యాబోధన చేయాలి.

**మూల్యాంకనం :** మూల్యాంకనం విద్యాబోధనలో ప్రధాన భాగం. విద్యార్థి ప్రగతిని పరీక్షించడానికి, తగిన నిర్ణయాలు తీసుకోవడానికి మూల్యాం కనం ప్రాధాన్యత వహిస్తుంది. ప్రతీ పాఠ్యాంశం పూర్తిచేసిన వెంటనే ఆ పాఠ్యాంశం మీద మౌఖికంగా గాని, లిఖితపూర్వకంగా గాని మూల్యాంకనం నిర్వహించడం అత్యంత ఆవశ్యకం.

**రికార్డ్స్ నిర్వహణ :** ఉపాధ్యాయుడు తనకు అవసరమైన రికార్డ్‌ని సమయానుకూలంగా తయారు చేసుకోవాలి. దిన చర్య రాయడం, పాఠ్యప్రణాళిక రాయడం, హాజరు పట్టీ తయారుచేయడం, ప్రగతి పత్రాల తయారీ అన్ని విషయాలలోను ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఉండాలి.

**పర్యవేక్షణ :** ప్రతీ పిల్లవాడి పనిని పరిశీలించాలి. పర్యవేక్షణ చేయాలి. హాజరు, తరగతి గదిలో విద్యార్థి ప్రవర్తన, విద్యార్థి ప్రగతి, ఇంటిపని ప్రయోగశాల వినియోగం వీటన్నింటిని ఉపాధ్యాయుడు పర్యవేక్షణ చేయాలి.

ఈ పై విధులను సక్రంగా నిర్వహించాలంటే ఉపాధ్యాయుడికి ఆ వృత్తి పట్ల ప్రేమ, గౌరవం, ఇష్టం ఉండాలి. అంతేకాకుండా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయుడిగా నిలబడడానికి కొన్ని అపూర్వమైన లక్షణాలు కలిగి ఉండాలి.

### ఉత్తమ ఉపాధ్యాయుడు - మంచి లక్షణాలు

- **వృత్తి పట్ల ప్రేమ :** వృత్తిని దైవంగా భావించినపుడు మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాణించగల్గుతాడు.
- **గుణం - మూర్తిమత్వం :** మంచి గుణం, మంచి మూర్తిమత్వం కలిగిఉండాలి. ఈ లక్షణాలు తనలో ఉన్నపుడే విద్యార్థుల్లో ఆ లక్షణాలను పెంపొందినగలుగుతారు. విద్యార్థులు ఉపాధ్యాయుడ్ని చాలా విషయాల్లో అనుకరించడం జరుగుతంది. గర్వం,కోపం, బద్ధకం, ఈర్ష్య, అసహ్యం వంటి గుణాలు ఉపాధ్యాయుడికి ఉండకూడదు అని మాంటిస్సోరి వివరిస్తుంటారు. ఉపాధ్యాయుడు వైద్యుడు గాను మరియు శాస్త్రవేత్తగాను కూడా ప్రవర్తించవలసి ఉంటుంది. చక్కని సహనం, కల్మషం లేకుండా నిజాయితీగా ఉండడం వంటి లక్షణాలు కలిగిఉండాలి. ఉపాధ్యాయుడి వేషధారణ, మంచి కంఠస్వరం, గుణం మరియు హావభావ ప్రకటన అన్ని అతని మూర్తిమత్వాన్ని వ్యక్తీకరిస్తాయి.
- **సహ సంబంధాలు :** సహ ఉపాధ్యాయులతోను, విద్యార్థులతోను, ప్రధానాపాధ్యాయులతోను, విద్యార్థుల తల్లిదండ్రులతోను సహ సంబంధాలు కలిగిఉండాలి.
- **జ్ఞాన పిపాసి అయివుండాలి :** నిత్య విద్యార్థి ఉపాధ్యాయుడు అను నిత్యం తన వృత్తినైపుణ్యాలను పెంపొందించుకోవాలి. విద్యార్థికి అవసరమైన అన్ని విషయాల పట్ల ఉపాధ్యాయుడికి ఆతృత ఉండాలి. కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపాలి.
- **విద్యార్థుల్ని ప్రేమించగలిగాలి :** పిల్లల్ని ప్రేమిస్తే, పిల్లలు మనల్ని ప్రేమిస్తారు. పిల్లల్ని ప్రేమించలేనివారు ఉపాధ్యాయ వృత్తికే అనర్హులు. పిల్లల సాన్నిహిత్యాన్ని ఆస్వాదించేవాడే నిజమైన ఉపాధ్యాయుడు.
- **నిజాయితీ కలిగి ఉండాలి :** నిజాయితీగా తన వృత్తిని నిర్వహించాలి. మోసం చేయడం, విద్యార్థుల్ని దూషించడం, దండించడం, తరగతి గదిలో తను చేయవలసిన పనులు చేయకపోవడం ఇవన్నీ నిజాయితీని అతిక్రమించినట్లే.
- **మానసిక శాస్త్రం మీద అవగాహన ఉండాలి :** పాఠ్యాంశాల మీద ప్రేరణ కలిగించడం, విద్యార్థుల ఒత్తిళ్ళను తగ్గించడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, విద్యార్థుల మానసికస్థాయి సాధ్యమవుతుంది (లేక) సులభతరం అవుతుంది.
- **బహుమతి :** ఒకే అరలో ఉన్న రెండు కత్తులు లాంటివి దండన, బహుమతి. ఉపాధ్యాయుడు సందర్భానుసారంగా విద్యార్థులను ప్రోత్సాహించాలి. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని బహుమతులతో ప్రోత్సహించాలి. సాధించలేని విద్యార్థికి కౌన్సిలింగ్ ద్వారా ప్రగతిని సాధించే దిశగా సూచనలిచ్చే నడిపించాలి.
- **హాస్య చతురత కలిగి ఉండాలి :** నవ్వుతూ ఉండాలి. నవ్విస్తూ ఉండాలి. నవ్వులపాలు కాకూడదు.
- **సమయపాలన కలిగి ఉండాలి :** సమయానికి పాఠశాలలో ఉండగలగాలి. విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి. కేటాయించిన సమయంలోనే పాఠ్యాంశాన్ని పూర్తిచేయగలిగి ఉండాలి.
- **మంచి కంఠసర్వం కలిగి ఉండాలి :** విద్యార్థులను మంచి కంఠ స్వరంతో ఆకట్టుకోగలగాలి. క్రమశిక్షణతో ఉండగలిగేలా చేయాలి.

- **మంచి ఉత్సాహం ఉండాలి :** ఉపాధ్యాయుడు తన పనిపట్ల చురుకుగా ఉండాలి. కష్టాలను ఓర్చుకోగలగాలి. ఉత్సాహంగా ఉండాలి.

- **సహ పాఠ్య ప్రణాళికల మీద అభిరుచి ఉండాలి :** ఒత్తిడిని తగ్గించే ఆటలు, పాటలు వంటి సహ పాఠ్య అంశాల మీద ఉత్సుకత, ఇష్టం ఉండాలి. పాఠ్యాంశాలతో పాటు, సహ పాఠ్య అంశాలను కూడా విద్యార్థులకు అలవాటు చేయాలి.

- **విద్యార్థులందరి పట్ల సమాన వైకరి కలిగి ఉండాలి :** విద్యార్థులందరినీ సమానంగా చూడాలి. కులాభిమానం గాని, మతాభిమానం గాని ఉండకూడదు. అన్నిస్థాయిల విద్యార్థులర్నీ సమానంగా పరిగణించాలి.

- **పిల్లల అభిప్రాయాలను గౌరవించాలి :** పిల్లలు వ్యక్తపరిచే అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలి. మంచి అభిప్రాయాన్ని వ్యక్తీకరించిన విద్యార్థిని తరగతిలో మెచ్చుకుంటూ, మిగతా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందింపజేయాలి.

- **పిల్లల ఇంటిపనిని తనిఖి చేయాలి :** ఇంటిపనిని (హోంవర్క్) తనిఖీ చేయాలి. తప్పులను వివరించాలి. మరోసారి తప్పు చేయకుండా విద్యార్థి తగు జాగ్రత్తలో ఉండేవిధంగా సూచనలివ్వాలి.

- **గ్రంథాలయాల వినియోగాన్ని అలవాటు చేయాలి :** పుస్తక పఠనం చేసేలా విద్యార్థిని ప్రోత్సాహించాలి. పాఠ్యాంశాలకు సంబంధించిన, శాస్త్రవేత్తలకు సంబంధించిన పుస్తకాలు విద్యార్థులు చదివేలా గ్రంథాలయాన్ని అందుబాటులో ఉంచాలి.

- **దినవారీ ప్రణాళిక తయారుచేసుకోవాలి :** డైరీ వ్రాసుకోవాలి. దాని ప్రకారం బోధించాలి. ప్రణాళిక ప్రకారం బోధన జరిగేలా చూసుకోవాలి.

- **బోధనోపకరణాలను ఉపయోగించాలి :** బోధనోపకరణాల ద్వారా విద్యాబోధన జరగలి. బోధనోపకరణాలు ఉపాధ్యాయునికి బోధనను సులభం చేస్తాయి. విద్యార్థి తేలికగా అర్థం చేసుకోగలడం. జ్ఞాపకం ఉంచుకోగలడు కూడా.

- **పరస్పర సంభాషణలను ప్రోత్సహించాలి :** పాఠ్యాంశాన్ని పూర్తిగా వివరించకుండా విద్యార్థులకే మిగిలిన భాగాన్ని వదిలి, వారిలో చర్చల ద్వారా జ్ఞాన సముపార్జనను ప్రోత్సహించాలి.

- **కొత్త పద్ధతుల కోసం పర్యవేక్షించాలి :** కొత్త పద్ధతుల కోసం నిరంతరం అన్వేషణ చేయాలి. ప్రతి విద్యార్థికి విద్యని అందించాలి. ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క పద్ధతి ఉపయోగించవలసివుంటుంది. అందుకోసం నూతన పద్ధతుల అవసరం ఉపాధ్యాయుడికిఉంది.

- **పాఠ్య విషయాలలో మంచి పట్టు సాధించాలి :** ఉపాధ్యాయుడికి తన పాఠ్య విషయంలో మంచి అవగాహన ఉండాలి. విషయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంలో కృషిచేయాలి.

- **విహార యాత్రలను ప్రోత్సహించాలి :** విద్యార్థులకి మానసిక ఆనందం కలిగించడం ఉపాధ్యాయుల బాధ్యత. అందుకే విహార యాత్రలను ప్రోత్సహించాలి.

- **పరిశోధనా దృక్పథం కలిగి ఉండాలి :** ప్రతీ ఉపాధ్యాయుడు కొత్త పద్ధతుల కోసం అన్వేషణ చేయవలసిందే.

- ప్రాంతీయ వస్తువులను వినియోగించాలి ప్రాంతీయంగా దొరికే సంపదను వినియోగించుకోవాలి. తక్కువ ఖర్చుతో దొరికే వస్తువులను బోధనోపకరణాలుగా తయారుచేసుకోవాలి.

- **తరగతి గదిని కృత్యాధార కేంద్రంగా తయారుచేసుకోవాలి:** తరగతి గది చక్కగా బోధనోపకరణాలతో అలంకరించబడి ఉండాలి బోధనోపకరణాలతో ఉన్న తరగతి గది విద్యార్థుల్లో మంచి ప్రేరణ కలిగిస్తుంది. ఉపాధ్యాయుడు లేని సమయంలో కూడా విద్యార్థులు బోధనోపకరణాల ద్వారా విద్యని అభ్యసించగలుగుతారు.

- ఉపాధ్యాయుడు బోధకుడిగా కంటే సహాయకుడిగా ఉండాలి. బోధకుడిగా పాఠ్యాశాన్ని వివరించడం కాకుండా, విద్యార్థి తనంతట తను నేర్చుకోవడంలో సహాయకారిగా ఉండాలి. వివిధ ప్రశ్నలు విద్యార్తిని అడగడం ద్వారా విద్యార్థి పాఠ్యాంశాన్ని అర్థం చేసుకొనేలా ప్రోత్సహించాలి.

- **ప్రజాస్వామ్య వైఖరి కలిగి ఉండాలి :** అపుడే విద్యార్థులు స్వేచ్ఛగా పక్షపాత వైఖరి లేకుండా సమానత్వ లక్షణాలను ఉపాధ్యాయుని ద్వారా గ్రహించగలుగుతారు.

- **రాజకీయాలకు దూరంగా ఉండాలి :** ఏ ఒక్క రాజకీయ పార్టీని సమర్థించకూడదు. తటస్థ వైఖరిని అవలంబించాలి. సాధ్యమైనంత వరకు రాజకీయాలకు దూరంగా వుంటూ పాఠశాల విషయాలలో నిమగ్నమై ఉండాలి.

- **ప్రతీ విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి :** ప్రతీ విద్యార్థికి వారి వారి వ్యక్తిత్వం ఉంటుంది. వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయకూడదు. ''విద్య అంటేనే విద్యార్థిని గౌరవించడం'' అనే ఎమర్‌సన్ అభిప్రాయానికి విలువనివ్వడం మనలోని ఆదర్శవంతమైన వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం అనడంలో అతిశయోక్తి లేదు.

విద్య అనే ప్రదర్శనలో విద్యార్థే అధినాయకుడు. ఉపాధ్యాయుడు మార్గదర్శకుడు, నిర్వాహకుడు మాత్రమే. అరబిందో మాటల్లో చెప్పాలంటే ఉపాధ్యాయుడు బోధకుడిగా ఉండకూడదు. సహాయకుడిగా మాత్రమే ఉండాలి. ఉపాధ్యాయుడు జ్ఞానాన్ని అందించకూడదు. విద్యార్థిలోని జ్ఞానాన్ని బయటకు తీయాలి. జ్ఞానాన్ని సంపాదించే మార్గాన్ని మాత్రమే చూపాలి.

ఈ లక్షణాలన్నింటిని ఉపాధ్యాయుడు పొందగలిగితే మంచి విద్యని విద్యార్థులకు అందించగలడు. తద్వారా మంచి సమాజాన్ని సృష్టించగలడు. ■

# ఆరోగ్య సంరక్షణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర

**దేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో భవిష్యత్‌లో స్వచ్ఛంద సంస్థలు (ఎన్.జి.ఓ.లు) కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రజా జీవితంలో ఇతర రంగాల విషయంలో ఎలా ఉన్నా, ఆరోగ్యం సంరక్షణలో మాత్రం వీటి ప్రమేయం కాదనలేనిది. ప్రభుత్వరంగ వైద్య విస్తరణలో అసౌకర్యాలు తలెత్తినప్పటికీ, ఎన్.జి.ఓ.లు మాత్రం కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ప్రజా ఆరోగ్య సంరక్షణ నిర్వహణ గత కొన్నేళ్ళుగా సంతృప్తికరంగా లేదని అంటున్నారు. ప్రణాళికా సంఘం 12వ పంచవర్ష ప్రణాళికకు రూపొందించిన ఆర్థిక సంఘం ముసాయిదా పత్రం ఈ విషయాన్ని అంగీకరించింది.**

దేశంలోని వైద్యరంగానికి అయ్యే మొత్తం వ్యయంలో స్థూలదేశీయ ఉత్పత్తి నుంచి కేవలం 5 శాతం ఖర్చు చేస్తున్నట్లు, ఈ అసమానతల కారణంగా ప్రజలు ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయించవలసి వస్తోందని ఆ ముసాయిదా స్పష్టం చేసింది. ప్రభుత్వ రంగ ఆస్పత్రులు ఆర్థిక సంక్షోభాన్ని, తీవ్రమైన అసమానతలతో సతమతమవుతూ ఆరోగ్య సంరక్షణకు ప్రాథమిక సౌకర్యాలు కూడా సమకూర్చలేకపోతున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రుల వల్ల అనేక తేడాలు ఉన్నాయి. అక్కడ ఒక వంక అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలతో వైద్య సిబ్బంది సేవలు అందిస్తుండగా, అవే సేవలకు ఇతర దేశాల్లో ఖర్చు తరహాలో పోటీ పడుతున్నాయి. దీంతో దేశంలోని అత్యధిక శాతం ప్రజలు ఆ సేవలకు దూరంగా ఉంటున్నారు మరోవంక, క్రమబద్ధీకరించని ప్రైవేట్ ఆస్పత్రులు సేవలు అందచేస్తున్నాయి కానీ నాసిరకం పరికరాలు, అర్హతలేని వైద్యులు తారసపడుతున్నారు.

దేశంలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లలో వ్యాపార ధోరణి పెరిగిపోయిందని, లోపభూయిష్టమైన చికిత్స విధానంతో సమస్యలు వెల్లువెత్తుతున్నాయని ఈ రంగానికి సంబంధించిన పరిశోధకులు ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూనే ఉన్నారు. ఉన్నత వైద్య విద్య ఖర్చుతో కూడుకున్నది కావడం, చదువు అనంతరం ప్రభుత్వ - కార్పొరేట్ ఆస్పత్రుల ఉద్యోగాల పారితోషికాల్లో ఉన్న అంతరంతో యువ వైద్య



పట్టభద్రులు గ్రామీణ ప్రాంతాల్లో ఆకర్షణీయమైన రాబడికి ఆశపడుతున్నారు. చదువుకు పెట్టిన పెట్టుబడులను తిరిగి రాబట్టుకునేందుకు, ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య పరికరాలు ఏర్పాటు కోసం నిర్బంధంగా ఆర్జించవలసిన పరిస్థితి నెలకొంటోంది.

ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో ఆరోగ్య సంరక్షణలో చోటు చేసుకుంటున్న ఇలాంటి నిర్లిప్తత నేపథ్యంలో ప్రత్యామ్నాయం అనివార్యమవుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూ, నిధులలేమితో వైద్య సౌకర్యాలు కల్పించలేక సతమతమవుతుండగా, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వ్యాపార దృక్పథం పెరగడంతో స్వచ్ఛంద సంస్థల (ఎన్.జి.ఓ.ల)ను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. భారత్‌లో స్వచ్ఛంద సంస్థల ఆరోగ్య కార్యక్రమాలు కొన్ని విభాగాలుగా విడిపోయాయి. సామాజిక ఆరోగ్య పథకం, సమగ్ర ఆరోగ్య అభివృద్ధి పతకం, ప్రత్యేక ప్రజా సమూహాల ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలు, రోటరీ - లయన్స్ క్లబ్‌లు, చాంబర్ ఆఫ్ కామర్స్ లాంటి సంస్థలు, ప్రచార దళాలు, ఆరోగ్య పథకం, సమగ్ర ఆరోగ్య అభివృద్ధి పథకం, ప్రత్యేక ప్రజా సమూహాల ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ స్వచ్ఛంద, రోటరీ - లయన్స్ క్లబ్‌లు, చాంబర్ ఆఫ్ కామర్స్ లాంటి సంస్థలు, ప్రచార దళాలు, ఆరోగ్య రంగ పరిశోధకులు, కార్యకర్తలు వైద్య సేవలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ స్వచ్ఛంద విభాగాలు కుటుంబ సంక్షేమం, కుటుంబ నియంత్రణ, శిశు అభివృద్ధి పథకం, ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్నాయి.

దేశ వ్యాప్తంగా 7000లకు పైగా స్వచ్ఛంద సంస్థలు పైన పేర్కొన్న విభాగాల్లో సేవలు అందిస్తున్నట్లు అందుబాటులో ఉన్న గణాంకాలను

బట్టి తెలుస్తోంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలు అగ్రగామిగా ఉండి, నిజమైన అభివృద్ధికి 'ఆదర్శం'గా నిలుస్తున్నాయి. గ్రామీణ ప్రాతిపదికగా ఆరోగ్య కార్యకర్తల తయారీ, విద్యాసంబంధ సామాగ్రిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడంతో పాటు ప్రభుత్వపరంగా సాగుతున్న ఆరోగ్య సేవల్లో చోటుచేసుకునే అంతరాలను భర్తీ చేయడంలో ఇవి సఫలీకృతమయ్యాయి.



ఆరోగ్య రంగంలో స్వచ్ఛంద సంస్థల కీలక భూమికను ప్రభుత్వం 1960వ దశకం మధ్య నుంచే గుర్తించింది. ఆరోగ్య సంరక్షణకు సంబంధించి అన్ని దశల్లో వీటి ప్రాధాన్యతపై రూపొందిన పత్రాల్లో అధికభాగం యోజనాభవన్‌లోనే రూపుదిద్దుకున్నాయి. ప్రత్యేకించి అణగారిన ప్రజలు, సుదూర ప్రాంతవాసులు, కొండప్రదేశాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణ విషయంలో ఎన్.జి.ఓ.లు గణనీయ పాత్ర పోషిస్తున్నాయి. అయితే, రాష్ట్ర జాబితాలో ఉన్న వైద్యశాఖ కేంద్ర ప్రభుత్వం అజమాయిషీలో పనిచేయవలసి రావడం శోచనీయం. వివిధ రాజకీయ పక్షాలు, ప్రాంతీయ, రాష్ట్రస్థాయి పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం తగినంత నిధుల వాటా ఇవ్వడం లేదనే వాదన కూడా ఉంది. ఫలితంగా, ఆరోగ్య సంరక్షణలో దేశవ్యాప్తంగా ఎన్.జి.ఓ.లు బలహీనపడుతున్నాయి.

ఆరోగ్య సంబంధిత ప్రణాళికలలో ఎన్.జి.ఓ.లు తగినంతగా పాల్గొనకపోవడం మరో సమస్యగా మారింది. స్థిరమైన ప్రభుత్వాలు ఆయా కార్యక్రమాలు అమలులో చివరి దశలో ఎన్.జి.ఓ.లకు అవకాశం కల్పించడంతో వాటికి ఆయా అంశాల పట్ల సరైన అవగాహన ఉండడం లేదు. కార్యక్రమాలకు సంబంధించి భవిష్యత్ విషయాలను అంచనా వేయలేకపోతున్నాయి. అంతేకాక, కిందిస్థాయి / ప్రాథమిక అవసరాలకు, ప్రభుత్వ ఎజెండాకు మధ్య అంతరం ఉంటోంది. అణగారిన వర్గాలకు లక్ష్యంగా ఉద్దేశించిన కార్యక్రమాలకు ఎలాంటి ప్యాకేజీలను ప్రకటించకపోవడం, స్థానిక అవసరాల మేరకు ప్రభుత్వం వ్యవహరించకపోవడం, స్థానిక అవసరాల మేరకు ప్రభుత్వం వ్యవహరించకపోవడంతో సంక్రమిత వ్యాధుల, పునరుత్పత్తి వ్యాధుల నివారణలో ఎన్.జి.ఓ.లు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.

ఆరోగ్య సేవా రంగానికి సంబంధించి అందుబాటులో ఉన్న స్వచ్ఛంద సంస్థల వివరాలను బట్టి - అవి భావజాల, సిద్ధాంత ప్రాతిపదికగా రెండుగా విడిపోయి సేవలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. సంప్రదాయ, ఆధునిక వైద్య విధానాల పేరుతో విదేశీ, స్వదేశీ నిధులతో నడిచే సంస్థలుగా పేరుబడి, వేరుపడ్డాయి. ఉదాహరణకు, సంప్రదాయ విధానంతో మూలికలతో ఔషధాలు తయారుచేస్తున్న కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ (కె.ఎస్.ఎస్.పి) అలాంటి స్వచ్ఛంద సంస్థల్లో ఒకటి. ఆరోగ్య పరిరక్షణ పౌరుల ప్రాథమిక హక్కు అని, సంప్రదాయ ఔషధాలు అందుకు ఎంతో దోహదపడతాయని, ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యానికి అవి హితం కలిగిస్తాయని ఆ సంస్థ అత్యంత విశ్వాసంగా, దృఢంగా ప్రకటించింది. బహుళ జాతి సంస్థలు ఉత్పత్తి చేస్తున్న ఔషధాల పట్ల ప్రజలను అప్రమత్తులను చేసేలా ప్రకటనచేస్తూ, సంప్రదాయ ఔషధ విజ్ఞాన సంపదనే ఆయా సంస్థలు ఇలా రకరకాలుగా మార్పుచేసి మందులు తయారు చేస్తున్నాయని హెచ్చరించింది.

భారత స్వచ్ఛంద ఆరోగ్య సంఘం (వాలంటరీ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా - (వి.హెచ్.ఎ.ఐ) స్వచ్ఛంద ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆవిర్భావం మరో ప్రత్యేక అంశం, ఢిల్లీ కేంద్రంగా విస్తృత యంత్రాంగం కలిగి దేశవ్యాప్తంగా 4000కు పైగా ఎన్.జి.ఓ.లతో ఈ సంస్థ ప్రపంచ వైద్యరంగంలోని పెద్ద ఎన్.జి.ఓ.ల సంఘాల్లో ఒకటిగా నిలిచింది. 24 రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహించే స్వచ్ఛంద ఆరోగ్య సంఘాలతో కూడిన ఈ సమాఖ్య 1970లో ఆవిర్భవించిన నాటి నుంచి ప్రజారోగ్యం కోసం విశేషంగా పాటుపడుతోంది. సామాజిక ఆరోగ్య వ్యవస్థ ద్వారా ఆధునిక పద్ధతిలో ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకుంటూ, చికిత్స వ్యయానికి, దాని ఫలితాలకు మధ్య సమతుల్యత పాటిస్తూ, దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఈ విధానం, దీని సాంకేతిక, వృత్తిగత పరిజ్ఞానంతో ప్రభుత్వానికి విశ్వాసం, నమ్మకం బలపడిందని వి.హెచ్.ఎ.ఐ. సీనియర్ ఉద్యోగి ఒకరు వ్యాఖ్యానించారు. ప్రత్యుత్పత్తి, బాలల ఆరోగ్య సంరక్షణ హెచ్.ఐ.వి. ఆర్థిక పరంగా, ఇతర అంశాల్లో ప్రభుత్వ అజమాయిషీలో పనిచేస్తుంది.

ప్రభుత్వంతో వి.హెచ్.ఎ.ఐ.కు సాన్నిహిత్యం ఉన్నప్పటికీ అనేక ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళడంలో వెనుకాడలేదు.

జాతీయ ఆరోగ్య పరిస్థితులపై ఐదేళ్లకు ఒకసారి సమర్పించే నివేదిక సమర్పణ ఆరంభం నుంచి ఇదే వైఖరి అవలంబిస్తోంది. దేశంలోని ఆరోగ్యస్థితిపై వి.హెచ్.ఎ.ఐ. నియమించిన స్వతంత్ర కమీషన్ సమర్పించిన విధానపత్రంలో వైద్య, ఆరోగ్యానికి సంబంధించిన అన్ని అంశాలు ఉన్నాయి. పొగాకు, ఔషధ విధానం శిశువుల ఆహారం లాంటి అంశాలపై వి.హెచ్.ఎ.ఐ. క్రమానుగత



పరిశోధన నిర్వహించి, ప్రజలను చైతన్యపరచి, మాధ్యమాల సహకారం పొందుతూ, న్యాయ నిపుణుల సలహాల మేరకు అధ్యయనం చేసి లోపాలపై ప్రభుత్వంతోనే ఆందోళనకు దిగింది. ఒక స్వచ్ఛంద సంస్థ అలా ప్రతిఘటించినా ప్రభుత్వం సంయమనంతో వ్యవహరించిందని, అది దాని పరిపక్వతకు నిదర్శనమని వి.హెచ్.ఎ.ఐ. అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు.

ఆరోగ్య రంగంలోని కీలక అంశాల్లో స్వచ్ఛంద సంస్థల సేవలకు అవకాశం కల్పించాలని వి.హెచ్.ఎ.ఐ. ప్రభుత్వానికి ప్రతిపాదించడం ఆనందదాయక విషయం. ఆరోగ్య సేవల శాఖ డైరెక్టర్ జనరల్, ఆరోగ్యశాఖ కార్యదర్శి, స్వచ్ఛంద సంస్థలకు చెందిన ముగ్గురు ప్రతినిధులు, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధితో కూడిన జాతీయ సమన్వయ కమిటీ ఆరోగ్యరంగంలో స్వచ్ఛంద సంస్థల పనితీరును పర్యవేక్షిస్తాయి. నియమితకాలికంగా ఈ కమిటీ సమావేశమై - ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణ, ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తుంది. జాతీయ ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తుంది. జాతీయ ఆరోగ్య విధానం, అన్ని స్థాయిల్లో కార్యాచరణ ప్రణాళికల తయారీలో ప్రభుత్వానికి, స్వచ్ఛంద సంస్థలకు మధ్య సహకారాన్ని పెంపొందించి, జిల్లా, సమితి స్థాయిల్లో నవీకరణ ఆరోగ్య సేవలు, శిక్షణ ప్రత్యేక ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహణ తదితర స్వచ్ఛంద సంస్థలు పాలుపంచుకునేలా ఈ కమిటీ వ్యవహరిస్తుంది.

మనిషి సగటు జీవిత కాలపరిమితి పెరుగుదల, ఆదాయం వృద్ధి, ఆరోగ్య భీమా పథకాలు అందుబాటు, వ్యాధులను తట్టుకునేలా జీవనశైలి పెరిగినప్పటికీ ఈ దశాబ్దంలో దేశ ఆరోగ్యరంగం గణనీయంగా వృద్ధి చెందినట్లు చెప్పలేం. ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు 20 శాతం వార్షిక వృద్ధిరేటుతో రూ. 54,000 కోట్ల వ్యాపారం చేస్తున్నట్లు భారత పెట్టుబడిదారుల సంస్థతెలిపింది. అందులో వైద్య పరికరాలకు పెట్టుబడి వాటా 15 శాతం వార్షిక వృద్ధితో రూ. 9000 కోట్లు కాగా, క్లినికల్ లాబ్ డయాగ్నోస్టిక్‌ల వ్యాపారం 30 శాతం వృద్ధితో రూ. 4500 కోట్ల లావాదేవీలు జరుగుతోందని, అలాగే శిక్షణ, విద్య, సౌందర్య పోషణ, రోగ నిర్ధారిత సేవల కింద 30 శాతం వృద్ధితో రూ. 4500 కోట్ల వ్యాపారం, బరువు తరుగుదల, రిటైల్ ఫార్మశీ ద్వారా రూ. 900 కోట్ల వ్యాపారం సాగుతుందని అంచనా.

పైన పేర్కొన్న వ్యాపార సామర్థ్యాన్ని బట్టి దేశంలోని ఆరోగ్య పరిశ్రమ వచ్చే సంవత్సరాల్లో మరింత ఉన్నతి సాధించగలదనిపిస్తోంది. కానీ, వాస్తవానికి దేశంలోని అధిక ప్రాంతాల ప్రజలు ప్రాథమిక వైద్య సదుపాయానికి దూరంగా ఉన్నారు. అలాంటి సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థల పాత్ర, వాటి బాధ్యత కీలకమైనవి. వైద్య రంగంలో ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల తరువాత మూడవ మూలస్తంభంగా ఉన్న ఎన్.జి.ఓ.లు తగిన విధానం రూపొందించుకుని మరిన్ని సేవలు అందించేలా ప్రోత్సహించవలసిన తరుణం ఇది. చిరకాలంగా ఉన్న ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకుంటే దేశంలో అనారోగ్య పరిస్థితులు చక్కబడి, మరణాల రేటు తగ్గి, 'హార్థిక, ఆర్థిక భారత్' ఆవిష్కృమవుతుంది. ■



# గ్రామీణ నిరుపేదల జీవితాల్లో ఆశాదీపం - సెర్ప్

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 సంవత్సరంలో సొసైటీ చట్టం క్రింద గ్రామీణ నిరుపేదల జీవితాల్లో కాంతిరేఖలు నింపేందుకు, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన శక్తివంతంగా అమలు చేసేందుకు అనువుగా 'గ్రామీణాభివృద్ధి దారిద్ర్య నిర్మూలన సంఘం'ను (SERP) ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థగా ఏర్పాటు చేయడం జరిగింది.**

**ఈ సంఘం ప్రపంచ బ్యాంకు ఇచ్చిన 260 మిలియన్ల డాలర్ల ఆర్థిక సహాయంతో స్థాపించబడినది. ఈ సంస్థ ఉద్దేశ్యం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించి, వారి జీవితాలలో చిరుదివ్వెలు వెలిగించటం, తద్వారా సామాజికాభివృద్ధి వేగవంతమయ్యే విధంగా కార్యక్రమాలను చేపట్టడం, పథకాలను అమలు చేయడం.**

సెర్ప్ యొక్క మరొక ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే, గ్రామీణ నిరుపేదలే లబ్ధి దారులుగా, యజమానులుగా బాధ్యతలను చేపట్టి, వారి జీవితాల్లోని దారిద్ర్యాన్ని నిర్మూలించి, అన్ని కోణాలలో అభివృద్ధి చెందేందుకు అవసరమైన స్వయం సహాయక స్ఫూర్తిని వారిలో నింపటం ద్వారా అభివృద్ధిని సాధించేలా గ్రామీణ ప్రజలను తీర్చిదిద్దటం.



సెర్ప్ సంస్థతో అనుసంధానించబడిన ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రాథమిక విధి ఏమంటే రాష్ట్రంలోని సుమారు 30 లక్షల గ్రామీణ నిరుపేదల జీవనోపాధిని, జీవన ప్రమాణాలను పెంపొందించటానికి వీలుగా వారి నైపుణ్యాలను (Capacity Building) అభివృద్ధి చేయటం.

## 'సెర్ప్' ప్రాజెక్టులు

ప్రారంభంలో గ్రామీణ నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశ్యంతో అదే ఆశయాన్ని ప్రతిబింబింపజేసేలా, సెర్ప్ సంస్థ భారీగా దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ అంతటా కొనసాగించేలా 'వెలుగు' అనే ప్రాజెక్టు పేరుతో 2 సమగ్రమైన పథకాలను ప్రవేశపెట్టింది.

*1. ప్రాజెక్టు మొదటి దశలో అంటే జూన్ 2000 నుంచి డిశంబర్ 2005 వరకు 'ఆంధ్రప్రదేశ్‌లోని 6 జిల్లాలలో దారిద్ర్య నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టే పథకం'.*

- ఈ పథకం క్రింద 6 జిల్లాలు, అంటే అనంతపురం, చిత్తూరు, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, విజయనగరం, శ్రీకాకుళంలోని 316 మండలాలను ఎంపిక చేయటం జరిగింది.
- ఈ పథకం క్రింద ఎంపిక కాబడిన 316 మండలాలలోని 9,30,000 గ్రామీణ పేద కుటుంబాలను ఈ 5 సంవత్సరాల కాలంలో అభివృద్ధి పరచటానికి గాను రూ. 654 కోట్ల నిధులు కేటాయించారు.

*2. ప్రాజెక్టు రెండవ దశలో అనగా ఏప్రిల్ 2003 నుంచి సెప్టెంబర్ 2008 వరకు 'ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ దారిద్ర్య తగ్గింపు పథకం'.*

- ఈ ప్రాజెక్టులో మిగిలిన 16 జిల్లాలలోని 548 మండలాలను ఎంపిక

చేయటం జరిగింది.

★ ఈ ప్రాజెక్టు క్రింద 20,00,000 గ్రామీణ పేద కుటుంబాలను ప్రాజెక్టు 5 సంవత్సరాల కాలంలో అభివృద్ధి చేసేందుకు రూ. 1486 కోట్ల నిధులు కేటాయించారు.

ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 22 జిల్లాల్లో అనేకమైన దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలను చేపట్టి తద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం జరిగింది. అంతేకాకుండా గ్రామీణ మహిళల నైపుణ్యాలను అభివృద్ధి చేయటం ద్వారా, వారు పాల్గొంటున్నటువంటి స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధిని పెంపొందింపజేసుకునేలా, తద్వారా వారి ఆదాయాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అనువైన వ్యూహాలను అనుసరిస్తూ, కమ్యూనిటీ ఆధారిత సంస్థలను (Community Based Organizations - CBOs) పటిష్ఠం చేయడంలో 'సెర్ప్' విజయం సాధించింది.

2005 సంవత్సరం జనవరి నుండి పై రెండు ప్రాజెక్టులను సమీకృత పరచి 'ఇందిరాక్రాంతి పథం' (ఐకెపి)గా పిలవటం జరిగింది. తరువాత జి.వో. యమ్.ఎస్. నెం. 15, తేది: 25.01.2005 ద్వారా 'గ్రామీణ ప్రాంతాల మహిళా శిశు అభివృద్ధి పథకం' (డ్వాక్రా)ను కూడా ఇందిరాక్రాంతి పథంలో విలీనం చేయడం జరిగింది.

జాతి, మతం, కులాలతో సంబంధం లేకుండా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నటువంటి అతి నిరుపేదల నుండి మొదలుకొని అన్నివర్గాల వారు ఈ పథకం క్రింద లబ్ధిదారులే.

భారత ప్రభుత్వం జారీ చేసినటువంటి మార్గదర్శకాల (The Identification of families below poverty line for the Tenth five year plan [2002 - 2007]) ఆధారంగా, ప్రాజెక్టులో భాగమైన గ్రామాలలో గ్రామసభల ద్వారా 'భాగస్వామ్య అవసరాల గుర్తింపు' (Participatory Need Identification) పద్ధతిని అనుసరించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.

సెర్ప్ పథకాలు, కార్యక్రమాలను గనుక మనం స్థూలంగా పరిశీలించినట్లయితే 5 భాగాలుగా విభజించవచ్చును.

## I. దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు

a) శక్తి, సామర్థ్యాల నిర్మాణం (Institution Building):

కమ్యూనిటీ ఆధారిత సంఘాల (CBOs)ను స్థాపించి తద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామసంఘాలు, మహిళా సమాఖ్యలను బలోపేతం చేయటం.

**b) సూక్ష్మరుణాలు (Micro Finance) :**

స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదాయం లభించే విధంగా ఉపాధి పొందటానికి రుణాలు అందించటం.

**c) కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (Community Investment Fund):**

ఉపాధి కల్పన, ఆస్తుల కల్పన, ఇతర ఆర్థికాభివృద్ధి సంబంధిత చర్యలు చేపట్టడానికి అవసరమైన నిధిని కమ్యూనిటీ ఆధారిత సంఘాలకు అందించడం.

**d) ఈ దిగువ విధానాల ద్వారా గ్రామీణ పేదలకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం.**

★ గ్రామీణ ప్రజలు తమ వ్యవసాయాధారిత ఉత్పత్తులను సామూహికంగా క్రయ విక్రయాలు జరపటం ద్వారా మంచి లాభాలను పొందేందుకు, నేరుగా మార్కెటింగ్ చేసే విధంగా వారికి సహాయం అందించటం. (Marketing Assistance)

★ పాలకేంద్రాల స్థాపన (Setting up Diaries)

★ పొలాలు లేని పేదవారికి స్థలాలు కల్పించడం, పొలాలను సాగులోనికి తీసుకురావటం ద్వారా, ఎటువంటి తగాదాలు లేకుండా పొలాలను వినియోగించుకొనేలా యాజమాన్యాన్ని తయారు చేయడం.

★ వ్యాపార, పరిశ్రమలు, సేవారంగాలలోని సంస్థలతో భాగస్వామ్యం ద్వారా వృత్తి, జీవన సంబంధిత శక్తి సామర్థ్యాలపై శిక్షణనివ్వటం ద్వారా గ్రామీణ యువత ఉపాధిని, ఉద్యోగ అవకాశాలను పెంపొందించటం.

★ గ్రామీణ యువతకు నిర్మాణ రంగంలోని నైపుణ్యాలపై ప్రత్యేకంగా శిక్షణనివ్వటం ద్వారా వారి ఉద్యోగితను, ఆదాయార్జన అవకాశాలను పెంపొందించటం (Construction Skills)

★ గ్రామీణ వనరుల సమతుల్యతను కాపాడేందుకు, ప్రజల జీవన విధానాలను కాపాడేందుకు వీలుగా వాతావరణానికి సహాయకారిగా వుండే చర్యలను చేపట్టడం.

e) గ్రామీణ వికలాంగుల జీవనోపాధి అవకాశాలను పెంపొందించటానికి, హక్కులను కాపాడటానికి ప్రత్యేక చర్యలను చేపట్టటం. ఇందుకుగాను గ్రామ, మండల స్థాయిలలో వికలాంగుల సంఘాలను ఏర్పాటు చేసి వాటి మనుగడకు ప్రోత్సాహమివ్వటం.

f) పేద ప్రజల ఆరోగ్య, పోషకాహార పరిస్థితులను సాధికారిక కమ్యూనిటీ ఆధారిత సంఘాల ద్వారా మెరుగుపరచడం.

g) జెండర్ అంశాలపై అవగాహన కల్పించటం, వ్యక్తిగత, కుటుంబ, సామాజిక అంశాలపై సామర్థ్యాలను పెంపొందించటం ద్వారా మహిళా సాధికారతను సాధించటం.

h) గ్రామీణ యువత తమ జీవనోపాధిని పెంచుకోవడానికి, సామాజిక అభివృద్ధిలో పాలుపంచుకొనే విధంగా వారిని సమీకరించి, గ్రూపులుగా ఏర్పాటు అయ్యేందుకు ప్రోత్సహించడం.

## II. భారత ప్రభుత్వ ఆర్థిక సహాయంతో చేపట్టిన పథకాలు

స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన (SGSY):

స్వయం సహాయక సంఘాల సభ్యులు రూ. 10,000ల నుండి రూ. 1,25,000ల వరకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని ఈ పథకం క్రింద అందించటం ద్వారా ఆదాయాన్ని కల్పించే కార్యక్రమాలను / ఆస్తులను కల్పించటం.

**SGSY ప్రత్యేక పథకం:**

పెద్ద స్థాయిలో ఉపాధి కల్పనకు, మార్కెట్ కార్యకలాపాలకు అనుగుణమైన ప్రాంతీయ సామర్థ్యాలు, కళలు, కనుమరుగవుతున్న కళలపై ఆధారపడినటువంటి ఆర్థిక కార్యకలాపాలను చేపట్టే

స్వయం సహాయక సంఘాలకు ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించటం.

- ★ భారత ప్రభుత్వం ప్రస్తుతం ఈ పథకాన్ని మరిన్ని మార్పులు, చేర్పులతో 'జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్' (National Rural Livelihood Mission - NRLM) గా పునర్వ్యవస్థీకరించటం జరిగింది.
- ★ 65 సంవత్సరాలు నిండి, దారిద్ర్య రేఖకు దిగువన వున్నటువంటి వ్యక్తులకు వృద్ధాప్య పింఛను రూ. 100/- లను, కుటుంబ యజమాని/పోషకుడు మరణించినట్లయితే రూ. 5000/-ల సహాయాన్ని జాతీయ సాంఘిక సహాయ కార్యక్రమం (National Social Assistance Programme) ద్వారా బాధిత కుటుంబాలకు అందించడం.
- ★ ప్రస్తుతం వృద్ధాప్య పింఛను మొత్తం రూ. 200లను అర్హులైన వారికి చెల్లిస్తున్నారు. అంతేకాకుండా నిస్సహాయులైన వికలాంగులకు రూ. 500/- లను, వితంతువులకు రూ. 200/- లను నెలకు పింఛనుగా చెల్లిస్తున్నారు.

## III. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో చేపట్టిన పథకాలు

### రాష్ట్ర రివాల్వింగ్ నిధి (State Revolving Fund):

బ్యాంకు లింకేజి పథకంలో రుణాలు పొంది సక్రమంగా తిరిగి చెల్లింపులు చేసినటువంటి స్వయం సహాయక సంఘాల సభ్యులకు సహాయమందించటానికి వారు పొందిన రుణం రూ. 25,000 లలో, రూ. 10,000 లను సబ్సిడీగా ఈ నిధి ద్వారా అందిస్తారు.

### స్వయం సహాయక సంఘాల (SHG) బ్యాంకు లింకేజి పథకం

అర్హత పొందినటువంటి స్వయం సహాయక సంఘాలకు ఈ పథకం ద్వారా రుణాలు అందజేస్తారు. ఈ స్కీంలో ఒక్కొక్క స్వయం సహాయక సంఘానికి ఆదాయాన్ని కల్పించే పనులు చేపట్టటానికి గాను రూ. 10,000 ల మేరకు రుణ సౌకర్యం కల్పిస్తారు.

### పావలావడ్డీ (బ్యాంకు రుణాలపై వడ్డీ సబ్సిడీ)

స్వయం సహాయక సంఘాలకు ఈ పథకం ద్వారా రుణాలపై వారు చెల్లించిన వడ్డీ, బ్యాంకు వడ్డీ రేట్లతో సంబంధం లేకుండా 3% కనుక మించినట్లయితే 3% మించి చెల్లించిన మొత్తం తిరిగి సబ్సిడీగా వారికి అందజేయబడుతుంది. 2004 జూలై 1వ తేదీ నాటికి వున్న, ఆ తర్వాత మంజూరు చేయబడిన అన్ని స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణాలకు ఇది వర్తిస్తుంది.

## IV. ఉమ్మడి కార్యక్రమాలు

### కమ్యూనికేషన్లు & డాక్యుమెంటేషన్

ఈ విభాగం ద్వారా కార్యక్రమాల వ్యాప్తి, వ్యూహరచన, సంబంధిత ప్రకటనలు సత్వరంగా జారీ అయ్యేటట్లు చేస్తూ, అన్ని స్థాయిలలోని లబ్ధిదారులకు లబ్ధికలిగేలా చేస్తారు. అంతేకాకుండా విజయాలు సాధించిన సంఘాల కథలు, అనుభవాలను డాక్యుమెంట్లు రూపంలో భద్రపరచటం వల్ల ముందు తరాల వారికి విజ్ఞాన గనిని అందించటం జరుగుతుంది. ఇవన్నీ ప్రజలు తమంతట తాము అభివృద్ధి చెందేందుకు, సంబంధిత కార్యక్రమాలలో పాలుపంచుకొనేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.



## V. మానిటరింగ్ & లెర్నింగ్

పథకం అమలు, నిర్వహణపై సలహాలు, సూచనలు అందజేయటానికి మానిటరింగ్, లెర్నింగ్ అంశాలు చేపట్టారు. కమ్యూనిటీ ఆధారిత సంస్థలు ఈ విభాగం ద్వారా క్రమం తప్పకుండా స్వీయ పర్యవేక్షణ ద్వారా సాధించిన ఫలాలను మూల్యాంకన చేయటం ద్వారా ప్రాజెక్టులు విజయవంతంగా అమలు చేయటానికి కృషి జరుపుతున్నాయి.

## సెర్ప్ నిర్వహణ

స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థగా ఏర్పడిన సెర్ప్‌ను నిర్వహించేందుకుగాను జి.వో. యమ్.ఎస్. నెం. 115, తేది: 16.04.2005 ద్వారా 25గురు సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ 25 మందిలో 9 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు కాగా, మిగిలిన 16 మందిలో ప్రత్యేకంగా దారిద్ర్య నిర్మూలన, కమ్యూనిటీ అభివృద్ధికై పనిచేసిన నిపుణుల నుండి 6 గురు, స్వయం సహాయక సంఘాలు, మండల, జిల్లా సమాఖ్యల సభ్యుల నుండి 10 మంది నామినేటు అవుతారు. ఈ పాలకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఛైర్మన్‌గాను, ముఖ్య కార్యనిర్వహణాధికారి, కార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

అంతేకాకుండా సంఘం ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, మానవ వనరుల నిర్వహణ, ప్రణాళికలు, వార్షిక పనులు మొదలైనటు వంటి విషయాలను చూసుకోవడానికిగాను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేశారు. ఈ కౌన్సిల్‌లో 7గురు సభ్యులుండగా, అందులో 5 గురు ఎక్స్ అఫిషియో సభ్యులు కాగా, ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి పదవీ విరమణ చేసేవిధంగా పాలకవర్గం ఇద్దరు సభ్యులను నామినేటు చేస్తుంది.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినెలా కనీసం ఒక సమావేశం నిర్వహించి సెర్ప్ అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాల నివేదికలు ప్రభుత్వానికి సమర్పిస్తుంది. సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్లు కలసి పథకాలు, కార్యక్రమాల అమలుకు కృషి చేస్తారు. కాలానుగుణంగా నిర్ణయాలు తీసుకొనేందుకుగాను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కొన్ని ప్రత్యేకమైన అధికారాలను ముఖ్యకార్యనిర్వహణాధికారి, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్లకు అప్పగిస్తుంది.

రాష్ట్ర స్థాయిలోని సంస్థ రోజువారీ కార్యక్రమాలను ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఇతర బృందం కలసి నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో పని చేస్తుంది. జిల్లా స్థాయిలో ఇందిరాక్రాంతిపథం పథకాలను ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా కలెక్టరు వారి సహాయ సహకారాలతో అమలు చేస్తారు. ◆



**త**మలపాకు తోటలు మన రాష్ట్రంలో 6930 ఎకరాలలో చేయబడుతూ సుమారుగా 2100 లక్షల ప్రాంతాల దిగుబడి వస్తుంది. మన రాష్ట్రంలో తమలపాకు కడప, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి, చిత్తూరు, విశాఖ పట్నం, శ్రీకాకుళం, కర్నూలు, తూర్పుగోదావరి, విజయనగరం, అనంతపురం జిల్లాల్లో సాగు చేస్తున్నారు.

*వాతావరణం :* సంవత్సర వర్షపాతం 750-1500 మి.మి. కలిగి, 10-40 సెంటిగ్రేడ్ సెల్సియస్ ఉష్ణోగ్రత గల ప్రాంతాలు అనువైనవి.

*నేలలు :* నీరు ఇంకే సారవంతమైన లేటరైట్, ఎర్ర గరపనేలలు అనువైనవి. క్షార గుణాలున్న మురుగు నీరు పోని నల్ల భూముల ను ఎన్నుకోరాదు.

*రకాలు :* మన రాష్ట్రంలో తీగలకు ఎక్కువ కవటలుండి అధిక దిగుబడినిచ్చే కపూరి రకాలను పండిస్తున్నారు.

*సాగు చేసే విధానం :* మే-జూన్ మాసాల్లో భూమిని బాగా దున్ని సమం చేసి ఎకరాకు 16-20 కిలోల అవిశ విత్తనాలను సాలుకు సాలుకు 1 మీటరు దూరంలో ఉంచి సాలులో వత్తుగా విత్తాలి. ఉత్తరం,

# తమల పాకు – సాగు విధానం

దక్షిణం దిక్కుకు మాత్రమే విత్తుకోవాలి. విత్తిన 2 నెలల తర్వాత సాళ్ళ మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ళ వద్ద వేసి, కయ్యలు చేసి వాటి వద్ద 50 సెం.మీ. లోతు, 20 సె.మీ. పొడవు, 10 సెం.మీ వెడల్పు గల గుంతలను 20 సెం.మీ ఎడంలో తీసి, ఎకరాకు 20,000 తమలపాకు తల తీగలను (6 నుండి 8 కణపులు) ఉండేటట్లు ఎన్నుకొని తీగల ను నాటే ముందు 0.5% బోర్డో మిశ్రమం-250 పిపియం స్ట్రెప్టోసైక్లిన్ మిశ్రమంలో 10 నిమిషాలు శుద్ధి చేసి నాటుకోవాలి. విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. నాటటానికి ముందుగా నీరు పెట్టే కాలువల మురుగు నీరు పోయే కాలువలను చేసుకోవాలి. సాలు పొడవు 8 నుండి 10 మీటర్లలో ఒక పులక కాలువ ఉండేలా చూడాలి. చలి మరియు ఎండా కాలాల్లో తోటల చుట్టూ గాలులు సోకకుండా దడులు కట్టుకోవాలి.

*నీటి యాజమాన్యం :* తీగ నాటిన మొదలు మూడు రోజుల వరకు రెండు పూటలా నీరు కట్టాలి. తర్వాత రోజు ఒకపూట (అనగా సాయంత్రం) మాత్రమే నీరు కట్టాలి. ఆ తర్వాత, రోజు మార్చి రోజు 3 సార్లు సాయంత్రపు వేళ్ళ నీరు కట్టాలి. తర్వాత 10 రోజుల కొకసారి ఒక తడి చొప్పున నీరు పెట్టాలి. వేసవి కాలంలో (ఏప్రిల్ -మే) 2-3 రోజుల కొకసారి తడి ఇవ్వాలి.

*తీగలను ప్రాకించుట :* చిగురించిన తీగలను, పెరగటానికి మొదలైన 15 రోజులకు జమ్ముతో అవిశ మొక్కలకు కట్టి ప్రాకించాలి. ఈ పనిని 15-20 రోజులకొకసారి చేయాలి.

వేగంగా వీచే గాలులకు అవిశె మొక్కలు విరిగే ప్రమాదముంది కాబట్టి వీటిని ఒకదానికొకటి తాపతో కట్టి సాలు చివర నాటిన వెదురు గడులకు కట్టాలి.

సరిపడేటంత వెలుతురు, నీడ ఉండేలా అవిశ కొమ్మలను కత్తిరించు కోవాలి. తెగులు సోకిన ఆకులను, తీగలను ఎప్పటికప్పుడు ఏరి కాల్చి వేయాలి. రెండు సంవత్సరాలకు ఒకసారి మొక్క జొన్నతో పంట మార్పిడి చేయాలి.

*ఎరువులు :* తీగ నాటే ముందు దుక్కిలో ఎకరాకు 40 కిలోల భాస్వరం (సూపర్ పాస్పేట్ రూపంలో) 40 కిలోల పొటాష్ వేయాలి. తీగ నాటిన 2 నెలల నుండి నత్రజనిని (ఎకరాకు 80 కిలోల), వేప పిండి, యూరియా 1:1 నిష్పత్తి లో సంవత్సరానికి 4 నుండి 6 దఫాలుగా వాడాలి. ఎకరాకు ఒక టన్ను చొప్పున జిప్సం వేసుకోవాలి.

*ఆకుల కోత మరియు దిగుబడి :* నాటిన 2 నెలలకు ఆకులు కోత కొస్తాయి. తర్వాత ప్రతి నెల ఆకులను ఇనుపగోరు సహాయంతో కోయాలి. మొదటి సంవత్సరం నుండి 40,000 పంతాలు (పంతం అంటే 10 ఆకులు) మరియు రెండవ సంవత్సరంలో 40,000 పంతాల దిగుబడి వస్తుంది.

*దింపకం వేయుట :* ఏప్రిల్, మే మాసాలకు తమలపాకు తీగలు 4-5 మీటర్ల ఎత్తు పెరుగుతాయి. అప్పుడు ఆకులు కోయటం కష్టమవుతుంది. అంతేకాకుండా వేసవిలో వీచే గాలులకు, తీగ బరువుకు తోటలు పడిపోతాయి. కాబట్టి తీగను అవిశె కాండం నుండి వేరుచేసి, దిగువనున్న ఆకులు, కొమ్మలు తీసివేసి తీగను చుట్టగా చుట్టి చుట్ట భాగాన్ని భూమితో పాతి, అవిశ కాండపు మొదలున కట్టి చివరి 50 సె.మీ పొడవున తీగ భాగాన్ని అవిశ మొక్కలకు కట్టి ప్రాక నివ్వాలి. ఈ విధంగా చేయటాన్ని దింపకం అంటారు.

*పురుగులు :*

**పొగాకులద్దె పురుగు** : దీని వలన ఆకులపై రంధ్రాలు ఏర్పడుతాయి. దీనిని నివారణకు అక్టోబరు, నవంబరు మాసాలలో వేపనూనె 5 మి.లీ లీటరు నీటికి కలిపి (ఎకరాకు ఒక లీటరు వేపనూనె) చొపున కోతకు వచ్చిన ఆకులు కోసిన తర్వాత పిచికారి చేయాలి.

**అగ్గి పురుగులు** : ఆకులు నుండి పీల్చటం వలన ఆకులపై కాలిన మచ్చలేర్పడుతాయి. దీని నివారణకు ఎండోసల్ఫాన్ 2 ఎమ్ఎల్ లేక కార్బరిల్ 50 శాతం పొడి 2 గ్రాముల లీటరు నీటికి కలిపి (ఎకరాకు

400 ఎమ్‌ఎల్) కోతకు వచ్చిన ఆకులు కోసిన తర్వాత పిచికారి చేయాలి.

**తెల్ల నల్లి / ఎర్ర నల్లి** : తెల్ల నల్లి ఆకుల అడుగు భాగాన చేసి రసం పీల్చటం వలన ఆకులు ముడత బడుతాయి. ఎర్ర నల్లి ఆశించినప్పుడు డిసెంబరు, జనవరి నెలల్లో లీటరు నీటికి 4 గ్రాముల నీటిలో కరిగి గంధకపు పొడిని కలిపి (ఎకరాకు 800 గ్రాములు) పిచికారి చేయాలి.

**బర్మా పురుగు** : అవిశ మొక్కల కాండపు లోపలి భాగాన్ని గొంగళి పురుగు తొలిచి వేయడం వలన మొక్క బలహీన పడి విరిగి పోతుంది. దీని నివారణకు ఆగష్టు - సెప్టెంబరు మాసాల్లో 2-3 సార్లు అవిశె మొక్కల తలలను గిల్లివేయాలి. తమల పాకు తీగ నాటే ముందు మోనోక్రోటోపాస్‌ను ఎకరాకు లీటరు వంతున, 5-6 రెట్ల నీటిలో కలిపి ప్లాస్టిక్ డబ్బాల సహాయంలో అవిసె మొక్కల పై భాగాన 6-7 అంగుళాల పొడవు వరకు పూయాలి. జులై నుండి డిసెంబరు వరకు దీపపు ఎరలను పెట్టు కోవాలి. తీగ నాటిన తర్వాత మోనోక్రోటోపాస్ చల్లరాదు.

**అవిసె గొంగళి పురుగు** : గొంగళి పురుగులు ఆశించటం వలన, అవిసె మొక్కలు లేని మోడులై, క్రొత్తగా నాటిన తమల పాకు తీగలకు కావలసిన నీడను ఇవ్వలేవు. దీని ఫలితంగా, తీగలు అధిక సూర్య రశ్మికి గురియై ఎండిపోతాయి. వీటి నివారణకు తీగ నాటే సమయానికి 1-2 రోజుల ముందు క్లోరిపైరిపాస్ 2.5 ఎమ్‌ఎల్ గాని, క్వినాల్ పాస్ 2 ఎమ్‌ఎల్ గాని, ఎండో సల్ఫాన్ 2 ఎమ్‌ఎల్ వంతున గాని లీటరు నీటికి కలిపి అవిసె ఆకుల మీద మరియు అవిసె మొక్కల మొదళ్ళలో సాయంత్రం వేళలో పిచికారి చేయాలి.

**చిత్త పురుగులు** : అవిసె విత్తనం నాటిన 15-20 రోజులకు ఈ పురుగులు ఆశించి ఆకులపై రంధ్రాలు చేసి మొక్కల మొదళ్ళను కొరికి వేయును, నివారణకు ఎండో సల్ఫాన్ 35 ఐ.సి అను మందును ఒక లీటరు నీటికి 2 ఎమ్‌ఎల్ వంతున కలిపి పిచికారి చేయాలి.

### తెగుళ్ళు

**ఎండుతెగులు / ఆకు మరియు మొదళ్ళు కుళ్ళు తెగులు** : ఆకులపై గుండ్రటి గోధుమరంగు మచ్చలు గాని గాఢ మరియు లేత గోధుమ వర్ణపు వలయాలతో మచ్చలేర్పడి నల్లగా మారుతాయి. తెగులు తీగ మొదట్లో ఆశించినప్పుడు. వేర్లు గోధుమ రంగు నుండి నల్లగా మారి కుళ్ళితాయి. ఈ దశలో తీగపై ఆకులు పసుపు రంగుకు మారి క్రమంగా ఆకులు, తీగలు ఎండిపోతాయి. దీని నివారణకు విత్తనం నాటే ముందు తీగలను 0.5% బోర్డో మిశ్రమం మరియు 250 పిపిఎమ్ (250 గ్రాముల లీటరు నీటిలో కలిపి) స్టోపోసైక్లిన్ మిశ్రమంలో 10 నిమిషాలు ఉంచి తీగలు శుద్ధి చేయాలి. తెగులు లక్షణాలు ఉన్న ఆకులను తీగలను ఎప్పటికప్పుడు తీసివేయాలి. మొదటి సంవత్సరం తోటల్లో తెగులు ల క్షణాలు కనిపించినప్పటి నుంచి నవంబరు. నుండి ఫిబ్రవరి వరకు తప్పని సరిగా నెలకొక సారి 1% బోర్డో మిశ్రమాన్ని 1 మి నిలుపు దూరానికి ఒక లీటరు వంతున (ఎకరాకు 40 కిలోల మైలు తుత్తము, 40 కిలోల సున్నం చొప్పున 4000 లీటర్ల నీటిలో కలిపి) పాదుల్లో పోసుకొని , 0.5% బోర్డో మిశ్రమాన్ని 15 రోజుల కొకసారి (ఎకరాకు 200 ఎమ్‌ఎల్) ఆకుల పై పిచికారి చేయాలి. 2వ సంవత్సరపు తోటల్లో బోర్డో మిశ్రమాన్ని పైన తెలిపి నట్లు ఆగస్టు - సెప్టెంబరు వరకు వాడాలి. మూడు సంవత్సరాల కొక సారి మొక్కజొన్న, పొలంలలో పంట మార్పిడి చేసుకోవాలి.



**చుట్ట తెగులు** : తెగులు సోకిన తీగ చుట్టపై మరియు భూమి మీద ఆవాల వలె ఉన్న స్ల్కెరోసియం బీజాలలో కలిపిన తెల్లని బూజు కనిపిస్తుంది. దీని వల్ల తీగలు కుళ్ళి పసుపురంగుకు మారి ఎండుతాయి. దీని నివారణకు 0.5% బోర్డో మిశ్రమంతో విత్తినపు తీగను శుద్ధి చేయాలి. తీగ దింపకము వేసేటప్పుడు చుట్టను భూమి నుండి 25 సెం.మీ ఎత్తున అవిశ మొక్కలకు కట్టాలి. 1% బోర్డోమిశ్రమాన్ని చుట్టలపై చల్లాలి.

**బాక్టీరియా ఆకు మచ్చ మరియు కాండము గజ్జి తెగులు** : ఆకుల అడుగు భాగాన నీళ్ళలో తడిసినట్టున్న గోధుమ వర్ణపు చదరపు మచ్చలేర్పడి, క్రమంగా పెద్దవై, నలుపురంగుకు మారి ఆకులు కుళ్ళిపోతాయి. అలాగే కాండం పై నల్లని నిలువు మచ్చలేర్పడి తీగలపై పగుళ్ళు ఏర్పడుతాయి. దీని నివారణకు 0.5% బోర్డో మిశ్రమం, స్ట్ర ప్టోసై -క్లిన్ 250 పి.పి.యం. (250 మి.గ్రా లీటరు నీటిలో కలిపి) నెలకొక సారి లేక 0.1% 1 గ్రా / లీటరు నీటిలో కలిపి బాక్టీరినాల్‌ను ఆకులపై పిచికారి చేయాలి.

**కొలటో డ్రైకం ఆకుమచ్చ తెగులు** : ఆకుల అడుగు భాగాన నీళ్ళలో తడిసినట్లు గోధుమ రంగు వర్ణపు చదరపు మచ్చలేర్పడి క్రమంగా పెద్దవై, నలుపు రంగుకు మారి ఆకులు కుళ్ళిపోతాయి. అలాగే కాండంపై నల్లని నిలువు మచ్చలేర్పడి క్రమంగా పెద్దవై, నలుపు రంగుకు మారి ఆకులు కుళ్ళిపోతాయి. అలాగే కాండంపై నల్లని నిలువు మచ్చలేర్పడి తీగలపై పగుళ్ళు ఏర్పడుతాయి. దీని నివారణకు 0.5% బోర్టో మిశ్రమం స్ట్రెఫ్టోస్రైక్లిన్, 250 పిపియం. (250 మి.గ్రా లీటరు నీటిలో కలిపి నెల కొకసారి లేక 0.1% 1 గ్రా లీటరు నీటిలో కలిపిన పిచికారి.

**కొలటో డైకం - ఆకు మచ్చ తెగులు** : తెగులు సోకిన ఆకులపై భాగాన గుండ్రని గోధుమ రంగులో కూడిన పసుపు అంచుగల మచ్చలేర్పడుతాయి. క్రమేపి నల్లబడి ఆకంతా వ్యాపిస్తాయి. దీని నివారణం 0.5% బోర్డో మిశ్రమాన్ని లేక 0.5% కాపర్ ఆక్సీక్లోరైడ్ ను. 3 గ్రా/లీటర్ నీటిలో కలిపి ఎకరాకు 600 గ్రా. చొ॥న ఆకులపై పిచికారి చేయాలి.

**వేరుకాయ తెగులు** : తెగులు సోపాన వేరు భాగా కాయలో లేక బుడిపెలుగా మారుతుంది. దీని నివారణకు ఎకరాకు 800 కిలోల వేప చెక్క వేసుకోవాలి. తమలపాకులో తెగుళ్ళను తట్టుకొనే రకాలు లేనందున, అంతర్వాహిక తెగులు వాడకూడదు. కాబట్టి తెగులు లక్షణాలు కనపడగానే సకాలంలో సరియైన మోతాదులో బోర్డో మిశ్రమాన్ని వాడుకొని ఎండు తెగులు బారి నుండి తోటలను కాపాడు కోవాలి. తీగ నాటిన తర్వాత ఎలాంటి క్రిమి సంహారక మందులను వాడరాదు.

- ఎమ్. మొగలయ్య,
జూనియర్ ఫ్యాకల్టీ, అపార్డ్



# నెలరోజుల ఇండక్షన్ శిక్షణా కార్యక్రమం ఏడిఎస్/ఏఎస్ఓ'స్ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ & స్టాటిస్టిక్స్ ప్రారంభం

**శిక్షణా కార్యక్రమం లో అందిస్తున్న ఇన్‌పుట్స్‌ను ఫలవంతంగా నేర్చుకొని వాటిని తమ రోజు వారి ఉద్యోగ నిర్వహణ సామర్థ్యంను పెంపొందించుకొనేందుకు ఎంత గానో ఉపయోగపడతాయని జి.డి. ప్రియదర్శిని ఐఎఎస్ అన్నారు. ఆమె అపార్డ్‌లో నెల రోజుల పాటు జరిగే అసిస్టెంట్ డైరెక్టర్ల (ఏడి'స్) అసిస్టెంట్ శెక్షన్ ఆఫీసర్ల నెలరోజుల శిక్షణ కార్యక్రమం (3-2-2014 నుండి 8-03-2014) వరకు ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఇన్‌ఫర్మేషన్, స్టాటిస్టిక్స్ ముఖ్యమైనవి వాటిని అనుసంధానం చేసి వివరాలను ప్రభుత్వానికి అందజేయుటలో ప్రధాన పాత్రను పోషించుతూ ప్రతిభను పెంచుకొనేందుకు ఈ శిక్షణ తోడ్పడుతుందని అన్నారు.**

ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ & స్టాటిస్టిక్స్ శాఖ డైరెక్టర్ డాక్టర్ డి. దక్షిణా మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వానికి లెక్కలు అందించడంలో ఈ శాఖ ఎంత గానో తోడ్పడుతుందన్నారు. అభివృద్ధి పరమైన వ్యవసాయ ఉత్పత్తిరేటు, అమ్మకం ధరలు చిత్తశుద్ధితో సేకరించి ఎంతో క్రెడిబిలిటీని సంపాదించడం జరిగిందన్నారు. కేంద్రంలో సెంట్రల్ స్టాటిస్టికల్ శాఖ సేకరించిన వివరాలు ను విశ్లేషించి ఇన్ని ఆహార ధాన్యాలు (207 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి) ఉత్పత్తి అయ్యాయి అని చెప్పడానికి కావలసి బేస్‌ను ఈ శాఖ అందించుతుందన్నారు.

మొదటి సారిగా స్టాటిస్టికల్ శాఖ వెలుపల ఇండక్షన్ శిక్షణా కార్యక్రమంనకు అపార్డును ఎన్నుకొనడం జరిగిందని ఇక్కడున్న శిక్షణా మాడ్యూల్సును ఉపయోగించుకొని ఏడిలు/ఏఎస్ఓ లు తమ సామర్థ్యంను పెంచుకొనేందుకు కృషి చేయాలని డాక్టర్ దక్షిణా మూర్తి శిక్షకులను కోరారు.

ఈ కార్యక్రమంలో అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా. సి. నాగరాజు, డిఈఎస్ జాయింట్ డైరెక్టర్ పి. రూపస్ దత్తం, మాజి డిఈఎస్ డైరెక్టర్ ఎం.ఎస్. బాలకృష్ణ, సీనియర్ గణాంక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ నెల రోజుల కార్యక్రమం 3-02-2014 నుండి 8-03-2014 వరకు అపార్డ్‌లో జరుగుతుంది. దాదాపు 240 మంది నూతనంగా ఎన్నుకొనబడిన ఏడిలు/ఎఎస్ఓలు పాల్గొన్నారు.

**- సి.ఎమ్.పి.**

# ఓటును సద్వినియోగం చేసుకోండి !

**ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యమైనది. ఓటును ఉపయోగించుకోవడం వలన మన ప్రాంతం, రాష్ట్రం మనదేశానికి మంచి జరుగుతుంది. మీ ఓటు మీ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఒక సారి ఓటును అజాగ్రత్తగా వేయడం వలన ఐదు సంవత్సరాలు బాధపడవలసి ఉంటుంది.**





దేశంలో భద్రత, ఐక్యతకు, శాంతి భద్రతలను కాపాడెందుకు మీ ఓటును ఉపయోగించండి

### ఓటును సారాకు అమ్ముకోకండి


ఓటు చాలపవిత్రమైనది. ఒక సారి సారా త్రాగితే ఐదు సంవత్సరాలు మీరు బాధపడవలసిందే. మీరు ప్రజాప్రతినిధి వద్దకు వెళ్ళి అడిగితే ఏమైనా మీరు నాకు ఏమైన ఊరకే ఓటు వేయలేదు. నేను ఎంతో ఖర్చు చేస్తే నాకు వేసారనీ సమాధానం సహజంగా వస్తుంది.

### ఓటును అమ్ముకోవద్దు

ఓటు వేస్తామని డబ్బుతీసుకొనకండి. ఒక రోజు భోజనానికి, ఆ డబ్బు సరిపోతుంది. కొంచేసేపు ఆకలితీరొచ్చు కాని ఐదు సంవత్సరాలు వచ్చేంత వరకు వేచి ఉండాలి. కనుక ఓటును సద్వినియోగం చేసుకోండి.

### అభివృద్ధికి ఓటు వేయండి

ఎవరు మనకు రోజు వారి కార్యకలాపాల్లో (అభివృద్ధికి పాటుపడతారో) ఉపయోగపడుతారో ఆ పార్టీకి, అభ్యర్థికి ఓటు వేయడం వలన మన ఓటుకు విలువ ఉంటుంది. మన వీధి పనులు, గ్రామపనులు, నీటి కొరత తీర్చడం, మురికి కాలువలు ఏర్పాటు చేయడం తదితర పనులు చేయించేవానికే వేయండి తద్వారా మన గ్రామం, ఊరు, మండలం, జిల్లా అభివృద్ధి చెందుతుంది.




బి. ఓటును సద్వినియోగం చేయుటకు ఎన్నో మార్గాలున్నాయి. అందులో ఒకటి చదువు, పాఠశాలను ఏర్పాటు చేసిన వారికి ఓటు వేయండి, గ్రామాలల్లో చాలమంది ప్రయోజిత వర్గవ్యక్తులు ఎటుచెబితె ఓటు అటువేయడం ఆనవాయితీగా వస్తుంది. ముఖ్యంగా మహిళలు ఒకరి మాట మీద ఓటు వేయడం చేస్తారు. అందుకు వీరిలో ఓటు హక్కుపై మరింత అవగాహన, ప్రాముఖ్యతను ఇంకా వివరించాల్సి ఉంది.

ఓటర్లు మంచి వ్యక్తిని గుర్తించుకొని ఓటువేయాలి. అనే అంశాన్ని ప్రక్కకు పెట్టి మనకు దొరికే అవకాశం చొప్పున ఓటు హక్కును ఉపయోగించాలి. ఇది ఒక బలమైన ఆయుధం లాంటిది. మన గ్రామంలో నున్న అందరు చర్చించుకొని ఆయా సూచనలు మేరకు అందరు కలిసి కట్టుగా ఒక ప్రతినిధికి ఓటు వేస్తే తర్వాత గ్రామాభివృద్ధికి గెలిచినవారు తోడ్పాటు నందిస్తారు. కనుక కలిసి కట్టుగా పనిచేయడం ఆలోచించడం, ఒకరికి తెలియని అంశాలు మరొకరికి చెబితే వారికి కూడా ఆవిషయాలు అర్థమవుతాయి. దానితో మరింత స్థితిని పొందవచును.

ఏదిఏమైన మన ఓటు హక్కును ప్రజాస్వామ్య బలపరిచేందుకు ఉపయోగపడడం వలన మరింత మంది సంతోషిస్తారు. ఈ విషయంలో గ్రామం అంతా ఒక త్రాటిపై ఉండడం మంచిది. కాని అలా జరుగదు ఎందుకంటే ఎవరో ఒకరు వ్యతిరేకిస్తారు. ఆ వ్యతిరేకత తక్కువుంటే మెజారిటీ నిర్ణయం మీద గ్రామస్థులు తమ ఉనికిని కాపాడు కొనవచ్చును. అప్పుడే ఓటు హక్కు ప్రాముఖ్యత తెలుస్తుంది. గ్రామ ఓటర్ల జీవితాలకు మంచి చేకూరుతుంది.

**- సి.ఎం.పి.**



విజయనగరం జిల్లాలోని బొండపల్లి మండలం, ముద్దూరు గ్రామంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నాడు అవగాహనా పుస్తకాలు పంపిణీ చేస్తున్న బి.ఎన్.వి.లు




అదిలాబాద్ జిల్లా యాప్యాల్‌గూడ గ్రామంలో రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్న బి.ఎన్.వి.లు.



పశ్చిమగోదావరి జిల్లా జి. పంగిడిగూడెం గ్రామంలో శ్రమదానం నిర్వహిస్తున్న భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

# అపూర్వ విజయాలు



బి.ఎన్.వి.ల శిక్షణ శిబిరం నిర్వహించిన ఇటిసి రాజేంద్రనగర్



విజయనగరంలో జిల్లాలోని వివిధ గ్రామాలలో చేపట్టవలసిన పనులను గూర్చి చర్చిస్తున్న బి.ఎన్.వి.లు



పారుల అవగాహనకు వాల్‌పేపరును గ్రామంలో కొనసాగిస్తున్న బి.ఎన్.వి.లు



భారత్ నిర్మాణ్ వాలంటీర్లు రంగారెడ్డి జిల్లాలో జరిగిన
నగదు బదిలీ పథకం అమలుపై కేంద్ర అవగాహన సదస్సులో
ప్రభుత్వ భారత్ నిర్మాణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




బి.ఎన్.వి.ల బాకారం జాగీరు పంచాయతీలో
జరిగిన గ్రామసభ చర్చల్లో పాల్గొన్న దృశ్యం



కీక్యాప్ బి.ఎన్.వి.ల ఆధ్వర్యంలో రెండు రోజుల
'బిఎన్‌వి కాన్సెప్ట్ సదస్సు' రాజేంద్రనగర్‌లోని
ఈటిసిలో నిర్వహించారు.

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల



ఫాతీమా ఇన్స్టిట్యూట్ వారు నిర్వహించిన ఉచిత వైద్యసేవలో బి.ఎన్.వి.లు.




విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల మండలం, పారసాం
గ్రామంలో స్లేట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అపార్డు కీ క్యాప్ -
ల్యాబ్ టు ల్యాండ్ ను భారత్ నిర్మాణ్ వాలంటీర్లు నిర్వహించిన
రావ్ ఫర్ యూనిట్ కార్యక్రమం



విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల మండలం,
పారసాం గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని
నిర్వహించిన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు.

# మైక్రోసాఫ్ట్ సిఇఓగా నాదెళ్ల సత్య, తెలుగు తేజం





**భారతీయ సంతతికి చెందిన మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సత్యానాదెళ్లను మైక్రోసాఫ్ట్ కంపెనీ సిఇఒగా నియమించింది.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వాస్తవ్యుడు తొలిసారి ఓ అంతర్జాతీయ బహుళ జాతిసంస్థకు సిఇఓగా నియమించబడడం భారత్‌కే గర్వ కారణం. సిఇఓ రేసులో ఫోర్డ్ సిఇఓ అలాన్ ములాలే, అలాగే జాన్ థామ్సన్ ఇకపై మైక్రోసాఫ్ట్ చైర్మన్‌గా ఉన్న బిల్‌గేట్స్ టెక్నాలజీ సలహాదారుగా మాత్రమే వ్యవహరిస్తారు.**

మైక్రోసాఫ్ట్‌కు సుదీర్ఘకాలంపాటు సిఇఓగా పనిచేసిన స్టీవ్ బామర్ స్థానంలో కొత్త సిఇఓల ఎంపికకోసం కంపెనీ సుదీర్గకాలం అన్వేషణ చేసింది. సత్య కంపెనీ క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. మైక్రోసాఫ్ట్‌లో చేరకముందు టెక్నాలజీ స్టాఫ్‌గా సన్‌మైక్రో సిస్టమ్స్‌లో పనిచేసారు. హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్‌లో విద్యా భ్యాసం పూర్తైన తర్వాత సత్యానాదెళ్ల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మంగళూరు యూనివర్సిటీ నుంచి డిగ్రీ పొందారు. అమెరికాలోని విస్కాన్సిన్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందారు. తదనంతరం చికాగో యూనివర్సిటీ నుంచి ఎంబిఎ డిగ్రీకూడా పొందారు. ■

# అమెరికా సదస్సుకు ఒడిశా మహిళా సర్పంచ్



**ఒడిశా రాష్ట్రానికి చెందిన మహిళా సర్పంచ్ ఆరతీదేవి (28)కి అమెరికాలో జరిగే ఓ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ నాయకత్వ సదస్సులో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. ఇల్లినాయిస్ రాష్ట్రం స్ప్రింగ్ ఫీల్డ్‌లో మూడు వారాల పాటు నిర్వహించే ఇంటర్నేషనల్ విజిటర్స్ లీడర్‌షిప్ ప్రోగ్రాం (ఐవిఎల్‌పి) కి భారత్ నుంచి ఆరతీదేవి ఒక్కరే ఎంపికవడం విశేషం ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తదితరాలపై ఆమె మాట్లాడతారు. గంజాం జిల్లాలోని ధుంకపరా అనే మారుమూల గ్రామ సర్పంచ్ అయిన ఆరతి, ఎంబిఎలో పట్టభద్రురాలు.**

సర్పంచ్‌గా ఎన్నికవడం కోసం ఐడిబిఐలో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ ఉద్యోగాన్ని వదులుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఈ సదుస్సుకు మన దేశం నుంచి మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, అటల్‌బిహారి వాజ్‌పేయి, మాజీ రాష్ట్రపతులు కెఆర్ నారాయణన్, ప్రతిభాపాటిల్ మాత్రమే గతంలో పాల్గొన్నారు. ■

# భారత రాజకీయాలలో స్త్రీల ప్రాతినిధ్యం - ఒక పరిశీలన

**ప్రపంచ జనాభాలో సగంభాగం స్త్రీలు ఉన్నప్పటికి వారికి సరైన గుర్తింపు లేకపోవడం వల్ల ప్రభుత్వాలు వారి అభివృద్ధి, ఉన్నతికి అనేక చర్యలు తీసుకొన్నప్పటికి స్త్రీలు అనేక పరిమితులు, ఇబ్బందులతో బాధపడుతున్నారు. మహిళను 'శక్తి'గా ఆరాధించే మనదేశంలో సగటు మహిళ పరిస్థితి అత్యంత దయనీయం. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కుటుంబపరంగా చివరకు ఆరోగ్యపరంగా కూడా ఆమె ద్వితీయ శ్రేణి పౌరురాలే. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే మహిళలకు సాధికారత కల్పించక తప్పదు.**

ప్రపంచంలో అన్ని దేశాలలో ఈ సమస్య ఉన్నప్పటికి మనదేశంలో ఇతర వర్తమాన దేశాల కంటే అధికంగా ఉంది. 'రామచంద్ర' పేర్కొనట్లు పారిశ్రామిక ఉత్తర ప్రాంతం వ్యవసాయక, దక్షిణ ప్రాంతాల మధ్య సంపదపరంగా ఉన్న వ్యత్యాసం ప్రస్తుత కాలంలో స్పష్టంగా కనిపిస్తుంది. అయినప్పటికి సంపన్నుల రాజకీయాలలో, నిరుపేద రాజకీయాలలో కనిపించే సాధారణ అంశం స్త్రీల పట్ల నిరాదరణ. పురుషుల అధిక్యత, స్త్రీ -పురుషుల మధ్య వ్యత్యాసం కొన్ని చోట్ల కనిపిస్తుంది ఇటువంటి వివక్షను తొలగించడానికి ఎలాంటి మార్గదర్శక సూత్రాలను ఇప్పటి వరకు రూపొందించలేదు.

ఐక్యరాజ్యసమితి జరిపిన అనేక అధ్యయనాలు ఆరోగ్యం, విద్య, ఆర్థిక, హోదా, రక్షణ, ఉద్యోగం, ఉపాధి, రాజకీయహోదా మొదలైన అంశాలలో స్త్రీలు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితులను స్పష్టం చేశాయి.

### స్త్రీల పరిస్థితి, హోదాలలో మార్పుకోసం సంస్కరణల ఉద్యమం

భారతదేశంలో బ్రిటిష్‌వారి పాలన పాశ్చాత్య విద్యా విధానానికి దారి తీసింది. పాశ్చాత్య విద్యావిధానం వల్ల సంప్రదాయానికి, ఆధునికానికి మధ్య సంబంధాలు ఆరంభం అయ్యాయి. బ్రహ్మసమాజం, మొదలైన సంస్థలు మన సమాజంలోని దురాచారాలు అయిన సతీ, బాల్యవివాహాలు, సాంప్రదాయాలను వ్యతిరేకించాయి. పోరాడి వితంతు వివాహాలను మొదలైన సంప్రదాయాల ప్రభావం నుంచి స్త్రీలకు విముక్తి కల్పించాయి. అదే సందర్భంలో మనదేశంలో సాంఘిక సంస్కరణల పట్ల బ్రిటిష్‌వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ, మనదేశంలో అమలులో ఉన్న కొన్ని ఆచారాలు, పద్ధతులు లేదా విలువలను వ్యతిరేకంగా ఉన్నాయని గుర్తించడం జరిగింది. ఈ సంస్కరణల ఉద్యమాలే స్త్రీలకు సామాజిక, ఆర్థిక రాజకీయ, రంగాల్లో పాల్గొనడానికి ప్రోత్సాహన్ని కలిగించాయి.

### స్వాతంత్ర్య ఉద్యమంలో స్త్రీల పాత్ర

స్వాతంత్ర్య ఉద్యమంలో స్త్రీలు చారిత్రక పాత్రను నిర్వహించారు. భారతీయ స్త్రీలే కాకుండా, విదేశీవనితలైన అనిబిసెంట్, మార్గరెట్ కలీన్ మొదలగువారు కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. హోమ్‌రూల్ ఉద్యమంలో భాగంగా 1916 సంవత్సరంలో 'హోంరూల్ లీగ్' అనే ఉద్యమాన్ని ప్రారంభించారు. దీనికి ప్రారంభక అధ్యక్షురాలు ఐర్లాండ్ వనిత అయిన అనిబిసెంట్. గాంధీజీ సూచన మేరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో పెద్ద ఎత్తున స్త్రీలు పాల్గొనడంతో వారి అంతస్తు కూడా పెరిగింది.




1920 సంవత్సరంలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో అనేక మంది స్త్రీలు పాల్గొన్నారు. వారిలో ముఖ్యులు సరళాదేవి, చేమరాణి, కమలానెహ్రూ, సరోజిని నాయుడు, కమలాదేవి చటోపాధ్యాయ, బసంతిదేవి, ఊర్మిలాదాస్, సుమతిదేవి, రేణుకారాయ్, శాంతిదాస్, ఇందుమతి, దేవిగోయెంక, ఇలాసెన్, బినాదాస్, అరుణా అసఫ్ అలీ, కస్తూరిబాగాంధీ, రాధాదేవి, లాల్‌పూర్‌కు చెందిన పార్వతిదేవి, బేగమ్ అబిదాబానో, స్వరూప్‌రాణి నెహ్రూ మొదలైన వారు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించారు.

1942వ సంవత్సరంలో ఆరంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా అరుణా అసఫ్ అలీ పోలీస్ అంక్షలు, కాల్పుల మధ్య బొంబాయి లోని గ్వాలియాటాంక్ మైదానంలో జాతీయజెండా ఎగురవేశారు. రహస్య రేడియో ప్రసంగాల ద్వారా ఉషామెహతా ప్రజలను, ముఖ్యంగా స్త్రీలను స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనమని ప్రోత్సహించింది.

రాజ్‌కుమారి అమృత్‌కౌర్, శ్రీమతి రామేశ్వరి క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ అయ్యారు. సరోజినీనాయుడు, మీరా బెన్‌లను కూడా బ్రిటీష్ ప్రభుత్వం అరెస్ట్‌చేసి గాంధీజీతోపాటు 'అగాఖాన్' ప్యాలెస్‌లో నిర్బంధించారు.

అలాగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న స్త్రీలను బ్రిటీష్‌వారు కాల్చడంతో కనకలత, అన్ను, ప్రియా, బారువా, సుధాలాల్‌దత్, శ్రీమతి శికరాయ్ మటెవార్ చనిపోయారు. ఈ విధంగా స్త్రీలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అనేక త్యాగాలు చేశారు.

### ఓటు హక్కు ఉద్యమం

20వ శతాబ్ది ఆరంభంలోనే 'ఆలిండియా ఉమెన్ కాన్ఫరెన్స్', అలాగే 'నేషనల్ కాన్ఫరెన్స్ ఫర్ ఉమెన్' మొదలైన సంస్థలు స్త్రీలు అభ్యున్నతి కోసం ఆరంభించారు. 1915వ సంవత్సరంలో స్త్రీలకు ఓటు హక్కు కల్పించాలని వినతి పత్రాన్ని సరోజనీనాయుడు బ్రిటీష్ పార్లమెంట్‌కు సమర్పించారు.

మాంటెగ్ చేమ్స్‌ఫర్డ్ చట్టం స్త్రీలకు ఓటుహక్కు విషయమై మౌనంగా ఉండటం వల్ల ఈ సమస్యను పరిశీలించడానికి 'సౌలోబార్' కమిటీని నియమించారు. ఇది కూడా స్త్రీలకు ఓటు హక్కు కల్పించాలని సిఫారసు చేయలేదు.

1919 చట్టం స్త్రీలకు ఓటు హక్కు కల్పించినప్పటికీ స్త్రీలకు ఓటింగ్ హక్కు కల్పించే విచక్షణాధికారం ప్రావిన్స్‌లకు ఇచ్చింది. అందువల్లనే మద్రాస్, బొంబాయి యునైటెడ్ ప్రావిన్స్‌లు, మధ్య ప్రావిన్స్ బెంగాల్, పంజాబ్ ప్రావిన్స్‌లు స్త్రీల ఓటు హక్కును వ్యతిరేకంగా ఉన్న నిబంధనలు తొలగించే తీర్మానాలు చేశాయి.

1919 చట్టం ప్రావిన్స్‌లకు ఇచ్చిన విచక్షణా అధికారాలవల్ల స్త్రీలకు ప్రావిన్షియల్ శాసనసభలలో ఓటువేసే అధికారం, ఎన్నికయ్యే అధికారం, నామినేట్ చేయడానికి అవకాశం లభించింది. అయినప్పటికీ ఈ చట్టం ద్వారా ఓటు హక్కు లభించిన స్త్రీల శాతం కేవలం ఒక్కశాతం మాత్రమే.

భారత ప్రభుత్వం 1935 చట్టంలో 21 సంవత్సరాలు దాటిన స్త్రీలకు ఓటు హక్కు కల్పించినది. అయితే ఈ కింది అర్హతలు ఉన్నవారికే అది వర్తిస్తుంది. అవి 1) విద్య 2) ఆస్తి లేదా ఈ రెండు. వితంతువులకు కూడా ఈ హక్కు కల్పించారు. ఈ చర్య ఫలితంగా దాదాపు 60 లక్షల స్త్రీలకు ఓటు హక్కు లభించింది. ఇదే సమయంలో 2.9 కోట్ల మగవారికి ఓటు హక్కు ఉన్నది.

1937లో జరిగిన ఎన్నికల్లో 42 స్థానాలలో స్త్రీ అభ్యర్థులు ఎన్నికయ్యారు. మరో 5 గురు నామినేట్ చేయబడ్డారు. ముగ్గురు స్త్రీలు మంత్రులు కాగా, కొంతమంది శాసనసభల ఉపసభాపతులుగా ఎన్నికయ్యారు. 1939 సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం అవడంతో వారందరూ రాజీనామా చేశారు. 1946లో కూడా రాజ్యాంగ నిర్మాణ సభకు కొందరు స్త్రీలు ఎన్నికయ్యారు.

### స్వాతంత్ర్యం తరువాత ఎన్నికల రాజకీయాలలో స్త్రీల పాత్ర

1947 తరువాత భారతదేశంలో స్రీల హోదాలో గొప్ప మార్పు వచ్చిందని చెప్పవచ్చు. కారణం భారత రాజ్యాంగం వారికి రాజకీయ రంగంలో న్యాయపరమైన హోదాతో పురుషులతో సమానమైన అవకాశాలను స్త్రీలకు కూడా కల్పించింది.

రాజ్యాంగం 14వ అధికరణ ప్రకారం చట్టం దృష్టిలో స్త్రీలకు సమాన రక్షణ ఏర్పడింది. 15వ అధికరణ స్త్రీల పట్ల చూసే ఎలాంటి విచక్షణనైనా నిషేధిస్తుంది. 16వ అధికరణ ప్రకారం ప్రభుత్వరంగంలో సమాన ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.

326వ అధికరణ భారతదేశంలో సార్వజనీన వయోజన ఓటు హక్కును కల్పిస్తుంది. అందువల్ల స్త్రీలకు రాజకీయ, సాంఘిక రంగాలలో విరివిగా పాల్గొనే అవకాశం లభించింది.

**ఆడమగ ఓటర్ల మధ్య పోలిక**

| సం॥ | మొత్తం ఓటర్ల శాతం | స్త్రీలు పోలింగ్‌లో పాల్గొన్న శాతం | ఆడమగ ఓటర్ల మధ్య భేదం % |
|---|---|---|---|
| 1962 | 54.70 | 46.63 | 15.42 |
| 1963 | 61.33 | 55.48 | 11.25 |
| 1971 | 55.35 | 49.15 | 11.85 |
| 1980 | 56.92 | 43.11 | 13.00 |
| 1984 | 63.61 | 44.40 | 11.00 |
| 1989 | 61.95 | 43.92 | 13.00 |
| 1991 | 56.73 | 42.96 | 15.00 |
| 1996 | 57.96 | 43.99 | 15.00 |

*ఆధారం: ఇండియా 50 (1947-1997)*

పైన తెలిపిన పట్టికలో మనదేశంలో జరిగిన వివిధ పార్లమెంట్ ఎన్నికలలో ఆడ, మగ ఓటర్లు ఎప్పుడూ కూడా 56 శాతాన్ని దాటి తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. ప్రతి ఎన్నికలలో స్త్రీ-పురుషుల మధ్య వ్యత్యాసం 11 నుంచి 15.47 లోక్‌సభ ఎన్నికలలో హెచ్చు తగ్గులున్నాయి.

**లోక్‌సభ ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం**

| లోక్‌సభ | సంవత్సరం | పురుషులు | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|---|
| 1వ | 1952 | - | - | 61.20 |
| 2వ | 1957 | - | - | 62.20 |
| 3వ | 1962 | 63.31 | 46.63 | 55.42 |
| 4వ | 1967 | 67.73 | 55.48 | 61.33 |
| 5వ | 1971 | 60.90 | 49.11 | 55.29 |
| 6వ | 1977 | 65.63 | 54.91 | 60.49 |
| 7వ | 1980 | 62.16 | 51.22 | 56.92 |
| 8వ | 1984 | 68.18 | 58.60 | 63.56 |
| 9వ | 1989 | 66.13 | 57.32 | 61.95 |
| 10వ | 1991 | 61.58 | 51.35 | 56.93 |
| 11వ | 1996 | 62.06 | 53.41 | 57.94 |
| 12వ | 1998 | 65.72 | 57.88 | 61.97 |
| 13వ | 1999 | 63.97 | 55.64 | 59.99 |
| 14వ | 2004 | 61.66 | 53.30 | 57.65 |

*ఆధారం: ఎన్నికల సంఘం వార్షిక నివేదికలు*

భారతదేశంలో 1952 నుంచి 2004 వరకు జరిగిన సాధారణ లోక్‌సభ ఎన్నికలను పరిశీలించినట్లయితే 1952 మొదటి ఎన్నికలలో మొత్తం పాల్గొన్నది 61.20% 2004 నాటికి పురుషుల శాతం 61.66 స్త్రీల శాతం 53.30, మొత్తం శాతం 57.65గా నమోదు అయింది.

### లోక్‌సభలలో స్త్రీల ప్రాతినిధ్యం

| లోక్‌సభ | సంవత్సరం | మొత్తం సీట్లు | పోటీచేసిన స్త్రీలు | ఎన్నికైన స్త్రీలు | మొత్తం సీట్లతో చూస్తే స్త్రీల శాతం |
|---|---|---|---|---|---|
| 1వ | 1952 | 499 | 43 | 22 | 4.4 |
| 2వ | 1957 | 500 | 45 | 27 | 5.4 |
| 3వ | 1962 | 503 | 70 | 34 | 6.7 |
| 4వ | 1967 | 523 | 67 | 31 | 5.9 |
| 5వ | 1971 | 521 | 86 | 22 | 4.2 |
| 6వ | 1977 | 544 | 70 | 19 | 3.4 |
| 7వ | 1980 | 544 | 142 | 28 | 5.1 |
| 8వ | 1984 | 544 | 164 | 44 | 8.1 |
| 9వ | 1989 | 529 | 198 | 28 | 5.3 |
| 10వ | 1991 | 514 | 35 | 39 | 7.0 |
| 11వ | 1996 | 543 | 599 | 40 | 7.4 |
| 12వ | 1998 | 543 | 274 | 43 | 7.9 |
| 13వ | 1999 | 543 | 277 | 45 | 8.2 |
| 14వ | 2004 | 543 | - | 45 | 8.25 |

*ఆధారం : డా॥బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ*

*వివరణ :* భారతదేశంలో 1952 నుంచి 2004 వరకు జరిగిన సాధారణ లోక్ సభఎన్నికలకు పరిశీలించినట్లయితే 1952 మొదటి ఎన్నికలలో 22 మంది మహిళలు ఎన్నికై 4.4 శాతం ఉండగా అది 2004 నాటికి 45 మంది ఎన్నికై 8.25 శాతం దాదాపు 52 సంవత్సరాలకు మహిళా స్థానాలు రెట్టింపు అయినవి అని చెప్పవచ్చు.

### 1952 నుంచి 1996 వరక రాజ్యసభలలో స్త్రీల ప్రాతినిధ్యం

| సంవత్సరం | మొత్తం రాజ్య సభ సీట్లు | మహిళా సభ్యులు | మొత్తం సీట్లలో మహిళలశాతం |
|---|---|---|---|
| 1952 | 216 | 15 | 6.9 |
| 1954 | 219 | 17 | 7.8 |
| 1956 | 232 | 20 | 8.6 |
| 1958 | 232 | 22 | 9.5 |
| 1960 | 236 | 24 | 10.2 |
| 1962 | 236 | 18 | 7.6 |
| 1964 | 238 | 21 | 8.8 |
| 1966 | 240 | 23 | 9.6 |
| 1968 | 240 | 22 | 9.2 |
| 1970 | 240 | 14 | 5.8 |
| 1972 | 243 | 18 | 7.4 |
| 1974 | 243 | 17 | 7.0 |
| 1976 | 244 | 25 | 9.8 |
| 1978 | 244 | 25 | 10.2 |
| 1980 | 244 | 29 | 11.8 |
| 1982 | 244 | 24 | 9.8 |
| 1984 | 244 | 24 | 9.8 |
| 1986 | 244 | 28 | 11.4 |
| 1988 | 245 | 24 | 10.2 |
| 1990 | 245 | 24 | 9.7 |
| 1993 | 233 | 17 | 7.3 |
| 1996 | 220 | 19 | 8.63 |

*వివరణ :* 1970లో 14 (5.8%) స్త్రీలు రాజ్యసభలో ఉంటే 1980లో 29 (11.8%) మహిళలు ఉన్నారు. 1976 నుంచి 1993 వరకు 73% మినహా ప్రతీసారి రాజ్యసభలో మహిళల ప్రాతినిధ్యం 9.8 శాతానికి మించి ఉంది. 73, 74 రాజ్యాంగ సవరణల తరువాత స్థానిక సంస్థలలో స్త్రీలు ప్రాతినిధ్యం.

స్థానికసంస్థలలో స్త్రీలకు 1/3 వంతు రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగానికి చేసిన 73, 74 సవరణ ద్వారా స్త్రీలకు రాజకీయాలలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పాల్గొనే అవకాశాన్ని మరింతగా పెంచాయి.

1992లో చేసిన ఈ రెండు రాజ్యాంగ సవరణలు మహిళలకు గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలకు 30% సీట్లను మహిళలకు రిజర్వ్ చేసి భారత రాజకీయాలలో చరిత్ర సృష్టించాయి. ఈ రిజర్వేషన్ల వల్ల దాదాపు 10 లక్షల మహిళలు నాయకులుగా ఎంపిక కావడమే కాక నిర్ణయం తీసుకొనే స్థానాలను కలిగి ఉండే అవకాశం కలిగింది.

పై విషయంలో అధ్యయనం ద్వారా మహిళలు ప్రధానంగా ఈ క్రింది కారణాల ద్వారా భారత రాజకీయాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొనలేక పోతున్నారు. స్వాతంత్ర్య ఉద్యమకాలంలో స్త్రీల హోదా రాజ్యాంగంలో స్త్రీలకు అన్ని రంగాలకు సమాన అవకాశాలను కల్పించడం, వారిపట్ల వివక్షతను నిషేధించడమే కాక కొన్ని నిబంధనలు వారికి అనుకూలంగా చేసింది. కాని స్వాతంత్ర్యం తరువాత ఈ ఉత్సాహం క్రమంగా తగ్గి వారి అభ్యున్నతికి ఉద్యమాలే రాకపోవడం వల్ల మన సమాజంలో స్త్రీల పరిస్థితి దిగజారడం ఫలితంగా రాజకీయాలలో స్వల్పంగా పాల్గొనడం జరుగుతుంది.

కొన్ని సాంఘిక, ఆర్థిక, కారణాల వల్ల మన సమాజంలో స్త్రీలు బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధ్యాపంలో కుమారుల సంరక్షణలో ఉండాలన్న అభిప్రాయాన్ని కలిగిఉండటం, అలాగే మత వ్యవస్థలో కూడ స్త్రీలపై ఉన్న మరొక ఆంక్ష, అన్ని మతాల ప్రవక్తల పురుషులే కావడం వల్ల మతం కూడా మహిళలను పురుషాధిక్యాన్ని అంగీకరించమని కోరుకుంది.

ఆస్తిపై పురుషులకే వంశపారంపర్య హక్కు ఉండటం వల్ల పురుషాధిపత్యం కొనసాగుతున్నది. ఆస్తి విషయంలో మహిళలను చట్టం చాలా మూలన ఉంచింది. దీని ఫలితంగా స్త్రీలకు రక్షణ తగ్గింది. రక్షణ తగ్గడం వల్ల పురుషులపై ఆధారపడటం పెరిగింది. తగినంత విద్య, ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల మహిళల పరిస్థితి మరింతగా దిగజారింది.

స్త్రీలు ప్రజారంగంలో, రాజకీయాలలో చురుకుగా పాల్గొనాలంటే విద్యా, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్తోమత పెంచడం, అన్నింటికంటే ముఖ్యంగా సామాజిక విలువలలో మార్పు తీసుకురావలసి ఉంటుంది. అప్పుడే స్త్రీలు అన్ని రంగాలలో ఉత్సాహంగా పాల్గొని దేశ ప్రగతికి పాటుపడగలుగుతారు. తనవంతు సహాయాన్ని కూడా అందించే అవకాశం ఉంటుంది.

*- తె.అ.*

# పోషకాహార లోపాన్ని తరిమే 'ఆహార భద్రత'



**దేశమంటే మట్టి కాదోయ్ - దేశమంటే మనుషులోయ్ తిండి గలిగితే కండ కలదోయ్ - ఈసురోమని మనుషులంటే దేశమేగతి బాగుపడునోయ్ అన్న గురజాడ వ్యాఖ్యలు నిత్య సత్యాలు, మానవుని కనీస అవసరాలలో ప్రథమం ఆహారమే. దేశంలోని జనాభా ఉత్తేరితమై, ఉత్పాదకత సాధించాలంటే ముందుగా ఆహార భద్రతను సాధించాలి.**

పోషక విలువలతో సమ్మిళిత ఆహార పదార్థాలతో తగు పరిమాణంలో అందజేసేదే సమతుల్య ఆహారం, ప్రపంచ దేశాలలో అంతగా అభివృద్ధి చెందిన దేశాలలో ఆకలి చావులు, పౌష్టికాహార లోపాలు, దారిద్ర్యం వంటి సాంఘిక సమస్యలు నేటికీ మానవాళిని పట్టి పీడిస్తున్నాయి. ఆఫ్రికా ఖండంలోని సోమాలియా, ఉగాండా, కెన్యా వంటి దేశాలు నేటికీ ఆర్థికంగా సంపన్న దేశాలవైపు చేయి చాస్తూ, వాటి కారుణ్యంపై ఆధారపడి, జీవిస్తున్నాయి.

జాతీయ ఆహార సర్వే (2006) ప్రకారం 42 శాతం బాలలు వయసుకు తగ్గ బరువు లేకపోగా, వీరిలో 50 శాతం శిశుమరణాలకు పౌష్టికాహార లోపమే ప్రధాన కారణం. దేశంలోని 3 సం.లలో పిల్లలలో 79 శాతం మంది, స్త్రీలలో 56 శాతం, గర్భిణీ స్త్రీలు 58 శాతం, గ్రామీణ గిరిజన స్త్రీలలో 60 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రపంచంలో నమోదౌతున్న ఐదేళ్లలోపు చిన్నారుల మరణాలలో అత్యధికం మనదేశంలోనే అంటే అతిశయోక్తి కాదు వీరిలో ప్రతీ వెయ్యి మందిలో 48 శాతం శిశువులు కళ్ల ముందే లోకాన్ని వీడుతున్నారు. దేశంలో లక్షకు 212 మంది స్త్రీలు ప్రసవ సమయంలో మరణిస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి 47 శిశుమరణాలు సంభవిస్తున్నాయి.

మనదేశంలో ఇంతటి దారుణమైన ఆరోగ్య పరిస్థితి ఉందా అంటే, ఉందనే చెప్పాలి. దేశంలో సుసంపన్న వర్గాలకు, దారిద్ర్య వర్గాలకు ఉండే వ్యత్యాసం ఆర్థిక, సంఘిక పరంగా చాలా ఎక్కువే అని చెప్పాలి. ఉచిత భోజన సదుపాయాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా అంత్యోదయ, అల్పాదాయ వర్గాల బాలలు, రక్తహీనత, చర్మ వ్యాధులు, రికెట్స్, రేచీకటి, ఏలికపాములు, నంజువ్యాధి, ఇతర పోషకలోప వ్యాధుల బారిన పడుతున్నారు.

రక్తహీనత: రక్తహీనత అంటే హిమోగ్లోబిన్ తగిన పాళ్లలో అనగా డెసి లీటరుకు రక్తానికి 10-13 గ్రాములు లేకపోవటం. పేదరికం అనుభవించే కుటుంబాలలో ఈ రక్తహీనత వ్యాధి ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఆయా కుటుంబాలు చింతచారు. మిరపకాయ పచ్చడి, అన్నం లేదా తృణధాన్యాలు మాత్రమే భుజిస్తున్నారు. పాలు, పండ్లు, పప్పుధాన్యాలు గ్రుడ్లు, కూరగాయలు తక్కువగా తీసుకుంటారు. కడుపులో పిండం పెరుగుతున్నా భోజనంలో ఏమాత్రం మార్పు ఉండదు. పిల్లల శరీరాలు సన్నబడి, ఎముకల గూళ్ళు కనపడుతూ ఉంటాయి.

ఆడపిల్లలకు 15, 16 సంవత్సరాల లోపే పెళ్ళి చేయటం, సంవత్సరం తిరిగే కల్లా నగటు ఆడపిల్లలు తల్లిగా మారటం, గర్భధారణకు వారి శరీరం సహకరించకపోవటం, కాన్పు కాన్పుకూ ఎడం పాటించకపోవటం ఇత్యాది కారణాల వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ పూర్తిగా పడిపోయే అవకాశం ఉంది. బెల్లం, ఆకుకూరలు, డ్రైఫ్రూట్స్, ఆపిల్, అరటిపండు, శనగలు వంటి వానిలో ఇనుము పుష్కలంగా ఉంటుంది కనుక వీనిని భుజిస్తే రక్తహీనతను నివారించవచ్చు.

**- అపార్డ్**

# గ్రామపంచాయతీలో ఆడిట్, సర్‌చార్జీలు

**గ్రామ పంచాయతీ కార్యక్రమాలు, తీర్మానాలు, ఆర్థిక లావాదేవీలు మొదలైనవన్నీ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్నాయా లేదా అని తెలుసుకోవడమే ఈ ఆడిట్ ముఖ్య ఉద్దేశ్యం. ఆ విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన వాటిపై అభ్యంతరాలు లేవనెత్తి, వాటికి సమాధానాలు రాబట్టి జరిగిన నష్టాన్ని భర్తీ చేసే ప్రక్రియ ఆడిట్ ద్వారా జరుగుతుంది.**

ఆడిట్ అధికారి గ్రామపంచాయితీ గత సంవత్సరపు లెక్కలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 3వ క్వార్టరు పూర్తయ్యే లోపు ఆడిట్ చెయ్యాలి. గ్రామపంచాయతీ ఆడిట్ ద్వారా తాను కనుగొన్న లోపాలను పూర్తి సమాచారంతో ఆడిట్ జరిగిన రెండు నెలలలోగా ఆడిట్ రిపోర్టు ద్వారా అందజేయాలి. ఆడిట్ అధికారి ఇచ్చిన ఆడిట్ నివేదికను



గ్రామపంచాయితీ సమావేశంలో చర్చకు పెట్టాలి. ఆడిట్ నివేదికలోని అభ్యంతరాలకు తగు సమాధానాలను తయారు చేసి ఆడిట్ అధికారికి సమర్పించాలి. అట్టి సమాధానాల పట్ల అధికారి సంతృప్తి చెందితే అభ్యంతరం తొలగిపోతుంది. లేనిచో అట్టి ఆడిట్ అభ్యంతరాల వల్ల వచ్చిన నష్టాలకు కారకులైన వారి పేరిట ఆడిట్ అధికారులు సర్‌చార్జ్‌లను జారీ చేస్తారు.

### ఆడిట్ అభ్యంతరాలకు కారణాలు

ఆడిట్ అభ్యంతరాలు చాలా వరకు అకౌంట్స్‌ను, రిజిష్టర్లను ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా, సక్రమంగా నిర్వహించకపోవడం వలన సంభవిస్తుంటాయి. వాటికి గల కారణాలను పరిశీలిద్దాం.

**1. బడ్జెట్‌లో చూపబడిన దానికన్నా ఎక్కువ ఖర్చు చేయడం లేదా అసలు బడ్జెట్‌లో చూపకుండానే ఖర్చు చేయడం**

ఎ. జి.ఓ.ఎమ్.ఎస్.ఎం. 69, పి.ఆర్. తేదీ. 29.02.2000 నియమాల ప్రకారం బడ్జెట్ తయారు చేయకపోవడం, ప్రతి పద్దు కింద ఖర్చు నిమిత్తం అవసరమైన కేటాయింపు చేయకపోవడం.

బి. ప్రతీ ఓచరులోను ఆ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రావిజను, ప్రస్తుత బిల్లు వరకు అయిన ఖర్చు, ఇప్పటి బిల్లుతో సహా అయిన ఖర్చు, బడ్జెట్ ప్రావిజనులోని బ్యాలన్స్ చూపకపోవడం.

సి. బడ్జెట్ కేటాయింపు లేనప్పుడు లేదా చాలినంత బడ్జెట్ కేటాయింపులు లేనప్పుడు నిధుల పునర్వినియోగానికి తగిన అనుమతి తీసుకోకపోవడం.

**2. ప్రత్యేకింపబడిన నిధుల పై (ఇయర్ మార్క్‌డ్) అభ్యంతరాలు**

(జి.వో.యం.యస్.నెం. 156. పి.ఆర్ ఆర్.డి. (రూల్స్) తేది. 3.5.2000)

1. ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య చట్టంలోని సెక్షను 25 ప్రకారం (ఆంధ్ర ప్రాంతంలో) విధించిన పన్నులను వేరే పనులకు మళ్ళించడం.
2. సెక్షను 60(3) ప్రకారం వ్యవసాయ భూములపై ప్రత్యేక అవసరాలకు విధించిన పన్నును నిర్దేశించిన పనులకు ఖర్చు చేయకుండా ఇతర అవసరాలకు మళ్ళించడం.
3. సెక్షను 71 ప్రకారం విధించిన ప్రత్యేక పన్నులు (వినియోగ రుసుములు) నిర్దేశించిన పనులకు ఖర్చు చేయకుండా ఇతర అవసరాలకు మళ్ళించడం.
4. గ్రాంటు మళ్ళింపు
5. ప్రత్యేక వర్గాలకు కేటాయించిన నిధులను వాటికి ఖర్చు చేయకుండా ఇతర పనులకు మళ్ళించుట.

**3. అవసరానికి మించి నిధులను డ్రా చేయడం మరియు పంపిణీలో జాప్యం**

జి.ఓ.యం.ఎస్.నెం. 496 పంచాయతీరాజ్ రూల్ 22,23 ప్రకారం గ్రామపంచాయతీ సాధారణ నిధులను, సర్పంచు చెల్లింపుల నిమిత్తం మాత్రమే డ్రా చేయాలి. సొంత చెక్కులపై నిధులను డ్రా చేసి, చెల్లింపుదారులు లభ్యం కాకపోవడంలాంటి కారణాలను చూపుతూ డబ్బును తన దగ్గరే ఉంచుకోవడం వలన ఆడిట్ అభ్యంతరాలు తలెత్తుతాయి.

**4. సిబ్బంది జీత భత్యాలకు సంబంధించిన అభ్యంతరాలు**

జీత భత్యాల బిల్లులో సంబంధిత పోస్టుశాశ్వతమా / తాత్కాలికమా అన్నది చూపకపోవడం. జీతాల నుండి మినహాయింపులు చేసి సంబంధిత శాఖలకు చెల్లించకపోవడం.

**5. వస్తువులు/స్టేషనరీ మొదలైనవి కొనుగోలు సంబంధించి తలెత్తే అభ్యంతరాలు**

- తగిన మంజూరు లేకుండా నిర్దేశితమైన నిధులు రికార్డు చేయకుండా, నిర్దేశిత సాంకేతిక సిబ్బంది అనుమతి లేకుండా బిల్లులు చెల్లించడం.
- ప్రభుత్వంచే ఆమోదం పొందిన సహకార సంస్థల నుండి కొనుగోలు చేయకపోవడం.
- అవసరమైన చోట టెండర్‌లను పిలవకపోవడం.
- కాంట్రాక్టు ద్వారా కుదుర్చుకొన్న రేట్లు స్థానిక మార్కెట్ రేట్ల కంటే అధిక స్థాయిలో వున్నప్పుడు.
- కొనుగోలు చేసిన వస్తు సామాగ్రిని స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేయకపోవడం.
- వస్తుసేవల సరఫరా దారులకు అడ్వాన్సులు చెల్లించడం.

### 6. పనుల నిర్వహణలో తలెత్తే అభ్యంతరాలు

- పరిపాలన, సాంకేతిక పరమైన అనుమతులు పొందక పోవడం.
- స్థలం స్వాధీనం జరగకుండా పనిని ప్రారంభించడం.
- టెండర్లలను పిలవకపోవడం, అతి తక్కువగా కోట్ చేసిన టెండర్లను సరైన కారాణాలు చూపించకుండా తిరస్కరించడం.
- చెక్ మెజర్‌మెంట్ లేకుండా జరిగిన పనికి చెల్లింపులు చేయడం.
- ఆడిట్ సందర్భాలలో కొలతలు పుస్తకాలు (మేజర్‌మెంట్ బుక్స్) మరియు అంచనాలను సమర్పించకపోవడం.
- వాస్తవ పని విలువ కన్నా హెచ్చు మొత్తంలో చెల్లింపులు చేయడం మరియు అనుమతి లేని చెల్లింపులు చేయడం.
- పనిని అసంపూర్తిగా నిలిపివేయడం వల్ల వ్యయం పెరగడం.
- మస్టర్ రోల్ ప్రకారం జరిగిన చెల్లింపులకు సంబంధించి తగిన అక్విటెన్సులను పొందకపోవడం.
- నిర్మాణం చేసిన ఆస్థిని ఎందు నిమిత్తం నిర్మించారో అందులకు వినియోగించక పోవడం.

### 7. రిజిష్టరులను లోపభూయిష్టంగా నిర్వహించడం

గ్రామపంచాయతీ నిర్వహించవలసిన రిజిష్టర్లలను 496 పంచాయతీ రాజ్, తేదీ. 11.6.1966, జి.వో.యం.యస్. నెం 172, తేదీ. 16.05.2005 ప్రకారం నిర్దేశించింది. క్రింద పేర్కొన్న రిజిష్టరులను గ్రామపంచాయితీ సక్రమంగా నిర్వహించడంలేదని గమనించడమైనది.

1. నగదు పుస్తకం (క్యాష్ బుక్)
2. పన్నుల వసూలు రిజిష్టరు
3. లైసెన్సు రుసుము రిజిష్టరు
4. మిస్‌లేనియస్ డిమాండ్ రిజిష్టర్
5. ఆదాయాన్నిచ్చే రిజిష్టరు
6. రోజువారి వసూలు రిజిష్టరు
7. మిసిల్లేయనియస్ బిల్ రిజిష్టరు (బడ్జెటు అప్రొప్రియేషను రిజిష్టరు) మొదలైనవి
8. చట్ట రిజిష్టరు
9. బిల్స్ పాస్డ్ రిజిష్టర్
10. ధర్మాదాయ ట్రస్టుల రిజిష్టరు
11. టూల్స్ మరియు ప్లాంట్స్ రిజిష్టరు
12. ఆడిట్ రిజిష్టరు
13. బడ్జెటు పద్దుల కేటాయింపుల రిజిష్టరు

సాధారణంగా ఆడిట్ ఆక్షేపణలను ఈ క్రింది విధంగా ఉంటాయి.

### 1. లెక్కలలో తేడాలు (కోడ్.నెం.1)

1. సాంవత్సరిక లెక్కల ముగింపు నిలువకు, నగదు పుస్తకం ముగింపు నిలువకు తేడా ఉండడం.
2. నగదు పుస్తకములోని ముగింపు నిలువకు, ట్రెజరి పాస్ బుక్ ముగింపు నిలువకు తేడా ఉండడం.
3. నెల వారి సంగ్రహం ఖజానా పాస్ బుక్‌లో నమోదు చేయకపోవడం వలన పాస్ బుక్కుకు, పంచాయితీ క్యాష్‌బుక్కులోని ముగింపు నిలువలలో తేడా ఉండడం.
4. డిమాండు రిజిష్టర్లలలో చూపబడిన అంకెలకు నగదు పుస్తకంలోని అంకెలకు తేడా ఉండడం.
5. గత ఆడిట్ నివేదికలలో చూపిన తేడాలను సరిచేయక పోవడం.
6. ట్రెజరీ పాసు పుస్తకంలో నమోదు అయిన అంకెలలో తేడా ఉండటం.

### 2. గ్రాంటుల అధిక వినియోగం (కోడ్.నెం. 2)

1. బడ్జెటులో కేటాయించిన దాని కంటే ఎక్కువ ఖర్చు చేయడం.
2. మంజూరైన గ్రాంటు కన్నా ఎక్కువ ఖర్చు చేయడం.
3. గ్రాంటు వస్తుందని, గ్రాంటు రాకున్న ఆ పద్దు క్రింద ఖర్చు చేయడం.
4. రాబోయే సంవత్సరం గ్రాంటును కలుపుకొని ఖర్చు చేయడం.

### 3. గ్రాంటుల మరలింపు (కోడ్.నెం. 3)

1. ఒక పథకం కొరకు మంజూరైన గ్రాంటును మేరొక పనికి ఖర్చు చేయడం.
2. ఒక పథకం కొరకు మంజూరైన గ్రాంటును నిధుల విడుదల కాకముందే ఖర్చు చేయడం.
3. బిల్లులో తగ్గించిన ఆదాయపు పన్ను, అమ్మకం పన్ను, వ్యాట్ ఇతర సంబంధిత శాఖకు చెల్లించకుండా వేరే వాటికి ఖర్చు చేయడం.

### 4. గ్రాంటుల పూర్తిగా వినియోగం కాకుండుట (కోడ్.నెం. 4)

1. గ్రాంటులు ట్రెజరీ నుండి డ్రా చేయకపోవడం, డ్రా చేసినా వినియోగించక పోవడం.
2. గడువు ముగిసే వరకు పూర్తిగా వినియోగించక పోవడం.
3. గడువు ముగిసిన తర్వాత మిగులు నిధులను తిరిగి జమచేయక పోవడం.
4. గడువు ముగిసిన తర్వాత వినియోగించని మిగులు నిధులను వాడుకొనుటకు అనుమతి కోరకపోవడం.

### 5. గ్రాంటుల అక్రమ వినియోగం (కోడ్ నెం. 5)

1. మరమ్మత్తుల కొరకు విడుదలైన నిధులను కొత్త పనులకు వాడలం.
2. శాశ్వత పనులకు వినియోగించాల్సిన నిధులను తాత్కాలిక పనులకు వాడటం.
3. ప్రత్యేక పనికి వినియోగించాల్సిన నిధులను వేరే వాటికి వాడటం.
4. అడ్వాన్సులు మంజూరీ చేసి వాటి సర్దుబాటు విషయం మరవడం.
5. నిషేధించిన వాటికి ఖర్చుచేయడం.
6. సమర్ధ అధికారి ఆమోదం లేనిదే ఖర్చు చేయడం.

### 6. ప్రత్యేకమైన పనికి కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండుట. (కోడ్. నెం. 6)

1. ప్రత్యేక పనుల కొరకు విధించిన పన్నులను వాటికి గాక ఇతరాలకు ఖర్చు చేయటం.

### 7. బకాయిలు వసూలు చేయకుండుట (కోడ్.నెం. 7)

1. పంచాయతీల పన్నులు, రుసుములు, అద్దెలు, వేలముల బకాయిలు వసూలు చేయకపోవడం వలన పంచాయతీకి నష్టం వాటిల్లుట.
2. బకాయిలు, ఇతర వసూలు తగిన చర్యలు తీసుకోకపోవడం. జప్తు వారంటు జారీ చేయకపోవడం. కోర్టులో దావా వేయకపోవడం.

3. పనిముట్లను, ఇతర యంత్రాలను, గుత్తేదారుకు ఇచ్చి, వాటి అద్దె వసూలు చేయకపోవడం.

**8. అడ్వాన్సులు సర్దుబాటు చేయకుండుట. (కోడ్.నెం. 8)**

1. ఉద్యోగులకు చెల్లించిన పండుగ అడ్వాన్సులు, ఇతర అడ్వాన్సులు తిరిగి రాబట్టక పోవడం.
2. వస్తువుల కొనుగోలు కొరకు ఇచ్చిన, తీసుకున్న అడ్వాన్సులు తిరిగి సర్దుబాటు చేయక పోవడం.
3. కంట్రాక్టర్లకు చెల్లించిన అడ్వాన్సులు బిల్లు చెల్లింపు సమయంలో సర్దుబాటు చేయక పోవడం.
4. అడ్వాన్సులు తీసుకొని బిల్లులు సర్దుబాటు సమయంలో మిగులు సొమ్మును తిరిగి జమచేయకపోవడం.

**9. నియమాల ఉల్లంఘన (కోడ్.నెం. 9)**

ఎ. నియమాలను అనుసరించకపోవడం.
బి. విధులను నిర్లక్ష్యం చేయడం.
సి. కొనుగోలు నియమాలు పాటించక పోవడం. డి. నియమాలకు విరుద్ధంగా సిబ్బందిని నియమించడం.

*ఎ. నియమాలను అనుసరించకపోవడం.*

1. పరిపాలన, సాంకేతిక అనుమతులు లేకనే పని ప్రారంభించటానికి ఉత్తర్వులు జారీ చేయుట.
2. మెజరుమెంటు, చెక్ మెజరుమెంటు చేయకనే పని చేసిన వాటికి బిల్లులు చెల్లించుట.
3. డిపాజిట్లు పరిశీలించకుండానే తిరిగి చెల్లించుట
4. అడ్వాన్సులు రిజిష్టరులో నమోదు చేయకుండానే అడ్వాన్సులు చెల్లించుట.
5. పన్ను విధించుటలలో అవకతవకలు మరియు వాటి వసూలు

*బి. విధులను నిర్లక్ష్యం చేయడం.*

1. సంస్థ పథకాల అమలులో సిబ్బందిని సరిగా వినియోగించక పోవడం.
2. ఆస్తులను కాపాడుటలో సరైన సమయంలో చర్య తీసుకోలేక పోవడం.
3. సమయానుసారంగా వేలములు నిర్వహించక పంచాయతీకి నష్టం తీసుకురావడం.
4. సంస్థకు వ్యతిరేకంగా వేసిన కోర్టు కేసులకు నిర్ణీత సమయంలో స్పందించక పోవడం.
5. చట్ట ప్రకారం చేయవలసిన విధులను విస్మరించడం.

*సి. కొనుగోలు నియమాలు పాటించకపోవడం.*

1. వస్తువులు మరియు ఇతర సేవల కొనుగోలులో కొటేషనులు/టెండర్లు తీసుకోక పోవడం.
2. అవసరాలను నిర్ధారణ చేయక అవసరానికి మించి కొనుగోలు చేయడం.
3. ప్రభుత్వం ఆమోదించిన సంస్థలను కాదని కొనుగోలు చేయుట.
4. రాష్ట్రంలో ఉన్న సంస్థలలో దొరుకు వస్తువులను కాదని రాష్ట్రేతర సంస్థల నుండి కొనుగోలు చేయడం.
5. లబ్ధిదారుల వాటాను రాబట్టక ముందే కొనుగోలు చేయడం.
6. కొనుగోలులో ఆర్డరు ఇచ్చిన వస్తువులను తీసుకొనక ముందే, వాటి నాణ్యత పరిశీలించక ముందే చెల్లింపులు చేయడం.
7. అవసరానికి మించి కొనుగోలు చేయడం.

*డి) నియమాలకు విరుద్ధంగా సిబ్బందిని నియమించడం.*

1. 1994 లోని 2వ చట్టంలోని నియమాలకు వ్యతిరేకంగా సిబ్బందిని నియమించుట.
2. సిబ్బంది నియామక నియమాలను పాటించకపోవడం.

**10. మినహాయింపులు సంబంధిత శాఖలకు చెల్లించకుండుట (కోడ్.నెం. 10)**

1. బిల్లులో ఆదాయం పన్ను
2. అమ్మకపు (వ్యాట్) పన్ను
3. సీవరేజి రుసుము
4. గ్రూపు ఇన్సూరెన్సు
5. ఎ.పి.జి.ఎల్.ఐ.
6. జి.పి.ఎఫ్ లు కొత్త విధించి, సంబంధిత శాఖకు పూర్తిగా గానీ, కొంత గానీ చెల్లించకపోవడం.
7. ఇచ్చిన అడ్వాన్సులను బిల్లుల నుండి మినహాయించకపోవడం.
8. ఆదాయపు పన్ను మినహాయించ లేదు.
9. అమ్మకపు పన్ను మినహాయించ లేదు.
10. సీనియరేజ రుసుము మినహాయించ లేదు.
11. ఆదాయపు పన్ను మినహాయించ లేదు.
12. జి.ఐ.ఎస్. మినహాయించ లేదు.
13. ఎ.పి.జి.ఎల్.ఐ. మినహాయించ లేదు.
14. జి.పి.ఎఫ్ మినహాయించ లేదు.
15. ఉద్యోగుల సంక్షేమనిధి మినహాయించ లేదు.
16. గ్రంథాలయ సెస్సు జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించలేదు.

**11. రికార్డులు చూపించకుండుట (కోడ్.నెం. 11)**

1. వోచర్లు చూపించక పోవడం.
2. సంబంధించిన రికార్డులు, రిజిష్టర్లు చూపించక పోవడం.
3. స్టాకు రిజిష్టర్లు చూపించక పోవడం.
4. వాహన లాగా బుక్కులు చూపించక పోవడం.
5. వాడిన రసీదు పుస్తకాలు చూపించక పోవడం.
6. సర్వీసు పుస్తకం చూపించక పోవడం.

**12. అక్రమాలు, అవకతవకలు (కోడ్.నెం. 12)**

1. వసూలు చేయబడిన రొక్కము నగదు పుస్తకంలో చేర్చకుండడం.
2. వసూలు చేయబడిన రొక్కమును కొంత మాత్రమే నగదు పుస్తకంలో చేర్చడం.
3. సెల్ఫ్ చెక్కుల ద్వారా డబ్బు ట్రెజరీ నుండి తెచ్చి క్యాష్ బుక్కులో నమోదు చేయకపోవడం.
4. రోజువారీ వసూలు చేసిన పన్నులు, ఫీజుల మొత్తాలను సక్రమంగా ట్రెజరరీ నందు జమచేయకపోవడం.
5. చెల్లించబడని సొమ్ము సంబంధిత ఖాతాకు జమచేయక పోవుట.
6. బిల్లుల కంటే ఎక్కువ డబ్బు డ్రా చేయడం.
7. వోచరు లేక సరిఅయిన వోచరు లేకుండానే డబ్బు డ్రా చేయడం.
8. చలానులో నమోదైన అంకెలను దిద్దుట.
9. బ్యాంకులో జమచేయబడినట్లు క్యాష్ బుక్కులో చూపి,

తప్పుడు చలానులను చూపడం లేక చలానులు లేక పోవడం.

10. ఒకే బిల్లుకు రెండుసార్లు డబ్బు డ్రా చేయడం.
11. మినహాయించిన వాటిని సంబంధిత పద్దుకు జమచేసేందుకు సెల్ఫ్ చెక్ రాసి దానిని సంబంధిత ఖాతాకు జమయేయకపోవడం.
12. తప్పుడు కూడికలతో ఎక్కువ మొత్తమును డ్రా చేయడం.
13. డిమాండు డ్రాఫ్టులు, నగదును లెక్క చూపక పోవడం.

**13. అధిక చెల్లింపులు (కోడ్.నెం. 13)**

1. కొనుగోలులో ఒప్పందం చేయబడిన రేట్ల కన్న ఎక్కువ రేట్లకు చెల్లింపులు చేయడం.
2. రవాణా బత్తెముల చెల్లింపులలో అర్హతకు మించిన రేట్లను ఉపయోగించడం.
3. వర్కు బిల్లుల చెల్లింపులలో పనిని ఎక్కువగా లెక్కించడం ద్వారా అధిక చెల్లింపులు చేయడం.
4. వర్కు బిల్లుల చెల్లింపులలో కూడికలు తప్పుగా చేయడం ద్వారా అధిక చెల్లింపులు చేయడం.
5. శాఖాపరంగా సరఫరా చేయబడిన వాటి ధరను బిల్లు నుండి మినహాయించక పోవడం.
6. అనుమతించిన దాని కంటే ఎక్కువగా, అనుమతించిన గడువు దాటి చెల్లింపులు చేయటం.
7. వర్కు బిల్లులలో ఇదివరకు చెల్లించిన మొత్తమును మినహాయించక పోవడం.
8. ఏరియర్స్ బిల్లులలో ఇదివరకు చెల్లించిన వాటిని మినహాయించక పోవడం.
9. చేయవల్సిన మినహాయింపులు చేయకుండా బిల్లులను చెల్లించడం.

**14. వృథా ఖర్చులు (కోడ్.నెం. 14)**

1. నిలిపి వేసిన అసంపూర్తి పనులకు చెల్లింపులు చేయడం.
2. నాణ్యతలేని పనులకు చెల్లింపులు చేయడం.
3. భూగర్భ జల నిపుణుల ధృవీకరణ లేనిదే బోరు బావులు తవ్వించి నిరుపయోగమైన బోరు బావులకు చెల్లింపులు చేయడం.
4. నిరుపయోగమైన ఆస్తుల కొరకు ఖర్చు చేయడం.
5. స్టోరు గదిలో నిర్లక్ష్యం వలన సిమెంటు తడిసి గడ్డకట్టుట, బిట్యుమెన్ కరిగిపోవుట, స్టీలు తుప్పు పట్టుట.
6. సావనీరులు, బుకులెట్లు ముద్రించుట, స్వాగత తోరణాలు, బ్యానరులు వేయించుట.
7. అవసరం లేకున్నను అధికంగా కొనుగోలు చేయడం.

**15. నగదును / స్టోరు గది స్టాకు లెక్క సరిగా వ్రాయకుండుట (కోడ్.నెం. 15)**

1. ఉద్యోగుల బదిలీ సమయంలో నగదు నిలువను అప్పగించక పోవుట.
2. ముగింపు నిలువుగా చూపిన మొత్తంను తదుపరి ప్రారంభ నిలువగా చూపకపోవుట.
3. కొనుగోలు చేసిన వాటిని స్టాకు రిజిష్టరులో నమోదు చేయక పోవుట.
4. చెడిపోయిన విడి భాగాలను సరియైన పద్ధతిలో విక్రయించక పోవుట.
5. శాఖాపరంగా చేసే పనులకు సరఫరా చేసిన వాటిలో మిగిలిన వాటిని తిరిగి స్టాకు రిజిష్టరులో నమోదు చేయకుండుట.
6. తప్పుడు నిలువలను చూపుట వలన నష్టం వాటిల్లుటం.
7. స్టాకు రిజిష్టరులో నమోదు చేసిన సంఖ్యకు భౌతికంగా ఉన్న సంఖ్యకు తేడా ఉండుట.

**16. నిధుల వినియోగ పత్రం సమర్పించకుండుట (కోడ్. నెం. 16)**

1. గ్రాంటు వినియోగం జరిగినప్పటికీ దాని వినియోగ పత్రాన్ని సమర్పించకుండుట.
2. గడువు ముగిసినను గ్రాంటు వినియోగం పూర్తికాకున్నను, దానిని మంజూరు చేసిన వారికి తిరిగి పంపకుండుట.
3. వినియోగ ధృవీకరణ పత్రంను ఆడిట్ అధికారి ధృవీకరించుకుండా సమర్పించుట.

**17. సర్‌చార్జీ చేసిన సొమ్మును రాబట్టకుండా ఉండుట (కోడ్.నెం. 17)**

సర్‌చార్జీ చేయబడిన మొత్తంను రాబట్టకుండటం.

**18. ఇతరములు (కోడ్.నెం. 18)**

పైన చూపబడినవి కాకుండా ఇంకా ఏమైన ఉన్నచో వాటిని అనగా రిజిష్టర్ల నిర్వహణ సరిగా లేనటు వంటివి.

**19. ఆక్షేపణల పరిస్థితి (స్టేటస్) (కోడ్.నెం. 19)**

ఇదివరకు గల ఆక్షేపణల వివరాలు వాటికి జవాబుల సమర్పణ, ఉపసంహరణ మొదలగునవి

**20. ఆదాయం, వ్యయముల (కోడ్.నెం. 20)**

గ్రామపంచాయితీ ఆదాయ వ్యయములు వివరాలు

**21. ఉద్యోగుల వివరాలు (కోడ్.నెం. 21)**

గ్రామపంచాయితీలో పనిచేయుచున్న సిబ్బంది వివరాలు, అనుమతుల వివరాలు చూపబడతాయి.

**22. చెక్కులు, డిమాండు డ్రాఫ్టులు వచ్చిన వాటిని నగదు ఖాతాలో జమ చేయకపోవడం. (కోడ్.నెం. 22)**

గ్రామపంచాయితీకి వచ్చిన డిమాండు డ్రాఫ్టులు, చెక్కులు మొదలగు వాటిని సమయంలోగా బ్యాంకులో వేయనందున పంచాయతీకి నష్టం వాటిల్లినచో వాటి వివరాలు.

### ఆడిట్ రిపోర్టు వచ్చిన తరువాత ఏమి చేయాలి?

ఆడిట్ నివేదిక వచ్చిన తరువాత ఆక్షేపణలతో పేర్కొన్న వాటిని సరిచేయటానికి చర్యలు చేపట్టాలి.

☆ ఆక్షేపణలకు తీసుకొన్న చర్యలను వివరించుతు జవాబులు 2 నెలలలోగా రాయాలి.

☆ గ్రామపంచాయతీ ఆమోదించిన తరువాత వాటిని పంచాయతీ గ్రామీణాభివృద్ధి అధికారి ద్వారా మైనరు పంచాయతీ అయితే డివిజనల్ పంచాయతీకి, మేజరు గ్రామపంచాయతీ అయితే జిల్లా పంచాయతీ అధికారికి పంపించాలి.

☆ జిల్లా పంచాయతీ అధికారి గారు, డివిజనల్ పంచాయతీ అధికారి తమ రిమార్కుల తో జిల్లాలోని స్టేట్ ఆడిట్ అధికారికి పంపిస్తారు.

☆ కార్యదర్శి గాని సర్పంచు గాని ఆడిట్ అభ్యంతరాలపై పంపించిన చర్య తీసుకున్న నివేదికను జిల్లా స్టేట్ ఆడిట్ అధికారి సంతృప్తి

చెందనిచో మరికొంత వివరణ ఇవ్వవలసినదిగా కోరువచ్చును, సంతృప్తి చెందినచో అట్టి ఆక్షేపణలు తొలగించబడును.

- ☆ తొలగించబడని లేక రద్దుచేయబడని ఆక్షేపణలలోని మొత్తంను రాబట్టుకొనటానికి గాను ఆడిట్ అధికారి, అట్టి మొత్తాన్ని ఎందుకు రాబట్టకూడదో వివరించవలసినదిగా బాధ్యులను ప్రత్యేక లేఖ ద్వారా కోరవచ్చును.
- ☆ ప్రత్యేక లేఖ ముట్టిన 4 నెలల లోపల అట్టి ఆక్షేపణలను సరిచేసి అలా సరిచేయబడినదని జిల్లా స్టేట్ ఆడిట్ అధికారికి నివేదిక పంపించాలి.
- ☆ ప్రత్యేక లేఖకు ఇచ్చిన సమాధానంతో జిల్లా ఆడిట్ అధికారి గారు సంతృప్తి చెందనిచో అట్టి మొత్తమును రాబట్టుటకు గాను సర్‌చార్జీ పత్రాన్ని జారీ చేయవచ్చును.

ప్రతి గ్రామపంచాయితీలో కార్యదర్శి, అందుబాటులో లేనందున ప్రతి గ్రామపంచాయతీకి ఆడిట్ ఆక్షేపణల నివేదిక అందగానే, వాటి ఆధారంగా ఆక్షేపణల వివరాలు ఒక వైపు, ఆక్షేపణలకు తీసుకొన్న చర్యలను మరొక వైపు సమాధానాల రూపంలో వాటిని ఒక రిజిష్టరు లో మండల పరిషత్ కార్యాలయంలోని విస్తరణాధికారి (పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి) రాయించాలి. ఆడిట్ నివేధికలో తెల్పిన ఆక్షేపణలలోని తప్పులను సరిచేయాలి. ఆర్థికేతరాలైన ఆక్షేపణలలో తెలిపిన వాటిని ఆడిటు వారు తెలిపిన ప్రకారం రికార్డులను సరి చేయాలి.

ఆర్థిక సంబంధమైన ఆక్షేపణలకు మాత్రం ఆక్షేపణలతో కోరిన విధంగా సరిచేయబడినదని సమాధానాలను తయారుచేసి వాటిని గ్రామపంచాయితీ ఆమోదంతోపై అధికారులకు సమర్పించాలి. గ్రామపంచాయతీ నుండి పంపించిన సమాధానాలను విస్తరణాధికారి (పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి), డివిజనల్ పంచాయతీ అధికారి చేసిన విశ్లేషణ (రిమార్కులు)ను పరిగణలోనికి తీసుకొని తమ రిమార్కులతో జిల్లా పంచాయితీ అధికారి జిల్లా ఆడిట్ అధికారికి పంపిస్తారు. అలా పంపించి సమాధానాల పై పంచాయితీరాజ్ శాఖ అధికారుల విశ్లేషణను సరిచూసి ఆక్షేపణలను రద్దు చేయడం నిర్ణయం తీసుకొంటారు.

### ఆక్షేపణలకు బాధ్యులను నిర్ణయించు విధానం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్మృతి లోని ఆర్టికల్ 273 ప్రకారం చెల్లింపులు చేసేవారిపైనా, చేయమని అనుమతి ఇచ్చిన వారిపైనా బాధ్యత ఉంటుంది. గ్రామపంచాయితీ, కార్యనిర్వాహక అధికారం కల్గిన వారి మధ్య, గ్రామపంచాయతీకి వాటిల్లిన నష్టాన్ని తేల్చుటకు, ఆడిట్ ఆక్షేపణలకు బాధ్యులుగా నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం ముద్రించిన గ్రామపంచాయితీ అకౌంటు మాన్యువల్‌లో వివరించారు.

1. కార్యనిర్వాహణాధికారి (కార్యదర్శి)గాని, లేక కార్యనిర్వహక అధికారం కలిగిన వారు గాని ఏదైనా ఖర్చును చేయతలచి గ్రామపంచాయతీ ముందుంచ దలచుకొన్నపుడు. ఒక నోటు ద్వారా ఈ క్రింది అంశాలను గ్రామపంచాయతీ ముందు ఉండాలి.
   - ఎ) అది గ్రామపంచాయతీ అనుమితించ వచ్చునా లేదా?
   - బి) లేనిచో దానిని అనుమతించుటకు అధికారం గల అధికారి పేరు
   - సి) గ్రామపంచాయతీ ఆ ఖర్చు చేయరాదని ప్రభుత్వ ఆదేశాలు గానీ నియమాలు గానీ ఉన్నచో వాటిని.

   ఒకవేళ కార్యనిర్వాహణాధికారికి తెలియకుండా, ఆక్షేపించదగిన ఖర్చుకు, పనికి గాని గ్రామపంచాయతీ అనుమతి ఇన్తు తీర్మానించినపుడు, అట్టి ఆక్షేపించదగిన ఖర్చును గానీ, పనిని గాని చేయుటకు ముందు, కార్యనిర్వహణాధికారి మంచి చెడులను వివరిస్తూ మళ్ళీ సమీక్షించి తీర్మానించుటకు గాను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకొని రావాలి. అలా చేయనిచో కార్యనిర్వాహణాధికారి స్వయంగా ఆక్షేపించదగిన వ్యయమునకు పూర్తిగా బాధ్యుడు కాగలరు.
2. కార్యనిర్వాహణాధికారి తమ నోటు ద్వారా అట్టి ఖర్చును చేయరాదని, అట్టి ఖర్చుకు అనుమతించుటకు గ్రామపంచాయతీకి అధికారం లేదని తెలియజేసినా కూడా అట్టి ఖర్చును చేయమని గ్రామపంచాయతీ తీర్మానించినప్పుడు, దానిని పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి దానిపై తగిన ఉత్తర్వులు వచ్చే వరకు ఆగాలి. అలా చేయుటకు తగిన సమయం లేనపుడు, అట్టి ఖర్చు చేయటంలో గ్రామపంచాయతీకి ఎలాంటి నష్టం వాటిల్లదని తలచినపుడు, ఆ ఖర్చును చేయవచ్చును. ఇలాంటి సందర్భాలలో నష్టం జరిగినదని తేలితే, తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసినవారు ఆ నష్టానికి బాధ్యులవుతారు.
3. గ్రామపంచాయతీ తన పరిధిలో లేని అంశాలకు, పై అధికారుల అనుమతి తీసుకోవల్సినదిగా తీర్మానించినపుడు కార్య నిర్వాహణాధికారి అలాంటి ఖర్చుచేయుటకు ముందు పై అధికారుల అనుమతి తీసుకోవడంలో విఫలమైతే అలాంటి ఖర్చు ఆ తర్వాత ఆక్షేపించబడినప్పుడు, ఆ నష్టంనకు కార్యనిర్వాహణాధికారి పూర్తిగా బాధ్యత వహించవలసిన యుండును.

ఆడిట్ సమాధానాలను వ్రాయు రిజిష్టర్ల నమూనాలను తర్వాత పేజిలో పొందుపరచనైనది.

### సర్‌చార్జీ సర్టిఫికేట్‌ల జారీ

ఆడిట్ పూర్తయిన తర్వాత లేవనెత్తబడిన అభ్యంతరాలకు గ్రామపంచాయతీ సమర్పించిన సమాధానము సంతృప్తికరంగా లేనప్పుడు, అట్టి అభ్యంతరం ఆర్థికపరమైనది అయినప్పుడు సర్‌ఛార్జ్ జారీ చేసే అవకాశం ఉంది. చట్ట విరుద్ధమైన ఖర్చులకు, అందుకు బాధ్యులైన వారి నుండి రాబట్టుటకు సర్‌చార్జ్ జారీ చేస్తారు. సర్‌ఛార్జీ సర్టిఫికేట్ కోర్టు డిక్రీతో సమానం.

- ☆ సర్‌చార్జీ పత్రాన్ని వ్యతిరేకించిన వారు, సర్‌చార్జీ పత్రాన్ని తీసుకున్నవారు. అట్టి పత్రం ముట్టిన 60 రోజులలోగా ప్రభుత్వంలోని ఆర్థిక విభాగంలోని ప్రిన్సిపల్ కార్యదర్శి గారికి గాని, సంబంధిత ప్రిన్సిపల్ సివిల్ కోర్టునందు గాని అప్పీలు చేసుకొన వచ్చును.
- ☆ అప్పీలు అధికారి ఇచ్చు తీర్పు అంతిమం.
- ☆ కోర్టు తీర్పు తరువాత మాత్రము హైకోర్టుకు అప్పీలు చేసుకొనవచ్చును.

గిరిజన ప్రాంతాలలో పన్నులు సకాలంలో వసూలు చేయనందుకు సర్పంచ్‌లు సర్‌ఛార్జీకి గురౌతున్నందున ఈ ప్రాంతాలలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్‌కు పరిపాలనలో అనుభవం, శిక్షణ లేకపోవటాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీకి ఏ పరిస్థితుల్లో నష్టం వాటిల్లిందో ధృవపత్రంలో విపులంగా పేర్కొనాలని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నది. ◆

# గ్రామీణ మహిళలు, విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపిన రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన

**గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ (ఆర్ఇసి) ప్రారంభించిన రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన గ్రామీణ మహిళల జీవనవిధానం పై సానుకూల ప్రభావాన్ని చూపెడుతున్నట్లు వివిధ పరిశోధనలలో వెల్లడయింది. రాజస్తాన్‌లో దాదాపు 75 శాతం మహిళలు వారి గృహానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన తర్వాతా పొలాలలో పని చేయడానికి వీలవుతున్నదని తెలిపారు.**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 85 శాతం మంది గ్రామీణులు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు వారి గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించిన తర్వాతా, వీధి దీపాలను ఏర్పాటు చేయడం వల్ల జంతువుల నుండి, విషజీవుల నుండి, దోపిడిదారుల నుండి రక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన కింద దేశంలో దాదాపు 96 శాతం విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పరిచారు. అదే విధంగా 77 శాతం పేద గృహాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లను కల్పించారు. ఊళ్లలో విద్యుత్ సౌకర్యం కల్పించడం వల్ల బల్బులు, ఫ్యాన్, టీవీ, సెల్‌ఫోన్ సౌకర్యాలను పొందినట్లు చాలామంది ప్రజలు అభిప్రాయపడ్డారు.

బీహార్‌లో ఒక సర్వే ప్రకారం విద్యుత్‌ను ప్రజలు వెలుగు కోసం 94.9 శాతం, రక్షణ కోసం 89.9 శాతం, సమాచారం కోసం (సెల్‌ఫోన్ వినియోగం) 42.1 శాతం, వినోదం కోసం 52.1 శాతం, ఫ్యాన్లు, ఇతర అవసరాల కోసం 18.4 శాతం మంది వినియోగిస్తున్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించడం వల్ల చిన్నతరహా పరిశ్రమలను కూడా ఏర్పాటు చేశారు. అదే విధంగా విద్యార్థులు కూడా ఎక్కువ సమయం చదువుకోవడానికి ప్రస్తుతం వీలవుతున్నది. వేసవికాలంలో కూడా నాణ్యమైన విద్యుత్తును అందించడం వల్ల విద్యార్థులు లాభం పొందుతున్నారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కూడా ప్రజలు విద్యుత్ సౌకర్యం వల్ల రక్షణ లభించడంతో పాటు, మెరుగైన జీవన విధానం లభించిందని పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ 20 రాష్ట్రాలలో జరిగిన పరిశోధన అనంతరం టెరి, సంబోధి రీసెర్చ్ మొదలగు వారు వెలువరించారు.

**- సి.ఎం.పి.**


# మహిళల వేతనాలలో సమానత్వం ఉండాలి

**ఏ దేశంలో మహిళ గౌరవించబడుతుందో ఆదేశం అన్నీ విధాలుగా పురోభివృద్ధి చెందుతుందంటారు. మహిళలు ఈ సృష్టికి మూల ఉత్పత్తి దారులు కాని వారికే సమానత్వంకరువాయే. ఐక్యరాజ్య సమితి మహిళలకు సమానత్వం కల్పించండి అని గొంతు చించుకొని అరచినా అది ఎవరికి పట్టనట్టుగానే ఉంది. అదే విధంగా సమానమైన పనికి సమానమైన వేతనాలు చెల్లించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ 1947 నుండి చెబుతున్నా, చాల దేశాలలో ఇంకా వేతనాలు చెల్లించడంలో సమానత్వం లేదు. ముఖ్యంగా నిర్మాణరంగం, వ్యవసాయం, కొన్ని పరిశ్రమలలో వేతనాలు చెల్లించేటప్పుడు మగ వారికంటే ఆడవారికి తక్కువ వేతనం చెల్లించడం సర్వ సాధారణమైంది. కారణం ఎన్నో మహిళా కార్మిక సంఘాలు ఈ విషయమై పోరాడినా కూడ వేతనాల్లో వారు సమానత్వం సాధించటం లేదు.**

ముఖ్యంగా భారత దేశంలో శ్రామిక రంగంలో చాలా వరకు అసంఘటిత కార్మికులే. వీరికి పని భద్రత లేదు. ఒత్తిడులున్నపుడు మాత్రం అధికంగా వేతనాలు చెల్లిస్తుంటారు. డిమాండ్ - సప్లయిల సిద్ధాంతం ప్రాతిపదిక మేరకు ఎక్కువ పని లేనప్పుడు తక్కువ వేతనాలను చెల్లించడం జరుగుతోంది. ముఖ్యంగా అవ్యవస్థీకృత కార్మిక రంగంలో సమాన వేతానాలుండవు, కేవలం అనుకూలతలను బట్టి కూలీ చెల్లించుతారు. అవ్య వస్థీకృత రంగంలో ముఖ్యంగా వ్యవసాయ, వ్యవసాధారిత రంగాలలోనే ఈ వ్యత్యాసం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అదే విధంగా గ్రామాలలోని ఇంటి పన్నులు, పొలంపనులకు సమంగా వేతనాలు లేవు. బీడి కార్మికులు ఆకు సేకరించడం, చుట్టలు చుట్టడం, తిరిగి బీడిలు చేయడం లాంటి పనులకు వేతనాల చెల్లింపుల్లో తేడాలున్నాయి. వీటిని కార్మిక సంఘాలు తగ్గించాలని పోరాడినా ఫలితం లేదు. కారణం వేల సంవత్సరాల నుండి వ్యత్యాసాలున్నాయి. అందులో వ్యత్యాసాలు తగ్గించేందుకు ప్రయత్నించినా కూడా అవి యధాలాపంగా కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గ్రామలలో వృత్తి కార్మికుల మధ్య ఈ వ్యత్యాసాలు కొట్ట వచ్చినట్లు కనిపిస్తాయి. వాటిని సంఘటిత శక్తితో సాధించాలి.

మహిళలు వ్యవసాయంలో ప్రముఖ పాత్ర ను పోషించుతూంటారు. కాని వారు తగిన వేతనాలు పొందటం లేదు. నాట్లువేయడం, కలుపుతీత, కోత, నూర్పిడి, నీళ్ళు గట్టడం లాంటి ఎన్నో పనులు పురుషులతో సమానంగా చేసినా, కనీసం వాటికైనా ఆయినా సమానవేతనం ఉండదు. కనుక సమానవేతనాల కోసం మహిళా శ్రామికుల డిమాండ్లు, తీర్చవలసిందే. ప్రజాస్వామ్యంలో అదోక ముఖ్యమైన సామాజిక బాధ్యత

**- సి.ఎం.పి.**




# ఒకే ఏడాది "పునాదిపాడు" గ్రామంకు రెండు పద్మ పురస్కారాలు



**"పునాది పాడు" అనే గ్రామంలో జన్మించిన ఇద్దరు పద్మపురస్కారాలు అందుకోటానికి అర్హత సంపాదించారు. ప్రగతి సాధించటానికి, ప్రతిభ చూపించటానికి పట్టణాలలో పుట్టి పెరగక్కర్లేదని ఆ ఇద్దరూ నిరూపించారు. పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన అనుమోలు రామకృష్ణ, పద్మ శ్రీ అవార్డును ఎంపికైన అనుమోలు శ్రీ రామారావులిద్దరూ పల్లెటూళ్లో జన్మించి, విద్యాబుద్దులనభ్యసించిన వారే. రామకృష్ణ 1939లో జన్మిస్తే, శ్రీ రామారావు 1929 జన్మించారు. ఇద్దరి ఇంటి పేరులు ఒకటే కావటం యాధృచ్ఛికం. అంతే కాదు, ఆ పునాది పాడు గ్రామంలో అనుమోలు ఇంటి పేరుతో చాలా కుటుంబాలున్నాయి. పునాదిపాడు స్థల ప్రభావమో, అనుమోలు ఇంటి పేరు ప్రాధాన్యతో చెప్పలేము గాని ఆ ఇంటి పేరుగల చాలా మంది ఆ గ్రామస్తులు వివిధ రంగాలలో విరాజల్లుతున్నారు. పద్మ భూషన్ పురస్కారానికి ఎంపికైన రామకృష్ణ శాస్త్రి, సాంకేతిక రంగాలలో ఉన్నత ప్రమాణాలు సాధించి గత ఆగస్టులో దివంగతులయ్యారు. పద్మశ్రీ పురస్కారం అందుకోబోతున్న శ్రీ రామారావు ఎనిమిది పదుల వయస్సులో కూడా సామాజిక సేవ, వైద్యరంగాలలో రాణిస్తూ నిరాడంబర జీవితం గడుపుతున్నారు.**

పద్మ పురస్కారాలకు ఎంపిక కావటం ఆషామాషీ విషయం కాదు. వీటిని భారత ప్రభుత్వం ప్రకటిస్తుంది. వివిధ రంగాలలో నిష్ణాతులనిపించుకొన్నవారిని గుర్తించి, పలు పరిశీలనల అనంతరం తుది జాబితా రూపొందించ బడుతుంది. ఈ పురస్కారాలు ఏటా ప్రకటించేవే అయినప్పటికి, ఆ ప్రకటనలకు ముందు అనేక వడపోతలుంటాయి. మొట్టమొదటి ప్రాధాన్యత కలిగింది అన్వేషక (సెర్చ్) కమిటి. వివిధ రంగాలలోని ప్రముఖుల జాబితాను ఈ కమిటీ తయారుచేస్తుంది. ఆ తర్వాత వడపోతల కమిటి (స్క్రీనింగ్) ఆ కమిటీ ఆమోదించిన జాబితా కేంద్ర హోంశాఖకు వెళుతుంది. అక్కడ కూడా వడపోతలు, మార్పులు - చేర్పులు ఉంటాయి. దాదాపు 120 కోట్ల జనాభా కలిగిన సువిశాల భారత దేశంలో కొద్ది మందిని ఎంపిక చేయటం ఆషామాషీ విషయం కాదు. కరకు కత్తులపై నడకలాంటిదే అవినీతి, ఆశ్రిత పక్ష పాతం పాతాళం వరకు వేళ్ళూనుకొన్నా వ్యవస్థలో సెర్చ్, స్క్రీనింగ్ కమిటీలపై అనేక వత్తిడులుంటాయయని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. వాటినన్నింటిని అధిగమించి, అతికష్టం మీద ఏటా గణతంత్రదినోత్సవానికి ముందుగానే పద్మ పురస్కారాల జాబితా

విడుదల అవుతుంది.

ఈ ఏడాది కూడా వివిధ రంగాల్లో అత్యున్నత ప్రతిభా, పాటవాలు కనబరచిన 127 మంది పద్మ పురస్కారాలకు ఎంపికయ్యారు. వారిలో ఇద్దరు పద్మవిభూషణ్‌లు. 24 మంది పద్మభూషణ్‌లు. 101 మంది పద్మశ్రీలు. 28 రాష్ట్రాలు కలిగిన సువిశాల భారతదేశంలో 127 మందికి మాత్రమే పద్మపురస్కారాలు అందుకొనే అవకాశం కలిగిందంటే, ఆ పురస్కారం ఎంతటి అత్యున్నతమైనదో, ఊహించుకోవాలే గాని వివరించటం సాధ్యంకాదు. ఒకో రాష్ట్రానికి 5 కన్నా తక్కువ పురస్కారాలు అందుతాయిన్నమాట. 40 జిల్లాలు కలిగిన అతి పెద్ద రాష్ట్రాలున్నప్పటికి, 10 జిల్లాలు కూడా లేని అతిచిన్న రాష్ట్రాలు దేశంలో వున్నాప్పటికి, 5 జిల్లాలకో పురస్కారం అందే అవకాశం లేదు. అలాంటి అరుదైన పద్మ పురస్కారాలు ఒకే జిల్లాకు రెండు దక్కటం, అద్భుతమైన విషయం. ఒకే మండలానికి రెండు దక్కటం అత్యుద్భుతం. ఒకే గ్రామానికి రెండుదక్కటం మహాద్భుతం. అలాంటి అద్భుతం సాధించింది కృష్ణాజిల్లా. అత్యద్భుతాన్ని సాధించింది కంకిపాడు మండలం. మహాద్భుత కీర్తిని స్వంతం చేసుకొంది "పునాది పాడు" అనే గ్రామం.

### 'పద్మ భూషన్' రామకృష్ణ.

పునాది పాడులో జన్మించిన రామకృష్ణ ప్రాధమిక, ఉన్నత విద్యలను పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో కొనసాగించారు. వీరితండి స్వతహాగా ఉపాధ్యాయుడు. విద్యగరపటంలో ఉన్నత ప్రమాణాలు సాధించారు. అందుకు ప్రతిఫలంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ ప్రధానో పాధ్యాయుడిగా అవార్డును కూడా అందుకొన్నారు. రామకృష్ణ ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ విశాఖ పట్నంలో పూర్తి చేశారు. అత్యున్నత విద్యనభ్యసించటానికి మొదటి మద్రాసు, అటు తర్వాతా జర్మనీ ఎంచుకొన్నారు. యల్ అండ్ టీ సీ అండ్ డీ గా ఉద్యోగంలో స్థిరపడ్డారు. తక్కువ ఖర్చుతో అత్యున్నత డిజైనులు రూపొందించటం. మెట్రోరైలు, వంతెనలు, పులుపర్తి రక్షిత నీటి పథకం, బార్బీడస్ క్రికెట్ స్టేడియం, జీవీకే ఎయిర్ పోర్టు లాంటి బృహత్తర ప్రాజెక్టులకు రామకృష్ణ రూపశిల్పి. రామకృష్ణను పెంచిన చెరుకూరి జయ లక్ష్మి పునాది పాడులో ఇప్పటికే సజీవురాలై రామకృష్ణ ఆటపాటలను, ఏకాగ్రతను, క్రమశిక్షణను వివరిస్తుంది.

### 'పద్మ శ్రీ' శ్రీ రామారావు

రాబోయే మార్చి, ఏప్రిల్ నెలల్లో భారత రాష్ట్ర పతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకోబోయే శ్రీ రామారావు 1995లో అప్పటి రాష్ట్రపతి చేతుల మీదుగా డా॥ బి.సి. రాయ్ జాతీయ పురస్కారం అందుకొన్నారు. శ్రీ రామారావు ప్రథమిక, ఉన్నతవిద్యలు



పునాదిపాడులోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగించారు. ఇంటర్మీడియట్ విజయవాడలో, యం.బి.బి.యస్. కాకినాడ రంగరాయ కళాశాలలో పూర్తి చేశారు. బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా వైద్య సేవలందించటం ప్రారంభించారు. సిద్దార్ధ వైద్య కళాశాల వారి సామాజిక వైద్య విభాగంలో పని ప్రారంభించిన్పటి నుంచి వైద్య విద్యార్ధులను గ్రామాలకు తీసుకువెళ్లి, వారి చేత వైద్య సదుపాయం కొరవడిన పల్లె ప్రజలకు వైద్య సహాయం అందించటానికి అహర్నిశలూ కృషి సల్పారు. యన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వవిద్యాలయం జాతీయ సేవా విభాగంలో కో-ఆర్డినేటరుగా పనిచేశారు. మురికి వాడల్లో నిర్వహించిన వైద్య శిబిరాల్లో సుమారు మూడున్నర లక్షల మందికి వైద్య సేవలందించారు. ఇప్పటివరకు 1300 మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ వివరిస్తున్నారు. 2010 -2011లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా నియమితు లయ్యారు. ఐ.యం.ఎ. జీవిత కాల సభ్యునిగా కొనసాగుతున్నారు "పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే సమాజసేవ పట్ల దృష్టి సారించారని. అందుకు వైద్య వృత్తిని ఎంచుకున్నా"నని చెపుతున్నారు శ్రీ రామరావు. ఇంతకు ముందే వైద్య విద్యా కర్యాక్రమాల ప్రచరానికి గాను రాష్ట్ర స్థాయి అవార్డుకూడా అందుకొన్నారు. శ్రీ రామారావు అతినిరాడంబరుడు. విజయివాడలో ప్రస్తుతం ఆయన నివసిస్తున్న ఇంటిని చూస్తే, పద్మశ్రీ అవార్డు అందుకోబోయే గొప్పవ్యక్తి నివసించే "ఇల్లు ఇదా?" అని ఆశ్చర్యపోకుండా వుండరు.

**- దాసరి అళ్వారుస్వామి, ఫ్రీలాన్సర్**

# భారతదేశంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర

**ప్రజాస్వామ్య దేశంలో అభివృద్ధి విషయంలో ప్రజలకు మార్గనిర్దేశకత్వం వహించడం ప్రభుత్వ బాధ్యత, భారతదేశంలో రాజ్యాంగం, చట్టాలు, విధానాల్లో కొనసాగుతున్న నిరంతర పురోగతి కారణంగా అభివృద్ధి మరింత విస్తృతమై దేశ ప్రజలకు కేవలం ఆర్థికపరంగానే కాకుండా, సామాజిక న్యాయం, లింగ సమానత్వం, సాధికారత, జీవన విధానాల్లో నాణ్యత పెరగడం మొదలైన వాటిలో కూడా అభివృద్ధి చోటు చేసుకుంది.. ఈ రకమైన పూర్తిస్థాయి అభివృద్ధి సాధించడంలో ప్రభుత్వానికి పౌర సమాజంలో తన అభివృద్ధి కార్యక్రమాల్లోనూ, పథకాల అమలులోనూ కలిసి పని చేయగల నిర్మాణాత్మక వ్యవస్థ అవసరం. ఈ కారణంగానే ప్రభుత్వేతర వ్యవస్థలు (ఎన్‌జిఒ)లు పౌర సమాజంలో అతి ముఖ్యమైన పాత్ర పోషించే అంగంగా రూపుదిద్దుకున్నాయి.**

### ఎన్‌జిఓల నిర్వచనం

సాధారణ పరిభాషలో పౌర సమాజాన్ని స్వచ్ఛందంగా ప్రజా సంబంధాలను నెరిపే సంస్థలు, ప్రజాప్రభుత్వాధీనంలో లేని సంస్థలకు పర్యాయపదంగా వ్యవహరిస్తారు. ఎన్‌జిఒలు కుటుంబం, మార్కెట్, ప్రభుత్వాల మధ్య ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేసే సంస్థలు, దీనిలో ప్రజలు వర్గం, ఇరుగుపొరుగు, కార్యస్థలం, ఇతర సంబంధాలలో వారిని సమిష్టి క్షేమం కోసం కాని, లేదా సమాజంలో పలువురికి ఉపకరించే అంశం కోసం కాని కలసి పని చేస్తారు. ప్రపంచ స్థాయిలో పనిచేసే ఎన్‌జిఒలను అంతర్జాతీయ ఎన్‌జిఒలని వ్యవహరిస్తారు.

### పౌర సమాజ సంస్థల్లో రకాలు

- **పౌర హక్కుల సంస్థలు :** ప్రత్యేక సామాజిక వర్గాల - ఉదాహరణకు స్త్రీలు, వలసదారులు, వికలాంగులు, హెచ్ఐవి బాధితులు, సెక్స్ వర్కర్లు, దళితులు, గిరిజనులు మొదలైన వారు - హక్కుల కోసం ఉద్యమించే సంస్థలు
- **సివిల్ లిబర్టీ సంస్థలు :** ఒక ప్రత్యేక వర్గానికి కాకుండా, మొత్తం సాధారణ ప్రజానీకానికి సంబంధించి మానవ హక్కులు, స్వాతంత్ర్యాల కోసం ఉద్యమించే సంస్థలు
- ప్రాంతీయ స్థాయి సంస్థలు, సిటిజెన్స్ గ్రూపులు, రైతులు సహకార సంస్థలు మొదలైనవి. ఇవి ప్రభుత్వ విధానాలకు సంబంధించిన అంశాల్లో ప్రజలను మమేకం చేయడానికి కృషి చేస్తాయి.
- **వాణిజ్య పారిశ్రామిక సంస్థలు (చాంబర్స్ ఆఫ్ కామర్స్) :** వాణిజ్య రంగానికి సంబంధించిన విధానాల అభివృద్ధికి కృషి చేస్తాయి.
- **కార్మిక సంఘాలు :** ఉద్యోగులు, కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తాయి.



- **అంతర్జాతీయ శాంతి, మానవ హక్కుల సంఘాలు :** శాంతి, మానవ హక్కుల పెంపుదల కోసం కృషి చేస్తాయి.
- **మీడియా, ప్రసార మాధ్యమాలు :** టెలివిజన్, పత్రికారంగం, రేడియో వంటి ఒకటి అంతకంటే ఎక్కువ మీడియా రంగాల్లో కార్యక్రమాల రూపకల్పన, నిర్మాణ సదుపాయాలు కల్పించడం మొదలైన అంశాలపై కృషి చేస్తాయి.
- **జాతీయ వనరులు పొదుపు, భద్రత సంస్థలు :** భూమి, నీరు, ఇంధనం, అటవీ సంపద వంటి సహజ వనరుల పొదుపును పెంపొందింపజేసేందుకు కృషి చేస్తాయి.
- **ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలు :** గ్రాంట్ల విడుదల ద్వారా సంయుక్తంగా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ.
- పౌర సమాజాల్లో పైన పేర్కొన్నవే కాకుండా రాజకీయ పార్టీలు, మత సంస్థలు, సహకార గృహ నిర్మాణ సంస్థలు, నివాస గృహ సంక్షేమ సంఘాలు మొదలైనవి కూడా వస్తాయి. పౌర సమాజం, సుపరిపాలన అనే అంశానికి సంబంధించి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ నిర్వహించిన అధ్యయనంలో పౌర సమాజాన్ని ఈ కింది విధంగా నిర్వహించింది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా కొంతమంది సభ్యులు స్వచ్ఛందంగా కృషి చేయడానికి ఏర్పాటు చేసుకున్న గ్రూపులు లేదా సంఘాలు ఈ పరిధిలోకి వస్తాయి. వీటికి కొద్దిపాటి స్వయంప్రత్తిపత్తి స్వచ్ఛంద సేవా దృక్పథంతో ఏర్పాటు చేసుకున్న ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే లాభాపేక్ష లేని సంస్థ అని అర్థం చెప్పుకోవచ్చు.

### భారతదేశం - ఎన్‌జిఒలు

భారతదేశంలో ప్రభుత్వ విధానాలు ఎన్‌జిఒలు ఏర్పాటు, వాటి కార్యక్రమాలపై చెప్పుకోదగిన ప్రభావాన్ని చూపించాయి. ప్రభుత్వం గ్రాంట్లుగా కాని, మాచింగ్ గ్రాంట్లుగా కాని ప్రాయోజిత లేదా ఆర్థిక సహాయం రూపేణా ఎన్‌జిఒలకు చేయూతనిస్తూ సామాజికాభివృద్ధి పథకాలను నిర్వహిస్తున్నది. ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980-85)లో ఎన్‌జిఒలు కృషి చేయడానికి ఉపకరించే కొన్ని కొత్త పథకాలను ప్రభుత్వం గుర్తించింది. ఏడవ పంచవర్ష ప్రణాళికలలో కూడా వివిధ

వర్గాలు స్వయం సమృద్ధి సాధించడానికి ఎన్‌జిఒలను అతిముఖ్యమైన సంస్థలుగా గుర్తించాయి.

ప్రభుత్వ చేయూత. ప్రోత్సాహం ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో కూడా కొనసాగాయి. దీనితో ఎన్‌జిఒలకు జాతీయ స్థాయి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్‌జిఒలు భాగస్వాములు కావాలని తొమ్మిదవ పంచవర్ష ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవసాయాభివృద్ధి విధానాలు, వాటి అమలు మొదలైనవి ఎన్‌జిఒల పరిధి మరింత విస్తరించడానికి ఉపకరించాయి. దీనికి ఉదాహరణగా వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని పేర్కొనవచ్చు. వీటివల్ల ఎన్‌జిఒలు గ్రామీణ స్థాయిలో కూడా తమ కార్యకలాపాలను ఎన్‌జిఒలకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న ఈ ఆదరణ, ప్రోత్సాహం వల్ల వాటి కార్యక్రమాల పరిశీలన, నియమ నిబంధనల రూపకల్పన అవసరమైంది. దీనిని పలు పరిపాలనాపరమైన, చట్టపరమైన అంశాలు ద్వారా రూపొందించడం జరిగింది. అయితే రాజ్యాంగపరంగా లభించిన స్వయంప్రతిపత్తిని ఎన్‌జిఒలు తమ కార్యక్రమాల అమలులో అనుభవిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వానికి ఎన్‌జిఒలకు మధ్య సంబంధాన్ని ప్రొఫెసర్ అమర్త్యసేన్ మాటల్లో చెప్పాలంటే ఈ రెండింటి మధ్య ఉన్నది “సహకార వైరుధ్యం.”

అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్‌జిఒల ప్రాముఖ్యత పెరగడంలో అవి ఇతర రంగాలకు చెందిన నిపుణులను కూడా ఆకర్షించడం మొదలుపెట్టాయి. ఆర్థిక రంగం, మానవ వనరులు, పరిపాలనా పద్ధతులు సంస్థాపరమైన అభివృద్ధి వంటి రంగాలలో ఎన్‌జిఒలు విస్తరించడం మొదలుపెట్టాయి. సామాజిక సేవారంగం, సాధికారత సంబంధ అంశాలపై కూడా ఎన్‌జిఒలు కృషి చేస్తున్నాయి. న్యూఢిల్లీకి చెంది ఒక ఎన్‌జిఒ నిర్వహించిన అధ్యయనం ప్రకారం దేశంలోని ప్రతి ఐదవ ఎన్‌జిఒ సామాజిక సేవారంగంలో కృషి చేస్తున్నది. శిశు మహిళా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎన్‌జిఒలను భాగస్వాములను చేయడం పట్ల ప్రభుత్వం, రాజకీయపక్షాలు సానుకూలంగా వ్యవహరిస్తూ వాటిని భాగస్వాములను చేస్తున్నాయి.

అంతేకాకుండా, పారిశ్రామిక విధానాలు వాణిజ్య రంగానికి, ఎన్‌జిఒలకు మధ్య సంబంధాలు నెలకొల్పడంపై ప్రభావం చూపాయి.




కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీపై భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) పలు అంశాలను ప్రస్తావిస్తున్నది. పారిశ్రామిక విధానాల ప్రభావం చిన్న తరహా, గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చెంది ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మొదలైన వాటి ఆవిర్భావానికి దారి తీసింది.

### భారతదేశంలో ఎన్‌జిఒల ఆవిర్భావం

భారతదేశంలో తొలిసారి 1970వ దశకంలో అనేక ఎన్‌జిఒలు ఏర్పడి, రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయి. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతున్నది. దాదాపుగా అన్ని ఎన్‌జిఒలు పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, విద్య, గృహ నిర్మాణం, సమాజ వనరుల నిర్వహణ, మంచినీరు, పారిశుధ్యం, బాలల హక్కుల, స్త్రీల హక్కులు వంటి వివిధాంశాలలో తమ స్వంత సామాజిక వర్గాలను, భౌగోళిక ప్రాధాన్యతలను రూపొందించుకుని కృషి చేస్తున్నాయి.

గత మూడు దశాబ్దాలుగా ఎన్‌జిఒలు చేసిన కృషిని సమీక్షించినప్పుడు జాతి నిర్మాణానికి అవి ఎంతగానో కృషి చేసిన వైనం తెలుస్తుంది. స్కూళ్లలో వికలాంగ చిన్నారుల కోసం, కులపరమైన వివక్ష రూపు మాపడం కోసం, బాల కార్మిక వ్యవస్థ నిరోధం కోసం, స్త్రీ పురుష సమానత్వం తద్వారా స్త్రీలకు పురుషులతో సమానవేతనాలు అందేలా చేయడానికి కృషి చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు అవి పునరావాస కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాయి. ముఖ్యంగా వైపరీత్యాలకు గురైన చిన్నారులకు మానసిక, సామాజిక భద్రతను కల్పించడానికి కృషి చేశాయి. రైతాంగ సహకార సంఘాలు, మహిళా స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటులో ఎన్‌జిఒలు విశేషంగా కృషి చేశాయి.

బడికి వెళ్లని లక్షలాదిమంది చిన్నారుల విషయంలో వారు పాఠశాలలకు వెళ్లేలా చేసి అందరికీ విద్య అనే ప్రభుత్వధ్యేయాన్ని సాకారం చేయడంలో ఎన్‌జిఒలు కృషి చేశాయి. కుష్టు నివారణ పథకంలో ఎన్‌జిఒల కృషి కారణంగా ప్రస్తుతం మన దేశంలో కుష్టు వ్యాధి నామమాత్రంగా మాత్రమే మిగిలింది. జీవనధార పథకం కింది బావుల తవ్వకం ద్వారా రక్షిత మంచినీటిని అందించడంలోనూ, మరుగుదొడ్ల ఏర్పాటు ద్వారా పూర్తి స్థాయి పారిశుధ్యానికి ఎన్‌జిఒలు కృషి చేశాయి. అలాగే ఎన్ఆర్ఇజిఎ, ఐసిడిఎస్, ఐసిపిఎస్, నిర్మల్‌గ్రామ్, స్వాస్థ్య బీమా వంటి పలు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఎన్‌జిఒలు పాలుపంచుకుంటున్నాయి.

సమాచార హక్కు, చిన్నారులకు న్యాయం, యాంటి ట్రాఫికింగ్, అడవులు, పర్యావరణ సంరక్షణ, మహిళలు, వృద్ధుల సంక్షేమం వంటి పలు కార్యక్రమాల్లో ఎన్‌జిఒలు కృషి కారణంగా అనేక చట్టాలు, విధానాలను రూపొందించడం జరిగింది. ఈ చట్టాలు సమర్ధవంతంగా అమలు జరిగేలా చూడటంలోనూ ఎన్‌జిఒలు కృషి చేస్తున్నాయి. మొత్తంగా ఎన్‌జిఒలు ఇటు ప్రభుత్వపరంగానూ, అటు మార్కెట్ అవసరాల దృష్ట్యానూ పలు అభివృద్ధి కార్యక్రమాల సాధనలో విశేషంగా కృషి చేస్తున్నాయి. ■

# గ్రామ పంచాయతీల పరిపాలనలో అధికారుల పాత్ర

**పంచాయితీ పరిధిలో పరిపాలన సంబందమైన వ్యవహారాలు, ఆర్థిక పరమైన వ్యవహారాలు జరుగుతాయన్న విషయం మనకు తెలుసు. అయితే ఈ వ్యవహారాలన్నీ పంచాయతీరాజ్ చట్టం, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించడంలో ప్రజాప్రతినిధులకు అధికారులు సహాయకులుగా ఉండి, పరిపాలన సాఫీగా, సక్రమంగా జరగేలా కృషి చేయడానికి పంచాయతీరాజ్ శాఖలోని అధికారులకు గ్రామపంచాయతీ పరిపాలన విషయంగా కొన్ని అధికారాలను, విధులను, బాధ్యతలను ఇవ్వడమైనది.**

| క్రి.సం. | అధికారి హూదా | గ్రామ పంచాయితీ పరిపాలనా పరంగా అధికారాలు |
|---|---|---|
| 01 | పంచాయితీ కార్యదర్శి | పంచాయితీ పరిపాలనలో పాలకవర్గమునకు ముఖ్యాంశాలు తెలుపుతూ పంచాయితీ అభివృద్ధికి పాటుపడుట పంచాయితీ తీర్మానాలను అమలుపర్చుట. |
| 02 | విస్తరణ అధికారి (పం.రా. మరియు గ్రా.అభివృద్ధి) | పంచాయితీ పరిపాలనలో అవసరమైన సలహాలు అందజేయుట, పంచాయితీ ప్రతిపాదనలు డివిజనల్ పంచాయితీ అధికారిగారికి పంపించుట. పంచాయితీలో జరుగువేలము పాటలకు హాజరవడం, గ్రామపంచాయితీల రికార్డులను పరిశీలించడం, తగుసలహాలు అందించడం, తనిఖీలు నిర్వహించి రిపోర్టును గ్రామ పంచాయతీకి అందించడం. పై అధికారుల ఉత్తర్వుల మేరకు విచారణ లను నిర్వహించడం, పన్నుల వసూళ్ళను సమీక్షించడం, ఇతర కార్య- క్రమాలన్నీ చట్టనిబంధనలకు లోబడి జరిగేలా చూడడం, పంచాయితీ వార్షిక బడ్జెట్ తయారీలో సహకరించడం మొదలగునవి. |
| 03 | మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి | పంచాయితీ కార్యదర్శులపై పరిపాలనాపరమైన నియంత్రణ పంచాయితీ కార్యకలాపాలు, గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై సమీక్ష. గ్రామపంచాయితీకి జిల్లా ప్రజాపరిషత్‌కు అనుసంధాన కర్త |
| 04 | డివిజనల్ పంచాయితీ అధికారి | పంచాయితీ వార్షిక బడ్జెట్ తులనాత్మక పరిశీలన, సంవత్సరానికి రూ. 10000/- వరకు కాంట్రాక్టు పద్ధతిలో సిబ్బంది నియామక ముద్రకు అనుమతి ఇచ్చుట; రూ. 3 లక్షల విలువ గల పనులకు పరిపాలనా అనుమతి ఇచ్చుట; పంచాయితీ కార్యదర్శి పంపించిన అడిట్ సమాధానాలు సమీక్షించి, తన సూచనలతో జిల్లా అడిట్ అధికారి పంపించుట; పంచాయితీ ఆర్థికాభివృద్ధికి తగు చర్యలు చేపట్టుట, పంచాయితీ పరిపాలనలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి తగు చర్యల నివేదికను జిల్లా పంచాయితీ అధికారికి పంపించుట; చెట్ల కర్రను, ఫలసాయము తప్ప (మినహా) ఇతర వేలముల మద్ధతు ధర నిర్ణయించుట; చట్ట ప్రకారం గ్రామ సభ సమావేశం నిర్వహించని సర్పంచ్‌లపై అనర్హత గురించిన సమాచారం ఇచ్చుట. |
| 05 | జిల్లా పంచాయితీ అధికారి | జిల్లాలోని గ్రామ పంచాయితీలలో మరియు పంచాయితీ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై పరిపాలన నియంత్రణ కలిగియుండుట; మేజరు పంచాయితీలలో రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేయుట; పంచాయితీల పరిపాలనలో వచ్చు ఆరోపణలపై విచారణ చేసి తగు చర్యలు గైకొని కలెక్టరు గారికి నివేదిక పంపడం; మేజరు గ్రామపంచాయితీలోని ఆడిట్ రిపోర్టులకు, పంచాయితీ కార్యదర్శిగారు సమర్పించిన సమాధానాలను సమీక్షించి తగు చర్యకై జిల్లా అడిట్ అధికారి గార్కి పంపించుట సంవత్సరానికి రూ. 50000 వరకు కాంట్రాక్టు పద్దతిలో సిబ్బందిని నియమించుటకు అనుమతి ఇచ్చుట; ఉన్న సిబ్బందిని 30% నియామకాల పునరుద్దరించుటకు అధికారం; చెట్లు ఫలసాయమును, కర్రను వేలము వేయుటకు మద్ధతు ధర నిర్ణయించుట; |
| 06 | జిల్లా కలెక్టరు | గ్రామపంచాయితీలోని సిబ్బంది, సర్పంచ్‌లపై పరిపాలన నియంత్రణ; రూ. 3 లక్షల పైబడిన పన్నులకు పరిపాలన అనుమతినిచ్చుట; అత్యవసర పరిస్థితులలో ప్రజా భద్రతకు అవసరం అనిపించినచో ఏదైన పనిని చేయుటకుగాను ఆదేశించడం, చట్ట వ్యతిరేకంగా చేయబడిన తీర్మానాలను రద్దు చేయుట. |
| 07 | పంచాయితీరాజ్ కమీషనర్ | రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థలన్నింటిపైన పరిపాలన నియంత్రణ; అవిశ్వాస తీర్మాణము నెగ్గిన తర్వాత ఉపసర్పంచ్‌ను తొలగించు ఉత్తర్వులు జారీచేయుట; ఆర్థిక శాఖ నుండి వచ్చు నిధులన్ని జిల్లాల వారిగా పంపిణీ జరిగేలా చూచుట; |

# రాష్ట్ర మహిళా కమీషన్



**నేడు దేశంలో అన్ని రాష్ట్రాలలో మహిళా కమీషన్‌లు పనిచేస్తున్నాయి. ఈ కమీషన్‌లు మహిళల అభివృద్ధి, మహిళల సమస్యలు, రక్షణకు సంబంధించిన అంశాలపై దృష్టి సారిస్తాయి.**

మన రాష్ట్రంలో ఇటీవలె రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్‌గా శ్రీమతి త్రిపురాన వెంకటరత్నంను నియమించారు. ఈ కింది వారిని సభ్యులుగా నియమించారు

- శ్రీమతి పరచూరి జమున - మాజీ జర్నలిస్టు
- డా. సునీతా కృష్ణా, ఎం.డి. - సైక్రాటిస్ట్, ప్రజ్వల స్వచ్ఛంద సేవాసంఘం
- శ్రీమతి తోటి మల్లీశ్వరి - మాజీ జెడ్.పి.టి.సి. మెంబర్, చిత్తూరు జిల్లా.
- శ్రీమతి ముకాల కస్తూరి - మాజీ జెడ్‌పి.టి.సి మెంబర్, విజయనగరం జిల్లా.
- శ్రీమతి ఎల్. ఫిరోజ్ బీగమ్ - మాజీ మేయర్, కర్నూలు.

ముఖ్యంగా ఈ కమిషన్ మహిళా చట్టాలు ఎలా అమలు అవుతున్నాయని చూస్తారు. మహిళా సమానత్వం, మహిళా సంబందిత వ్యవహారాల పరిశీలించి మహిళ పరిస్థితి మెరుగుయ్యేట్టు ప్రయత్నం చేస్తుంది. ఇంతే కాకుండా ఈ క్రిందివి కూడా కమిషన్ పరిధిలోకి వస్తాయి

- మహిళా జైళ్ళు, మహిళా హాస్టలు, మహిళా షెల్టర్ హోమ్స్‌ను తనిఖీ చేయటం.
- మహిళల పట్ల అరాచకాలను విచారించి తగు చర్యలకోసం ప్రయత్నిస్తుంది.
- అదనంగా మహిళా సంక్షేమ చర్యలు ఏమి తీసుకోవాలని పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులందిస్తుంది.
- మహిళల పట్ల అన్యాయాలు జరగకుండా తీసుకొన వలసిన చర్యలను పరిశీలించటం మహిళలకు సంబంధించిన కేసులను, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార ప్రయత్నం చేయటం. ముఖ్యంగా కేసులు - ఎ. గృహహింస, వరకట్నం. బి. లైంగిక వేదింపులు. సి. పనిచేసేచోట హింస. డి. సర్వీసు వ్యవహారాలు ఇ. తప్పిపోవడం, రేప్, కిడ్నాప్‌కు సంబంధించిన కేసులపై దృష్టి సారించి మహిళల భద్రత పెరిగే కృషి చేయటం



**- సి.ఎమ్.పి.**

# గ్రామ సభ

**పంచాయితీ వ్యవస్థలో మొట్ట మొదటి సారిగా పంచాయితీ ప్రభుత్వాలకు అప్పగించిన 29 అంశాలకు చెందిన కర్తవ్యాల నిర్వహణ కార్యకలాపాల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ ఖచ్చితంగా గ్రామ సభలలో పాల్గొనవలసిన అవసరంపై ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. (G.O.M.S.No. 791 dt. 07-11-2013).**

రాజీవ్ గాంధీ పంచాయితీ స్వశక్తీకరణ అభియాన్ అనే సరికొత్త పథకాలు పంచాయితీలను మరింత భలోపేతం చేసే దిశగా అమలులో భాగంగా ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు, ప్రజలు తమ ఓటు ద్వారా ప్రజాప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నారు, పన్నుల సొమ్ము ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూరుస్తున్నారు. అందుకే పంచాయితీ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారిగా ఉండాలి. పాలనా ప్రజలకు తెలిసేలా పారదర్శకంగా జరగాలి ప్రజల హక్కుగా పంచాయితీ సేవలు పొందాలి. ఇవన్నీ సక్రమంగా జరగాలంటే గ్రామ సభలు నిజస్ఫూర్తితో జరగాలి. గ్రామసభల నిర్వహణకై తాజాగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇదొక విప్లవాత్మకమైన ముందడుగు. గ్రామపంచాయితీలో పౌరులందరికి ప్రతి సంబందిత ప్రభుత్వ శాఖ అధికారులందరు జవాబుదారీగా ఉండేలా ఇది తొలి అడుగుగా ఉపయోగపడుతుంది. పంచాయితీల ఆర్థిక, సామాజిక, న్యాయ అంశాల, ప్రణాళికా రచన, వాటి అమలుకు ఈ ప్రభుత్వ ఆదేశాల వల్ల అవకాశం కల్పించడం జరిగింది.

గ్రామ పంచాయితీలు స్థానిక స్వయం ప్రభుత్వాలుగా ఎదగడానికి వివిధ శాఖల సమన్వయం ఎంతగానో ఉపయోగపడుతుంది. నిర్ణయాలు అమలులో ప్రజలభాగస్వామ్యం పెరుగుతుంది. నాణ్యమైన, స్థిరమైన అభివృద్ధి జరుగుతుంది. దేశ పాలనా వ్యవస్థలో అట్టడుగున ఉన్న గ్రామపంచాయితీల పాలనా వ్యవహారాలలో ప్రజలు స్వయంగా పాల్గొన్న అభివృద్ధి కార్యక్రమాలు జయప్రదం అవుతాయి.

- గ్రామాలు బాగుపడాలి.
- గ్రామీణ వ్యవస్థ బలపడాలి.
- స్వయం సమృద్ధి కావాలి.

ప్రభుత్వ ఆదేశాల స్ఫూర్తితో పంచాయితీలు ఈ లక్ష్యాన్ని సాధించాలి. అందుకోసం పంచాయితీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, స్థానిక స్వపరిపాలనలో భాగస్వామ్యులు కావాలి. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించుకోవలసిన వారు అంతిమంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులే.





ఆ భాద్యత నెరవేరాలంటే గ్రామసభలకు సంబంధిత ప్రభుత్వ అధికారులు జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిచే జారీ చేయబడిన ఆదేశాల మేరకు సాలీనా నాలుగు గ్రామసభలు నిర్వహించవలసి ఉంటుంది. మొదటి గ్రామసభ ఏప్రిల్ 14, రెండవ గ్రామసభ జూలై 1న, మూడవ గ్రామసభ అక్టోబర్ 3, నాల్గవ గ్రామసభ జనవరి 2న నిర్వహించాల్సి ఉంటుంది.

ఏటా తొలి గ్రామసభలో గ్రామ పంచాయితీ గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు అమలుచేసిన కార్యక్రమాలు, ఆర్థిక, భౌతిక పరమైన ప్రగతి నివేదికలు వాటిపై సమీక్ష, సామాజిక తనిఖీ నిర్వహణతో పాటు ఈ ఆర్థిక సంవత్సరం కార్యాచరణ ప్రణాళిక, బడ్జెట్ రూపకల్పన చేయవలసి ఉంటుంది. రెండవ గ్రామసభలో వివిధ అభివృద్ధి సంక్షేమము క్రింద ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఎంపిక, వివిధ గ్రాంటులలో చేపట్టిన పనుల భౌతిక, ఆర్థిక ప్రగతి నివేదికలు, సమీక్ష. మూడవ గ్రామసభలో వివిధ ప్రభుత్వ పథకాల అమలుతీరు, పంచాయితీ చేపట్టిన వివిధ పనుల ప్రగతి నివేదికలపై సమీక్ష ఇతర అంశములపై చర్చలు, నిర్ణయాలు. నాల్గవ గ్రామసభలో అన్ని రంగాలలో పంచాయితీ పనితీరు సూచికలను, అన్ని శాఖల పనితీరు. ప్రజలపై వివిధ ప్రభుత్వ పథకాల అమలు వల్ల జీవన ప్రమాణాల స్థితిగతుల ప్రభావం సమీక్ష.

ఇట్టి గ్రామసభలలో సంబంధిత గ్రామస్థాయి అధికారులు సంపూర్ణ సమాచారంతో పాల్గొని కార్యాచరణ ప్రణాళికలు, భౌతిక, ఆర్థిక పరమైనటువంటి ప్రగతి నివేదికలు చదివి వినిపించి ఆమోదింప చేసుకొనవలసి ఉంటుంది. మొత్తం 29 విభాగాల స్థానిక అధికారులు ఆయా తేదీలో గ్రామ సభలకు హాజరై గ్రామీణులకు జవాబు దారి కావాలనడం నిశ్చయంగా ఇది మేలుకొలుపు. గ్రామసభకు, హాజరయ్యే అధికారుల్ని, అభివృద్ధి పథకాల అమలులోని మంచి చెడ్డలపై గ్రామ ప్రజలు సమాచారం రాబట్టడం సమగ్రంగా చర్చించడం ద్వారా గ్రామాభ్యుదయానికి వారే బాటలు పరవాలి. ప్రజల్లో స్వపరిపాలన స్ఫూర్తి ఉదయించాలి.

**- కె. యాదయ్య, సీనియర్ ఫ్యాకల్టీ, అపార్డ్.**



# స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు మహిళ

**వేదకాలం నుంచి ఆధునిక కాలం వరకు భారతీయ మహిళలు సమాజంలో ప్రాధాన్యతను, బాధ్యతను కలిగి ఉన్నారనటం అతిశయోక్తి కాదు. భారతీయ సమాజం స్త్రీని దేవతగా, మాతృమూర్తిగా, సోదరీమణిగా ముద్దుల తనయగా, గృహిణిగా, అత్తింటి కోడలుగా తగిన ఆదరణను చూపి గౌరవించింది. స్త్రీల త్యాగమూర్తిగా, వినయవతిగా, విద్యావతిగా, ఆధ్యాత్మశీలిగా, వీరవనితగా నిలిచి ఆదరణ, ఆత్మీయత అనురాగాలను సమాజానికి పంచి ప్రపంచ మహిళలకే ఆదర్శంగా నిలిచింది.**

పురుష వేషం ధరించి ఓరుగల్లును పరిపాలించిన రాణీ రుద్రమదేవి స్త్రీ జాతికే గర్వకారణం. భారతావనికే మణిహారం. అంతటి శక్తి సామర్థ్యాలు కలిగిన భారతీయ మహిళలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని తమలో దాగున్న శక్తి సామర్థ్యాలను సమాజంలో నిరూపించుకున్నారు.

మహాత్మాగాంధీ పిలుపు నందుకుని కులమత భేదాలు వదిలి, బీద, ధనిక భేదాలు లేక స్వార్థాన్ని పక్కకు నెట్టి త్యాగశీలులై కొండంత హృదయంతో జాతీయోద్యమంలో ప్రధాన పాత్రను వహించి భరతమాత దాస్య శృంఖలాలను పగలు గొట్టిన ఘనత మహిళలకు దక్కింది. ''జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ'' అన్న సత్యాన్ని నిరూపించారు భారతీయ మహిళలు.

ఎండ కన్నెరుగని సంపన్న గృహిణులు, వీధి గడప తొక్కని గృహిణులు, రాజకీయ పరిజ్ఞానం లేని వనితలు, చదువు సంధ్యలు లేని మహిళలు, అక్షరం ముక్క నేర్వని ఆడువారు ఎందరో స్వాతంత్రోద్యమాన్ని జయప్రదం చేశారు.

ధరించిన నగలను మహాత్ముని వడిలో గుమ్మరించి బోసి మెడలతో కదలినవారు, పవిత్రమైన మంగళసూత్రాలను కూడా ఉద్యమానికి సమర్పించి పసుపుతాడు ధరించినవారు. సర్వం గాంధీజీకి సమర్పించి వట్టి చేతులతో నిలిచినవారు మరెందరో!

రాజకీయ రంగంలో చేరి పగలూ, రాత్రీ తెలియక పనిచేసినవారు నన్నని వస్త్రాలను వదిలి ముతక ఖద్దరు కట్టి ఉద్యమం నడిపించినవారు, ఖద్దరు మూటలు నెత్తిన పెట్టి యింటింటికీ తిరిగి ప్రచారం చేసినవారు, విదేశీ వస్త్రాలను పోగు చేసి భోగి మంటలుగా పేర్చి కాల్చి ఆనందించినవారు, రాట్నాలు వడికి నూలు తీసి, వస్త్రాలు నేసి, ధరించి ఉద్యమానికి ఊపిరినిచ్చినవారు మరెందరో!

యమకింకరుల వంటి ఆంగ్లసిపాయిలకు భయపడక, ఉప్పుసత్యాగ్రహం, నాన్‌కోపరేషన్, స్వదేశీ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని, జైలుకు వెళ్ళినవారు, ఖాదీ ఉద్యమంలో పాల్గొని, కల్లు దుకాణాలను ముట్టడించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఆశ్రమాలను తిరిగి స్వాధీనం చేసుకున్నవారు, ప్రాణాలకు తెగించి మారువేషాలలో ఉద్యమానికి చేయూతనిచ్చిన మహిళలు మరెందరో! నిండు గర్భిణులైన భయపడక ఉద్యమానికి చేయూత నిచ్చినవారు జైళ్ళలోనే పురుళ్ళు పోసుకున్న సూలింత, బాలింత అయిన స్త్రీలు, చంటి పిల్లలను చంకన యిడుకొని జైళ్ళకు నడిచినవారు, పోలీసు శిబిరాలలో ప్రవేశించి పరాయి పాలకులపై తిరుగుబాటు చేయమని కరపత్రాలు పంచినవారు, ప్రభుత్వ సంస్థలపై ఎగురుతున్న పరాయి జెండాలను దింపి జాతీయ జెండాలు ఆశ్రయ మిచ్చారన్న నెపంతో సర్వం జప్తు చేయబడిన సాహస మహిళామణులు మరెందరో!

పరాయి పాలకుల దుండగాలను చూసి సహించలేక, వారు పెట్టే బాధలు పడలేక వారు చేసే అవమానాలు భరించలేక లాటీలతో చావమోది చంపుతుంటే, అన్యాయంగా ఉరి శిక్షలు విధిస్తుంటే చూసి సహించలేక, రైతు కూలీలను బండిటెద్దులుగా కట్టించి జట్కాలను, గుర్రపు బండ్లను తోలించే నాయకుల ఆగడాలను చూసి సహనం

నశించిపోగా ఆంగ్లపాలకుల దౌర్జన్యాలతో యావత్ భారతం రక్తవతపు టేరులై పారుతుంటే గుండెలు చెదరిపోతుంటే గాంధీ పిలుపు వేణునాదంలా వినబడితే ఉత్సాహంతో వారు ముందుకు వచ్చారు. త్యాగమూర్తులై, నిస్వార్థ సేవాపరులై, సాహస రూపులై ఇళ్ళు వదిలి, భర్తను, కన్నపిల్లలను వదిలి సర్వ సుఖాలు వదిలి, దేశ సేవా తత్పరులై, మాతృదాస్య విమోచనకై కదలివచ్చారు. స్త్రీ శక్తి స్వరూపిణి, త్యాగమూర్తి, ఓర్పు సహనానికి సహవాసి అని నిరూపించుకున్నారు.

1857లో జరిగిన మొదటి భారత స్వాతంత్య్ర సంగ్రామంలో (సిపాయిల తిరుగుబాటు) వీర వనితయైన ఝాన్సీలక్ష్మీబాయి పాత్ర కనివిని ఎరుగనిది. పరాయి పాలకులపై తిరుగుబాటు చేసిన సంస్థానాధీశ్వరురాలు ఝాన్సీమహారాణీ లక్ష్మీబాయి భారతదేశ చరిత్రలోనే మొదటి మహిళ మొదటి సంస్థానాధీశ్వరురాలు ఝాన్సీ రాజైన గంగాధరరావు మరణానంతరం అతను చేసుకున్న దత్తత చెల్లదని బ్రిటీషు వారు ఝాన్సీ కోటను ఆక్రమించగా లక్ష్మీబాయి ఆ అన్యాయం సహించలేక నిప్పులు కురిపించింది. కత్తిసాములో, గుర్రపు స్వారీ మొదలగు యుద్ధ విద్యలలో ఆరితేరి ఉన్న గంగాధరరావు భార్య, ఝాన్సీ, మహారాణీ, లక్ష్మీబాయి సైన్య సమీకరణ చేసుకొని ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసింది. బాలుణ్ణి వీపున కట్టుకొని వీరోచితంగా పోరాడి ఆంగ్లేయులను గడగడలాడించిన వీర సాహస నారీమణి ఆమె. మంధు గుండు సామానులు, మర ఫిరంఘులు, తుపాకులు లేకపోయినా పోరాటం సలిపి బ్రిటీష్ పాలకుల గుండెల్లో చిచ్చు రేపి చివరకు వీర స్వర్గం అలంకరించిన మహోన్నతురాలు ఆమె.

అదే కాలంలో పేర్కొన దగిన మరో వీర నారీమణి హజరత్ బేగమ్. అయోధ్యా రాజ్యాన్ని బ్రిటీషు వారు ఆక్రమించుకొన్నప్పుడు నవాబు భార్యయైన హజరత్ దేశాయ్ ఝాన్సీ లక్ష్మీబాయి లాగే తిరుగుబాటు చేసింది. నానాసాహెబ్ వంటి విప్లవ వీరులతో చేతులు కలిపింది. లక్నో పై బ్రిటీష్ పై వారు దాడి చేసినప్పుడు స్వయంగా ఎదిరించి నిలబడింది. తర్వాత అహ్మదుల్లా సైన్య సహకారంతో షాజన్‌పూర్ యుద్ధంలో పాల్గొని బ్రిటీష్ సైన్యాలకు గడగడలాడించింది. 1858 నవంబరులో ఈస్టిండియా కంపెనీ పరిపాలన రద్దు చేస్తూ లండన్‌లోని బ్రిటీష్ పాలన కిందకి భారతదేశాన్ని తీసుకుంటూ చేసిన నిర్ణయాన్ని సవాలు చేసి ఎదురించి నిలిచింది. పైగా కంపెనీ వారు భారత సంస్థానాలకు చేసిన ద్రోహాన్ని దుయ్యబట్టింది. దానితో కక్ష కట్టిన ఆంగ్లేయులు నాలుగు వైపుల నించి సైన్యాన్ని పంపి ఆమెను వధించటానికి ప్రయత్నించారు. చివరకు ఆమె వారి బారి నుంచి కాపాడుకోవడానికి రాజ్యాన్ని వదిలి నేపాలు వైపు వెళ్ళిపోయిన దేశభక్తురాలు హజరత్ బేగమ్.

మొదటి ప్రపంచ యుద్ధంలో జరిగిన కొన్ని సంఘటనవల్ల



భారతీయులలో రాజకీయ చైతన్యం మరింత కలిగింది. 1919లో జలియన్ వాలాబాగ్‌లో జరిగిన ఘోర హత్యాకాండ నాయకులతో పాటు యావత్ భారతీయులను కదిలించి వేసింది. అది పటిష్టమైన జాతీయోద్యమానికి పునాదులు వేసింది. ఆసేతు హిమాచల ప్రజలు ఏకమై ఉద్యమాలలో పాల్గొన్నారు. బ్రిటీష్ పాలనను ఎదురించి లాఠీ చార్జీలు చేసినా, తుపాకులతో కాల్చినా, జైలు శిక్షలు విధించినా సహించి పోరాటం సాగించారు.

ఈ భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహిళలు ప్రాణాలకు తెగించి పోరాటం సాగించారు. ఇది అహింసా, పునాదులపై , ఏ ఆయుధాలు లేని శాంతి పోరాటం. "ఐకమత్యమే బలం"గా జాతి సమైక్యత పెట్టుబడిగా దేశభక్తి, త్యాగం, ధైర్యం, అహింస ఆయుధాలుగా సలిపిన వధహోన్నత పోరాటం.

- స్త్రీలలో అంతటి చైతన్యం రావటానికి ఆ రోజులలో తెలుగు దేశంలో అనేక కారణాలు చోటు చేసుకున్నాయి.
- ఆంగ్లపాలకుల దుండగాలు, దౌర్జన్యాలు, అన్యాయాలు ఆక్రమాలు.
- కరువు, కాటకాలు, ఆర్థిక ఇబ్బందులు
- రాజా రామమోహన్‌రాయ్ వంటి వారు సతీ సహగమనం వంటి దురాచారాలు దుయ్యబట్టుట.
- వీరేశలింగం పంతులుగారు వితంతు వివాహాన్ని ప్రోత్సహించి, బాల్య వివాహం రద్దుకై పోరాడి స్త్రీల విద్యను ప్రోత్సహించుట.
- స్త్రీలకు ప్రత్యేక సంస్థల స్థాపన.
  - > గాంధీ మహాత్ముడు స్త్రీల కిచ్చిన ప్రత్యేకత
  - > ఆస్త్రీ చైతన్యానికి చేసిన ఉపన్యాసాలు
  - > ఆసమాజంలో, దేశంలో స్త్రీల బాధ్యతను తెలియచెప్పే ప్రయత్నాలు.
  - > ఆవిద్య నేర్పమని ఆర్థికంగా నిలబడాలనే హితబోధ.

- స్త్రీలలో గాంధీ ప్రభావంవల్ల ఉద్యమాలపై కలిగిన ఆసక్తి.
- స్త్రీలకు ఉద్యమాలలో పాల్గొనే నూతనావకాశాలు.
- ప్రతి ఇంటిలో భర్తో, తండ్రో, సోదరుడో, బంధువో ఉద్యమంలో పనిచేయడం.

పై కారణాలవల్ల స్త్రీలలో నూతన చేతనత్వం కలగడానికి అవకాశం ఏర్పడింది.

విదేశీ వస్త్ర బహిష్కరణోద్యమంలో నాయకులంతా జైళ్ళ పాలైనప్పుడు శ్రీమతి దుర్గాబాయి, అవంతికాబాయ్ గోఖలే, రాజకుమారి అమృతాకౌర్, సరోజినీనాయుడు, సుశీలా నయ్యర్, లీలావతి మున్షీ, కమలాబాయి ఛటోపాధ్యాయ వంటి నారీమణులు సత్యాగ్రహాలు నడిపించి పరాయి పాలకులను గడగడలాడించి అందరిని ఆశ్చర్య చకితుల్ని చేశారు.

గాంధీజీ పిలుపు నందుకుని ఉద్యమాలు నడిపించిన వారిలో మద్రాసులో కమలాబాయి చటోపాధ్యాయ, ముత్తు లక్ష్మీరెడ్డి, దుర్గాబాయి, అచంట రుక్మిణమ్మ ప్రధాన పాత్ర వహించారు.

తెలంగాణలో విమలాబాయి మేల్కొటే, పద్మజానాయుడు, యల్లాప్రగడ సీతాకుమారి, సంగం లక్ష్మీబాయి, కలవకుంట్ల సరస్వతీ దేవి, సుమిత్రాబాయి, విద్యాదేవి ఓం ప్రకాశం, సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి, జ్ఞాన కుమారి హెగ్డే, అరుట్ల కమలాదేవి, చతుర్వేది లజ్జావతి, యశోదాబాయి మొదలగు స్త్రీల పాత్ర ప్రధానమైంది.

ఆంధ్రప్రదేశంలో జాతీయోద్యమం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

శ్రీమతి దువ్వూరి సుబ్బమ్మ, శ్రీమతి దుర్గాబాయి, తల్లి కృష్ణవేణమ్మ, బత్తుల కామాక్షమ్మ, నాళం కృష్ణారావు భార్య శ్రీమతి నాళం సుశీలమ్మగారు, ద్రోణంరాజు లక్ష్మీబాయి, గుంటూరులో శారదానికేతన్ స్థాపించిన ఉన్నవ లక్ష్మీబాయమ్మ, బసవరాజు అప్పారావు సతీమణి బసవరాజు రాజ్యలక్ష్మి, శ్రీమతి దుళ్ళ వెంకట రమణమ్మ, పులవర్తి కమలాదేవి, కోడూరి లీలావతమ్మ, రామసుబ్బమ్మ, ఎర్నేని సీతాదేవి, దేవులపల్లి సత్యవతమ్మ, కొండావెంకటప్పయ్య పంతులు సోదరి కొండా పార్వతి, పొనకా కనకమ్మ మాగంటి అన్నపూర్ణమ్మ, బాలా త్రిపుర సుందరి, కొల్లి విమలాదేవి, కోగంటి లక్ష్మమ్మ, రాఘువమ్మ, గోగినేని భారతీదేవి, వాసిరెడ్డి హనుమాయమ్మ, వల్లభనేని సీతామహాలక్ష్మీ, పసల అంజలక్ష్మి, ఉద్దరాజు మాణిక్యాంబ, సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి, విద్యాదేవి ఓం ప్రకాష్ వంటి స్త్రీలెందరో ప్రముఖ పాత్ర వహించారు.

సరోజినీ దేవి వంటివారు మహాత్మాగాంధీ వెంట అనేక ప్రాంతాలు సందర్శించి ఉపన్యాసాలు చేశారు. మద్రాసులో రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆవిడ చేసిన ఉపన్యాసం ఎందరో మహిళలను అమితంగా ఆకర్షించింది.



ఆంధ్రదేశంలో మహాత్మాగాంధీ పర్యటనకు వచ్చినప్పుడు విజయవాడ సభలో ఎన్నో తీర్మానాలు చేశారు. ప్రకాశం పంతులు, పట్టాభి, బులుసు సాంబమూర్తి మొదలగు వారితో పని చేసిన దువ్వూరి సుబ్బమ్మగారి పాత్ర పేర్కొనదగినది. మద్యపాన వ్యతిరేకోద్యమంలో పొనకా కనకమ్మ మొదలగు స్త్రీల పాత్ర ఎన్నదగినది.

మహాత్ముని ఆంధ్రదేశ పర్యటలో తిలక్ స్వరాజ్య నిధికి మాగంటి అన్నపూర్ణమ్మగారు తన నగల నన్నింటిని గాంధీకి సమర్పించి ఖద్దరు కట్టుటకు ప్రతిన బూనింది. యామినీ పూర్ణ తిలకమనే ఒక సామాన్య స్త్రీ సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని భారతీదేవి (ఎన్.జి. రంగాచారి సతీమణి) పాత్ర పేర్కొనదగినది. ఉప్పు సత్యాగ్రహంలో ఉన్నవ లక్ష్మీబాయమ్మ వేదాంతం కమలాదేవి మొదలగు స్త్రీల పాత్ర ప్రధానమైంది. భీమవరం తాలూకాఫీసుపై పరాయి పాలకుల జెండాను దింపి, జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సాహసవీరనారీమణులలో పసల అంజలక్ష్మి, ఉద్దరాజు మాణిక్యాంబ, కంభం పాటి మాణిక్యాంబ, గుజ్జు నాగరత్నంలు ఉన్నారు.

ఏలూరులో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమని కరపత్రాలు పంచిన వారిలో గుజ్జు నాగరత్నం, ఉద్దరాజు మాణిక్యాంబ మొదలగు స్త్రీల పాత్ర ప్రధానమైనది. మద్రాసు వేదారణ్య శిబిరంలో రిజర్వు పోలీసులకు కరపత్రాలు పంచిన వారిలో స్థానపతి రుక్మిణమ్మ పాత్ర ప్రధానమైంది.

ఆంధ్రదేశంలో స్త్రీలు ఉప్పు సత్యాగ్రహ కాలంలో కొత్త పద్ధతులు ప్రవేశపెట్టారు. ''స్వరాజ్య లక్ష్మీపూజ'' పేరిట ఇంటింటికి తిరిగి ఉగాదినాడు పూజలు జరిపి స్త్రీలకు పిలుపు నిచ్చుటలో ఉన్నవ లక్ష్మీబాయమ్మ, రుక్మిణీ లక్ష్మీపతి మొదలగు స్త్రీల పాత్ర ప్రధానమైనది.

నెల్లూరు జిల్లాలో జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి మహిళ పాతూరి బాల సరస్వతమ్మ ఆమె కుమార్తె మద్రాసులో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో శ్రీమతి దుర్గాబాయమ్మ, ప్రకాశం పంతులుగారి సతీమణి ప్రధాన పాత్ర వహించారు. దొల్లంగిలో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో 500 మంది స్త్రీలు ప్రధాన పాత్ర వహించారు.

విదేశీ వస్త్ర దుకాణాల ముందు పికెటింగ్ జరిపిన నారీ మణులలో దిగుమల్లి బుచ్చి కృష్ణమ్మ, గాడిచర్ల శేషాబాయి, పాలకోడేటి శ్యామలాంబ మొదలగు స్త్రీలు ప్రధానులు.

1932 శాసనోల్లంఘనోద్యమంలో గుడివాడలో వల్లభనేని సీతామహాలక్ష్మి నాయకత్వం వహించగా, దిగుమర్తి జానకమ్మ, చుక్కమ్మ, వేదాంతం కమలాదేవి, కంభంపాటి మాణిక్యాంబ, ఉద్దరాజు మాణిక్యాంబ, పసల అంజులక్ష్మి మొదలగు వారు భీమవరంలో 144 సెక్షన్ ధిక్కరించి శాసనోల్లంఘనం చేసినందుకు సంవత్సరం జైలు శిక్షలు అనుభవించారు. కంభంపాటి మాణిక్యాంబగారు ఆరునెలల పసిబిడ్డనెత్తుకుని జైలు శిక్ష అనుభవించారు. పసల అంజలక్షిగారు చంటి వానిని ఎత్తుకుని నిండు గర్భవతియైనా జైలుకుని నడిచారు. అక్కడే పురుడు పోసుకుని ఆడబిడ్డను కన్నారు.

జైళ్ళలోని దారుణ పరిస్థితికి వ్యతిరేకంగా జరిపిన ఉద్యమంలో భారతీదేవి రంగా రేపల్లె, తెనాలి, కోడూరు మొదలగు ప్రాంతాలలో ప్రచారం చేసినందుకు సంవత్సరం జైలు శిక్ష రూ. 500 జరిమానా విధించారు.

గుంటూరులో జరిగిన రహస్య రాజకీయ మహాసభకు వేదాంతం కమలాదేవి అధ్యక్షత వహించగా, మరో సభకు మానా ప్రగడ విశ్వసుందరమ్మ, భీమవరం సభకు లావు అంకమ్మ, బాపట్లలో కంభంపాటి మాణిక్యాంబ, తెనాలిలో టేకుమళ్ళ అచ్యుతమ్మ, కైలాసపట్టణంలో భవనం తిరుమలమ్మ, అధ్యక్షత వహించగా అరెస్టు చేసి జైలు శిక్షలు విధించారు.

ఈ సమయంలో తెలంగాణా ప్రాంతంలో కూడా ఉద్యమం తలెత్తింది. ఒక పక్క నిజాం సర్కారును ఎదిరిస్తూ, మరొక పక్క ఆంగ్లేయ పాలనను అంతం చేయ్యడానికి చేసిన కృషి పేర్కొనదగినది. అక్కడ కూడా స్త్రీల పాత్ర ప్రాధాన్యతను సంతరించుకుంది.

నైజాం నవాబు ఎన్ని కట్టుదిట్టాలు చేసినా గాంధీజీ ప్రభావాన్ని ఆపలేకపోయారు. ఖద్దరు ధారణ, ఇళ్ళలో నూలు వడకడం మొదలగు వాటికి ప్రాధాన్యత కలిగింది. అవే వి. పిళ్ళై సోదరి చర్ఖాపై నూలు వడికే ఫ్యాక్టరీ స్థాపించింది. పద్మజా నాయుడు వంటి వారు ఖద్దరు ఉద్యమాన్ని వ్యాపింపచేశారు. ఈ కాలంలో ఆంధ్ర జన సంఘం వారు మహిళా విద్యావ్యాప్తికై ఆంధ్ర బాలికోన్నత పాఠశాలను స్థాపించారు. ఇక్కడ జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో విమలాబాయి మేల్కొటే, పద్మజానాయుడు, మొదలగువారు నరేంద్రజీ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు మొదలగు వారితో పాల్గొని అరెస్టు అయ్యారు. వీరేకాకుండా మహారాష్ట్ర పరిషత్తు, కర్నాటక మహాసభల వంటి సంస్థల తరఫున కూడా అనేకమంది సత్యాగ్రహాలు చేసి అరెస్టు అయ్యారు. రెసిడెన్సీ భవనంపై జాతీయ పతాకం ఎగురవేసి పద్మజానాయుడు అరెస్టు అయ్యారు. కమలాదేవి ఛటోపాధ్యాయ ఈ ప్రాంతానికి వచ్చి ఎంతో కృషి చేశారు.

యల్లాప్రగడ సీతాకుమారి, సంఘం లక్ష్మీబాయి, ఆరుట్ల కమలాదేవి పాత్ర ప్రధానమైంది. నైజం కర్కశ, రక్కసులను తప్పించుకుని అరుణా అసఫ్ ఆలీ, తెలంగాణా ప్రాంతంలో స్వయంగా సోషలిస్టు పార్టీకి ఒక కార్యాచరణ సంఘాన్ని నియమించారు.

తర్వాత ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదు చేర్చాలన్న ఉద్యమంలో విమలాబాయి మేల్కొటే, యల్లాప్రగడ సీతాకుమారి, అజల్యాబాయి, సుమిత్రాబాయి, రాజేశ్వరి, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం మొదలగు వారి పాత్ర ప్రధానమైనది.

ఈ సమయంలో బెంగాల్ విప్లవ నారీమణులను గూర్చి చెప్పుకోక తప్పదు. సుభాష్ చంద్రబోస్ ప్రబోధాలకు లోనై విప్లవ నాయకులతో కలిసి పట్టభద్రులైన బీనాదత్ ఆంగ్ల గవర్నర్ చేసే దుండగాలు సహించలేక 1932లో పిస్టలుతో కాల్చి గవర్నర్‌ను అంతమొందించింది. ఈమె అక్క కళ్యాణ్ చిట్టకాంగ్ ఆయుధ కర్మాగార ముట్టడిలో పనిచేసి అరెస్టు అయింది. వీరిలో ప్రముఖురాలు కల్పనాదేవి. ఈమె విప్లవ నాయకులతో చేతులు కలిపి చిట్టగాంగ్ ఆయుధ కార్మగార ముట్టడిలో ఉండి ప్రభుత్వాన్ని భయభ్రాంతుల్ని చేసింది. ఈ సమయంలో 14 సం॥ వయస్సు గల ఇలా, మీరా అను పేర్లు గల అక్కచెల్లెళ్లు కలెక్టరును ఈతపోటీలకని స్కూలుకు ఆహ్వానించి ఆయనను స్కూలుకు రాగానే పిస్టలుతో కాల్చి అంతమొందించారు. వారు జైలు శిక్ష అనుభవించి స్వరాజ్యానంతరం విడుదలై బయటకు వచ్చారు. ఆనాడు కలెక్టరు చేసే దైర్జన్యాలకు స్వస్తి పలికించిన వీర సోదరీమణులు వారు భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి విప్లవ బాలికామణులు వీరు.

ఈ ఉద్యమకాలంలో స్త్రీలు తమ హక్కులను, అవకాశాలను పోరాటం సాగించి సాధించుకున్నారు. అందులో ప్రధానమైనది ఓటింగ్ హక్కు. స్త్రీల ఓటింగ్ హక్కుకై కృషి చేసిన వారిలో కమలాదేవి చటోపాధ్యాయ, శ్రీమతి ముత్తు లక్ష్మీరెడ్డి, దుర్గాబాయి మొదలగు వారు ప్రధానులు. అంతేకాదు స్త్రీలు కూడా శాసనసభల్లో నిలబడి ఎన్నికయ్యే హక్కు కూడా సంపాదించుకున్నారు. అందుకే శ్రీమతి ముత్తు లక్ష్మిరెడ్డి మద్రాసు ప్రభుత్వం శాసనసభకు నామినేట్ చేశారు.

భారతదేశ చరిత్రలో మొదటిసారిగా శాసనసభలో అడుగు పెట్టిన మహిళ శ్రీమతి ముత్తు లక్ష్మిరెడ్డిగారు. స్త్రీల కొరకు పత్రికలు సంస్థలు ప్రత్యేకంగా వెలువడ్డాయి. స్త్రీ విద్య ప్రోత్సహించబడింది. ఎందరో మహిళల కృషి ఫలితంగా భారతదేశానికి బానిసత్వపు చీకటి సంకెళ్ళు వదిలి స్వరాజ్యం సిద్ధించింది.

***రగిలింది ప్రజాశక్తి***

***మ్రోగింది విజయభేరి***

***ఎగిరింది త్రివర్ణపతాకం***

***అర్ధరాత్రి తూర్పు కొండపై సూర్యోదయం***

**- టి.ప**

# సర్కారు బడిలో బడుగు వర్గాల పిల్లలకు - బలవర్ధక ఆహారం - గ్రామ పంచాయితీల పాత్ర

**“నేటి బాలురే రేపటి పౌరులు” అనే నానుడిలో ఎంత సత్యముందో “తిండి తింటే కండ కలుగునోయ్” అనే భావంలో అంతే సత్యం ఉంది.**

రాజ్యాంగం ఆర్టికల్ 14 ప్రకారం “సమానత్వం” హక్కువుంది. ప్రభుత్వ స్థానిక సంస్థలు, ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు భోజనం వండించి పెట్టాలని, ప్రతి విద్యార్థికి, దినమునకు 600 కాలరీస్, 8 నుండి 10 గ్రాముల ప్రొటిన్లు అందివ్వాలని గౌరవ భారత న్యాయస్థానం డబ్ల్యుపినెం 196/2001 ద్వారా స్పష్టంగా తీర్పు ఇచ్చింది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు నెం 74 విద్యాశాఖ తేది 25-11-2002 ద్వారా మధ్యాహ్నభోజన పథకం అమలు లోనికి వచ్చింది. మధ్యాహ్నభోజన పథకం ఎజెన్సీ ద్వారా వండించి పెట్టుటకు తేదీ 02-01-2003 న ప్రారంభించారు.

ఎవరి ప్రయోజనం కోసం: ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు, బడుగు వర్గాల పిల్లలు మాత్రమే. వీరిలో అత్యధికంగా యస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ పిల్లలు మాత్రమే చదివిస్తున్నారు. దినసరి కూలి పని చేసి, బడి ఈడు, పిల్లలను బళ్ళో చేర్పించలేక, కాయకష్టం చేయించి, యాజమాని సంపాదనకు తోడుగా, నిలుస్తాడనే అభిప్రాయంతో విద్యార్థులను పాఠశాలలో చేర్పించలేక పోతున్నారు. తద్వారా రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తికి అవరోధంగా మారడంతో భారత న్యాయస్థానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చి చిన్నారి పిల్లల భవిష్యత్తుకు “భరోసా ఇచ్చి” మంచి పౌష్టికాహారం అందించాలని మొట్టికాయ వేసింది. పేదవారు మరింత పేదవారుగా మారి, అప్పులపాలై కుటంబాన్ని పోషించలేకపోతున్నారు.

హన్మకొండ మండలంలో విద్యార్థుల మధ్యాహ్నన భోజన పథకం క్రింద లబ్ధి పొందుతున్నవారి వివరాలు.

| క్రమ సం | విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య | మొత్తం పాఠశాలల సంఖ్య | డిసెంబరు-13 వరకు భోజనం చేసిన విద్యార్థులు | డిసెంబరు-13న చెల్లించిన రూపాయలు | పనిచేసిన వారి సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | 16047 | 171 | 2,29,577 | 11,75,089 | 289 |

పైన చూపబడిన పట్టిక పరిశీలించినో, పేద విద్యార్థులు నెలలో సగటు 15 నుండి 20 రోజులు మాత్రమే పాఠశాలకు హాజరవుతున్నారని అర్థమవుతోంది. పట్టణంలోని ప్రయివేటు పాఠశాలలో నూటికి నూరు శాతం విద్యార్థుల హాజరు కనబడుతుండగా ప్రభుత్వ పాఠశాలలో సరియైన పర్యవేక్షణ లేకపోవుట, అంకిత భావం కల్గిన అధ్యాపకులు సన్నగిల్లడంతో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుంది. ప్రభుత్వం మంచి పౌష్టికాహారం అందించినా, విద్యార్థుల సంఖ్య పరిమితంగానే ఉంటుంది.

**ఎ. రోజువారి భోజన వివరాలు**

| | |
|---|---|
| సోమవారం | సాంబారు గ్రుడ్డు/అరటిపండు |
| మంగళవారం | కూరగాయలు |
| బుధవారం | పప్పు మరియు కూరాగాయలు |
| గురువారం | సాంబారు గ్రుడ్డు / అరటి పండు |
| శుక్రవారం | కూరగాయలు శనివారం పప్పు & కూరగాయలు |

**పిల్లవానికి ప్రతిరోజు ఏర్పాటు చేసే భోజన వివరాలు**

| | **ప్రాథమిక** | **ప్రాథమికోన్నత** |
|---|---|---|
| బియ్యం | 100 గ్రా | 150 గ్రా |
| పప్పులు | 20 గ్రా | 30 గ్రా |
| కూరగాయలు | 50 గ్రా | 75 గ్రా |
| నూనె | 05 గ్రా | 75 గ్రా |
| ఖర్చు | 4.00 .రూ | 4.65 .రూ |
| సాంబారులో | | |
| 1) పప్పు | 10 గ్రా | 15గ్రా |
| 2) కూరగాయలు | 25 గ్రా | 35 గ్రా |

నర్సింహులగూడెం పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

**బి. కొరవడిన పర్యవేక్షణ :**



జిల్లాలో సరియైన పాలన యంత్రాంగం వున్నప్పటికి, సరియైన పర్యవేక్షణ లేకపోవడం, చూసి చూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరించడం, పాలనలో ప్రజా ప్రతినిధుల పాత్ర పెరగడం, ఉపాధ్యాయుల అలసత్యం, ప్రభుత్వ పాఠశాలల తీరు పట్ల ప్రజలకు అవనమ్మకం ఏర్పడటం వల్ల మధ్యాహ్నభోజన పథకం అభాసుపాలవుతోంది. నెలవారీగా లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాలు సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో నిధులు, మధ్యవర్తుల పాలు అవుతున్నాయనడంలో సందేహం లేదు.

ప్రయివేటు పాఠశాలలో మధ్యహ భోజనం ప్రవేశపెట్టకపోయిన విద్యార్థుల హాజరు నూటికి నూరు శాతం వుంటుంది. ఎందుకనగా ప్రయివేటు పాఠశాలలో చదివే విద్యార్థుల తలిదండ్రులు డబ్బు వున్నవారు, సమాజంలో హెూదా కోసం ప్రాకులాడుతుంటారు. కాని సర్కారు బడుల్లో పేద వారి పిల్లలు కుటుంబ పోషణకు భారమైవున్నందున బడి ఈడు పిల్లలను బళ్ళో చేర్పించి "బ్రతుకు జీవుడా" అని కాలంగడుపుతున్నారు.

**సి. గందరగోళం :**

జాతీయ బాల కార్మికుల పాఠశాలలో, అంగన్‌వాడి కేంద్రాలలో, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ పథకం అమలులో వుంది. పర్యవేక్షణ మాత్రం ఏ ఏ శాఖకు సంబంధించి ఆ శాఖమాత్రం చూస్తుంది. సమగ్ర పర్యవేక్షణనిమిత్తం అన్ని శాఖలకు ఏకీకృత విధానం అమలు చేసి "సింగిల్ విండో" ద్వారా ఈ పథకాన్ని అమలు పరిచి, పటిష్టమైన అధికార యంత్రాగాన్ని ఏర్పాటు చేసి, అవినీతి జరిగినపుడు కఠిన చర్యలు తీసుకొనే నిబంధనలు ఏర్పాటు చేయాలి.

**డి. ప్రభుత్వం "భోరోసా" కల్పించాలి :**

బడుగు పిల్లకు సరియైన పోషకాహారం కల్పించి. పేదవాడికి ప్రభుత్వం అండదండగా వుండి మంచి భోజనం కల్పించి, సకలసదుపాయములు బళ్ళో కల్పించినపుడు ఉన్నత పాఠశాలలను, హాస్టల్ వసతి కేంద్రాలుగా మార్చి, చదువు సంధ్యలు నేర్పినపుడు పేదవారి పిల్లలు ఎక్కువగా చదివే అవకాశం వుంది. అంతేకాకుండా హాజరుశాతం పెరుగుతుంది.

**ఇ. అవినీతి అరికట్టడం ఎలా :**

కేవలం వరంగల్ జిల్లాలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వ పిల్లలకు ఎలా ఉపయోగకరంగా ఉంది. అనే అశంలో ఆలోచించడం లేదు. ఎదో మొక్కుబడిగా బడ్జెటు కేలాయింపులను ఖర్చు చేసినాం. కాగితాల పై ఖర్చుల లెక్కలు చూపించి, తెగసంబర పడుతున్నారు. అధికారులు, సరియైన రేషన్ ఇచ్చి హాజరు పట్టికను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాత్రం తేడా లేకుండా, భోజన సదుపాయాలు కల్పించి సరియైన "మెనూ" అమలులోనికి తీసుకురావాలి.

**ఎఫ్. స్థానిక సంస్థల పాత్ర :**

ప్రతి గ్రామంలో మధ్యాహ్నభోజన పథకం తీరు తెన్నులను స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్ వార్డు సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, గ్రామీణ యువత ఎప్పటికప్పుడు పాఠశాలల తనిఖీ చేసి, ప్రభుత్వం అందచేస్తున్న "మెనూ" సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా ప్రశ్నించే తత్వం పెరిగినపుడు అవినీతి తగ్గుతుందని చెప్పకతప్పదు.

ఏమైనా బడుగు పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు "భరోసా" కల్పించాల్సిన బాధ్యత అధికారులది, ప్రజా ప్రతినిధులది. ప్రతిపాఠశాలలో బయో మెట్రిక్ విధానాన్ని ప్రవేశ పెట్టి హాజరు ద్వారా భోజనం పెట్టే విధానాన్ని ప్రవేశపెట్టినట్లయితే లక్షలాది రూపాయల అవినీతిని అరికట్టవచ్చును.

**- ఎం.పి.డి.ఓ., హన్మకొండ**

# ప్రభుత్వ భూములు మంజూరు చేసే విధానంలో సమస్యలు - సందేహాలు సమాధానాలు




**1. ప్రభుత్వ భూములు మంజూరు చేసేందుకు కావలసిన అర్హతలు ఏమిటి?**

ఎ) అసలు భూమి లేని పేదవారు.

బి) భూమి లేని పేదవారు అనగా 2.50 ఎకరాలు పల్లం (తరి) లేదా 5.00 ఎకరాల మెట్ట (ఖుష్కి) భూమిని, అతనికున్న సొంత భూమితో కలిపి మించకుండా ఉన్నవారు. సంవత్సర ఆదాయం రూ. 11,000/-

సి) రాజకీయ బాధితులు

డి) మాజీ సైనికులు

**2. శివాయి జమాదారు అనగా ఎవరు?**

శివాయి జమాదారు అనగా మంజూరు ఫసలికి (అనగా వ్యవసాయక సంవత్సరానికి) ముందు నుండి స్థిరమైన ఆక్రమణ కలిగి వుండాలి.

**3. ఒక వ్యక్తికి ఎంత భూమిని మంజూరు చేయవచ్చు?**

ఒక వ్యక్తికి అనగా 2.50 ఎవకరాలు పల్లం (తరి) తేదా 5.00 ఎకరాల మెట్ట (ఖుష్కి) మించి మంజూరు చేయకూడదు. ఆవ్యక్తికి అదివరకే ఉన్న భూములను లెక్కలోనికి తీసుకొని మంజూరు చేస్తున్న భూమితో కలిపి అతనికి 2.50 ఎకరాలు పల్లం (తరి) లేదా 5.00 ఎకరాల మెట్టు (ఖుష్కి) మించకూడదు. మాజీ సైనికులకు కూడా ఇదే వర్తిస్తుంది. షెడ్యూల్డు ప్రాంతాలలో ఒక గిరిజనుడికి 5.00 ఎకరాల పల్లం (తరి) లేదా 5.00 ఎకరాల మెట్ట (ఖుష్కి) మంజూరు చేయవచ్చు.

**4. ఎటువంటి ప్రభుత్వ భూములు మంజూరు చేయవచ్చు?**

ఎ) శిస్తు కట్టిన గయాళు (బంజరు) భూములు

బి) శిస్తు కట్టని గయాళు

సి) సమాజమునకు, నిరుపయోగమైన ప్రభుత్వ భూములు.

**5. ఎటువంటి ప్రభుత్వ భూములు మంజూరుల చేయకూడదు?**

ఎ) రెవెన్యూ రికార్డులలో నమోదు చేసిన నీటి వనరులు అనగా చెరువులు, కాలువలు, మురుగు కాలువలు, నదులు, మొదలైనవి.

బి) సమాజానికి ఉపయోగపడు ప్రభుత్వ భూములు (రిజర్వు చేసిన ప్రభుత్వ భూములు)

**6. అసైన్‌మెంట్ ముఖ్యమైన షరతులు ఏమిటి?**

ఎ) మంజూరు చేయబడిన భూమిని వంశపారంపర్యంగా అనుభవించాలే గాని, అన్యాక్రాంతం చేయకూడదు.

బి) మంజూరు పొందిన 3 సంవత్సరాలలోగా భూమిని సాగులోకి తీసుకురావాలి.

సి) మంజూరు పొందిన వ్యక్తి లేదా అతని కుటుంబ సభ్యులు స్వయంగా గాని, లేదా వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కూలీలతో గాని వ్యవసాయం చేయాలి.

**7. పట్టా మంజూరు చేయు అధికారం ఎవరికి కలదు?**

పట్టా మంజూరు చేయు అధికారం తహశీల్దారుకు కలదు

**8. తహశీల్దారు ఉత్తర్వులపై ఏ అధికారికి అప్పీలు చేసుకొవచ్చు?**

30 రోజులలోగా, రెవెన్యూ డివిజనలు అధికారి వద్ద అప్పీలు చేసుకొవచ్చు. అట్టి ఉత్తర్వులపై కలెక్టరు గారికి 30 రోజులలోపు అప్పీలు చేసుకొవచ్చు. వారి ఉత్తర్వులపై 40 రోజులలోగా, ప్రధాన కమీషనరు భూ పరిపాలన వారికి అప్పీలు చేసుకొవచ్చు. అప్పీలు దరఖాస్తుపై రూ. 5.00 కోర్టు ఫీ స్టాంపు అతికించాలి.

**9. ప్రభుత్వ భూములను ఇంటి స్థలాలుగా అసైన్‌మెంట్ పొందాలంటే ఎలా?**

- ఇంటి స్థలానికి అసైన్‌మెంట్ కోరు వ్యక్తులు తహశీల్దారుకుగాని, వి.ఆర్.వో ద్వారా గాని వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలి. ఏ విధమైన ఇంటిస్థలంగాని, ఇల్లుగాని లేని వ్యక్తులే అసైన్‌మెంట్ పొందటానికి అర్హులు.

- గ్రామీణ ప్రాంతాలలో ఇంటి స్థలంలేని పేదవారికి, వ్యవసాయ భూమిలేని పేదవారికి సంవత్సరాదాయం రూ. 11,000 కన్నా మించకుండా ఉన్న పేదవారికి ఇంటి స్థలం పొందే అవకాశముంది.

**10. ఇంటి స్థలాలకు అసైన్‌మెంట్ పొందటానికి ఏవరు అర్హులు?**

- ఇంటి స్థలాలకు అసైన్‌మెంట్ పొందాలంటే ఆ వ్యక్తి ఆ గ్రామ నివాసి అయి, ఇల్లు లేని పేదవాడై వ్యవసాయ భూమి లేనివాడై ఉండాలి.

**11. ఇంటి స్థలాలకు పట్టా పొందిన భూములను అమ్ముకోవచ్చా?**

- ఇంటి స్థలాలకు పట్టా పొందిన భూములు అసైన్‌మెంట్ బదిలీ నిషేదిచట్టం, 1977 సెక్షన్, 3 ప్రకారం పట్టా పొందిన ఇంటిస్థలాన్ని అనువంశికంగా అనుభవించటానికి మాత్రమే ఉద్దేశించబడినది కాని అమ్ముకోడానికి వీలులేదు.

**12. ఇంటి స్థలాలకు పట్టాలిచ్చి స్థలం సర్వేచేసి చూపనట్లైతే ఏం చెయ్యాలి?**

- ఇంటి స్థలాలకు పట్టాలిచ్చే ముందే లేఅవుట్‌ను ఏర్పరచి, స్థలం వారీగా రాళ్ళు పాతి, పట్టా ఇచ్చిన స్థలాన్ని చూపడమే కాకుండా లబ్ధిదారులకు స్వాధీనపరచవలసి ఉంది. అలా జరగక పోయినట్లైతే తాహశీల్దారును సంప్రదించి భూమిని స్వాధీనపరుచుకోవచ్చు.

**13. అటవీ ప్రాంతంలో నివాసముంటే ఇంటి స్థలానికి పట్టా వస్తుందా?**

- అటవీ ప్రాంతంలో ఉన్న భూమికి షెడ్యూలు తెగలవారికి, సాంప్రదాయిక అటవీ నివాశితులకు అటవీ హక్కు చట్టం క్రింద డిసెంబర్ 13, 2005 నాటికి భూమిపై నివాసం ఏర్పరుచుకుని వున్న వారి ఇంటి స్థలానికి పట్టావస్తుంది.

**14. గ్రామ కంఠం అంటే ఏమిటి? గ్రామ కంఠంలో ఇండ్లు కట్టు కుంటే పట్టా ఇస్తారా?**

- ప్రతి గ్రామంలో ప్రజల ఉపయోగార్థం గ్రామ కంఠం పేరుతో కొంత ప్రభుత్వ భూమి ఉంటుంది. దీనిలో ఇండ్లు కట్టుకొని నివాసం ఉండవచ్చు. ఈ స్థలాన్ని ప్రజల అవసరాలకు అనగా పేదవారికి ఇండ్ల స్థలాలకు కేటాయించడటం జరుగుతుంది. బోర్డు స్టాడింగ్ ఆర్డర్స్ 21 నిబంధన అనుసంరించి పట్టాలు ఇస్తారు. ఈ విధంగా ఇంటి స్థలానికి పట్టా పొందిన వ్యక్తికి ఇంటి మీద మాత్రమే హక్కు ఉంటుంది. కానీ ఇంటి స్థలం మీద ఏవిధమైన హక్కు ఉండదు.



**15. పేదవారు ప్రస్తుతం నివాసముంటున్న పట్టా భూమికి హోమ్‌స్టెడ్ యాక్టు ద్వారా పట్టా పొందవచ్చా?**

- ఆంధ్రప్రదేశ్ ఆక్యుపెంట్స్ ఆఫ్ హోమ్‌స్టెడ్స్ కన్ఫర్మెంట్ ఆఫ్ ఓనరుషిప్ చట్టం 1976 ప్రకారం భూమిలేని పేద వ్యవసాయదారులై ఉన్నవారు, వ్యవసాయ కూలీ, షెడ్యూల్ కులానికి చెందినవారు, బలహీన వర్గానికి చెందినవారు. చేతి వృత్తుల పనివారుగా ఉంటూ ఇతరుల స్వంత భూమిలో స్వంత ఖర్చుతో నివాసం ఏర్పచుకుని 14-08-1975 నాటికి నివాసం ఉంటున్న ఇండ్ల స్థలాలకు, ఇంటికి ఆనుకొని ఉన్న స్థలానికి హోమ్‌స్టెడ్ చట్టం కింద పట్టా ఇవ్వవచ్చు.

**16. నాకున్న వ్యవసాయ భూమిలో ఇల్లు కట్టుకోవాలను కుంటున్నాను కట్టుకోవచ్చా?**

- కట్టుకోవచ్చు. కానీ వ్యవసాయేతర భూమిగా మార్చుకోవటానికి గాను వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పు చట్టం ప్రాకారం కన్వర్షన్ ఫీజ్ చెల్లించి ఆర్.డి.వో అనుమతి తీసుకోవాలి.

**17. అర్జీ ఇచ్చిన రోజు నుండి ఎన్ని నెలలలో అసైన్‌మెంట్ కార్యక్రమం పూర్తి చేయవలెను?**

మూడు నెలలలోగా ఈ కార్యక్రమం పూర్తి చేయవచ్చు. అటుల గడువులో పూర్తి కాకున్న వ్రాత మూలకముగా అర్జీదారునకు తెలుపవలయును.

**18. అసైన్‌మెంటు చేసిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండ ఏమైన చర్యలు గైకొనబడినవా?**

పట్టాదారు పాసు పుస్తకం, టైటిల్ డీడ్ మొదటి పేజీ పై, రిమార్కుల కాలంలో "అసైన్ ల్యాండ్ - అలీనేషన్ ప్రొహిబెటెడ్" అని వ్రాయవలెను. ఇట్లు చేసినప్పుడు అన్యాక్రాంతం జరగడానికి విలుండదు.

**19. ఒక కేటగిరి నుండి మరో కేటగిరికి భూమిని మార్చుటకు ఎవరికి అధికారం ఉన్నది?**

- పోరంబోకు భూమిని మరో కేటగిరికి మార్చే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంది (బి.ఎస్.ఓ. 15(2) (3).
- తరం కట్టని భూమిని తరం కట్టిన భూమిగా, పోరంబోకును తరం కట్టిన బంజరుగా మార్చే అధికారం రెవెన్యూ డివిజనల్ అధికారికి వుంది. (జి.ఓ.ఎం,ఎస్. 1187, రెవెన్యూ తేది 2.9.1975).
- శిస్తు కట్టిన బంజరు భూమిని మరియు శిస్తు కట్టని బంజరు భూమిని పోరంబోకుగా మార్చడానికి తహశీల్దారుకు అధికారం ఉంది.

**- బి. వేంకటేశ్వర రావు,** సెంటర్ హెడ్, ల్యాండ్ సెల్.

# గ్రీన్ హౌసులో పూలమొక్కల సాగు రైతులకు లాభదాయకం

**ఆధునిక గ్రీన్‌హౌస్ టెక్నాలజీ అభివృద్ధి చెందినప్పటి నుండి మొక్కలకు వివిధ దశల్లో కావలసిన వాతావరణాన్ని నిర్దేశించే ఉష్ణోగ్రత, కాంతి అర్ద్రతాలను నియంత్రించి, కచ్చితమైన విధంగా సమకూర్చడానికి అవకాశాలేర్పడ్డాయి.**

ఇలా రక్షిత వాతావరణం గ్రీన్‌హౌస్‌సులో అలంకార మొక్కల్ని పెంచినప్పుడు, మొక్కల చుట్టు అనువుగావుండే సూక్ష్మ వాతావరణం ఏర్పడి, ఆ మొక్కలు ఆరోగ్యంగా పెరిగి, తమల్లోని పూర్తి శక్తిని ప్రదర్శించగల సత్తావుండేలా చేస్తుంది. వాతావరణాన్ని ఏ మేరకు నియంత్రించే ఏర్పాట్లు ఉంటాయి అనే అంశం మీద ఆధారపడి గ్రీన్ హవుసులను ఎక్కువ గ్రీన్ హౌస్లు (పూర్తి నియంత్రణ గ్రీన్ హౌస్లు) మధ్యస్తధన గ్రీన్ హౌస్లు (పాక్షిక నియంత్రణ) గల గ్రీన్ హౌస్లు, తక్కువ ధర కలిగిన గ్రీన్‌హౌస్లు (నియంత్రణ లేని గ్రీన్‌హౌస్లు) అని మూడు తరగతులుగా వర్గీకరించవచ్చు అనుకూలంగా ఉంటాయి.

గ్రీన్‌హౌస్‌లో పురుగులను, తెగుళ్ళను సులభంగా, సమర్థవంతంగా అరికట్టవచ్చు. సీజను కాని సమయంలో కూడా గ్రీన్‌హౌస్‌లో సాగుచేయవచ్చు. అత్యంత విలువైన అలంకార మొక్కల్ని రక్షిత వాతావరణంలో సులభంగా ప్రవర్థనం చేసే వీలుంటుంది.

## గ్రీన్‌హౌస్‌ల్లో పెంచడానికి అనువైన పంటలు

గ్రీన్‌హౌస్‌లో తక్కువ పరిమాణం లో విలువైన అలంకార మొక్కల్ని కంటే ఫ్లవర్స్‌గా ఉపయోగపడే మొక్కలను సాగుచేయాలి. గులాబి, చామంతి, జెర్బెరా, కార్నేషన్, అంధూరియం, ఆర్కిడ్లు విజయవంతంగా గ్రీన్ హౌస్‌లో సాగుకు అనుకూలంగా ఉండే ప్రధానమైన పంట.

## గ్రీన్ హౌస్‌లో ప్లానింగ్, డిజైన్ చేయడం

గ్రీన్ హౌస్ నిర్మాణం అయా ప్రదేశం, పంటలను బట్టి నిర్దిష్టంగా ఉంటుంది. గ్రీన్‌హౌస్ నిర్మాణం తగినంత బలంగానే కాకుండా మొక్కల పెరుగుదలకు అవసరమైనంత సూర్యకాంతి ప్రసరించేదిగా కూడా ఉండాలి.



## స్థలం ఎంపిక

మురుగు నీటిని సులభంగా తీసివేయడానికి అనువుగా ఉండే విధంగా వాలు ఉండాలి. వర్షపు నీరు గ్రీన్‌హౌస్‌లలోకి ప్రవహించకూడదు. గ్రీన్‌హౌస్‌సుల్లో సాగు చేయడానికి సమృద్ధిగా మంచి నాణ్యమైన నీరు కొరత లేకుండా విద్యుత్తు సరఫరా ఉండాలి. గ్రీన్‌హౌస్‌లను సూర్య రశ్మికి అంతరాయం లేకుండా బిల్డింగులకు, వృక్షాలకు దూరంగా నిర్మించాలి.

## గ్రీన్ హౌస్‌లను నిర్మించాల్సిన దిశ

సింగిల్ స్పాన్ గ్రీన్‌హౌస్‌లను ఏ దిశలోనైనా నిర్మించవచ్చు. అయితే మల్టీస్పాన్ గ్రీన్‌హౌస్‌లను ఉత్తర, దక్షిణ దిశలో ఉండేలా నిర్మించాలి. దీని వల్ల గ్రీన్‌హౌస్‌లోని నిర్మాణపు భాగాల వల్ల నీడ నిరంతరం ఒకే ప్రదేశంలా పడకుండా వుంటుంది.

## గ్రీన్ హౌస్‌లోని వివిధ బాగాలు

తక్కువ ధర గ్రీన్ హవుసులలో నిర్మాణపు ఫ్రేము, పై కప్పు మాత్రమే ఉంటాయి. అయితే మధ్య స్తధర గ్రీన్ హౌస్‌లలో వీటితో బాటు వాతావరణాన్ని నియంత్రించే గాడ్జెస్ పరికారాలు కూడా ఉంటాయి. దీని వల్ల వీటి నిర్మాణపు ఖర్చు పెరుగుతుంది. గ్రీన్‌హౌస్ ఫ్రేమ్ దాదాపు 15 నుండి 20 సంవత్సరాలు, పై కప్పు 3-6 సంవత్సరాలు,

కంట్రోల్ లేక మానిటరింగ్ పరికరాలు 5 నుండి 10 సంవత్సారాలు వినియోగించిన వస్తువు నాణ్యత, యాజమాన్యాన్ని బట్టి మన్నుతాయి.

## గ్రీన్‌హౌస్ నిర్మాణ రకాలు

సాధారణంగా గ్రీన్‌హౌస్ నిర్మాణంలో రెండు రకాలున్నాయి. మొదటి రకం సింగిల్ స్పాన్‌గ్రీన్ హవుసు. ఇది విడిగా ప్రత్యేకంగా ఉంటుంది. వీటిని స్క్వ్యాన్‌సెట్, గోథిక్, గేబుల్, డోమ్ మొదలైన అనేక ఆకారాల్లో నిర్మిస్తారు. వీటిని 100 నుండి 500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించవచ్చు.

మల్టీ స్పాన్ లేకర్డి అండ్ ఫెర్రోలేక గట్టర్‌లలో అనుసంధాన పర్చిన గ్రీన్‌హౌస్‌లు పెద్దవిగా వుండి ఒకే రకమైన వాతావరణాన్ని కొరుకునే పంటల్ని లాభసాటిగా సాగుచేయవచ్చు.

## గ్రీన్ హౌస్ నిర్మాణం

**ఎ) ఫ్రేమేను ఫాబ్రికేట్ చేయటం :**

నిర్మాణపు సైజు, మన్నికలను బట్టి ఖర్చును తగ్గించటానికి మైల్డ్‌స్టీలు లేదా గెల్వసైజ్డ్ ఐరన్ పైపులను (0.5-1.5 అంగుళాల వ్యాసంగలవి) నిర్మాణపు ఫ్రేమ్ కోసం వాడాలి. ఇవి అల్యూమినియం ఏంగిల్స్ లేక పెద్ద కొలతలు గల పైపులు కంటే చౌకగా లభిస్తాయి.

100 చ.మీ. విస్తీర్ణంలో నిర్మించిన పాలహౌవుస్ యునిట్ మొక్కల ప్రవర్ధనంకు, వాణిజ్య సరళిలో పూలసాగు చేపట్టడానికి కనీసం 300 నుండి 500 విస్తీర్ణంలో నిర్మించిన పాలిహవుస్ అనుకూలంగా ఉంటుంది.

తక్కువ ధరలో నిర్మించే గ్రీన్ హౌస్‌లలో పెంచె మొక్కలకు కావలసిన ఉష్ణోగ్రతను వెంటి లేటర్లను ఏర్పరచి సహజ సిద్ధంగా జరిగేలా ఏర్పాటు చేస్తారు. కాబట్టి నిర్మాణపు మధ్య ఎత్తు కనీసం 5-7 మీటర్ల ఎత్తు మధ్యన ఉండేలా, నిర్మాణపుపై భాగాన వెంటిలిటర్లను ఏర్పాటు చేయాలి.



**బి) పై కప్పు లేదా ఫ్రేమ్‌క్లాడింగ్ :**

నిర్మాణపు పై కప్పుగా, 200 మై క్రాన్ల (800 గేజ్) మందం గల పాలిథిన్ పిలిం లేదా ఏయు.వి. స్టెబిలెజ్డ్ ఫిలింనుగాని వాడవచ్చు. వీటి ధర చదరపు మీటరుకి 25-30 రూపాయల వరకు ఉంటుంది. పై బర్‌గ్లాస్ దాదాపు చ.మీ. 300-500 రూపాయల వరకు ఉంటుంది.

**సి) వాతావరణాన్ని నియంత్రించే పద్ధతి**

గాడ్జెన్ ఏర్పాటు లేకుండా సహజంగా ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి సరిపడినంత వెంటిలేషన్ (60-70 శాతం) కోసం నిర్మాణపు ప్రక్కల 40-60 మేష్ రాంబో నెట్‌ను అమర్చాలి. దీనిపై అవసరాన్ని బట్టి మూసి వేయడానికి అనువుగా ఉండేలా పైకి చుట్టటానికి అవకాశం ఉండేలా పాలిథిన్ పిల్మి కూడా ఏర్పాటు చేయాలి.

మధ్యస్తర గ్రీన్ హౌస్‌లలో సహజ సిద్ధంగా వెంటిలేషన్ బదులుగా ఏవాపురేటివ్ కూలింగ్ సిస్టం ఏర్పాటు చేయాలి. దీని కోసం సెల్‌పాడ్స్, ఎగ్జాస్ట్ ప్యాన్లను ఉపయోగించాలి.

## గ్రీన్ హౌస్‌లు యాజమాన్యం

**ఎ) ఉష్ణోగ్రత యాజమాన్యం :**

వాతావరణంలో ఉష్ణోగ్రత ఎంతో ముఖ్యమైనది. గ్రీన్‌హౌస్‌లలో ఉష్ణోగ్రతను సిపార్సు చేసిన స్థాయిలో ఉండేలా నియంత్రించాలి.

**గ్రీన్ హౌస్‌లను చల్ల బర్చుట :**

గ్రీన్ హౌస్‌లలోని గాలి ఉష్ణోగ్రత పంట తట్టుకోలేని స్థాయికి పెరిగినప్పుడు చల్లబర్చి తగ్గించాల్సిన అవసరం ఉంటుంది.

**1) వెంటిలేషన్ :**

**ఎ) సహజ వెంటిలేషన్ పద్ధతి :**

ఈ పద్ధతిలో గ్రీన్‌హౌస్‌లో తగినంత ఖాళీ ప్రదేశం వుండేలా ఏర్పాటు చేసి, బయటి వాతావరణంలోని గాలిలోపలికి ప్రవేశించి, గ్రీన్‌హౌస్‌లో గల గాలి సామాన పరిమాణంలో బయటికి నెట్ట బడేలా చేయాలి. గ్రీన్‌హౌస్‌లోని గాలి సహజంగా లోపలి గాలి, బయటి గాలికి గల ఉష్ణోగ్రతల తేడాల వల్ల బయటికి నెట్టబతుడుంది. గాలి కదలిక కూడ దీనికి దోహద పడుతుంది. సహజంగా వెంటిలేషన్ జరగడానికి 20-50 శాతం ప్లోర్ ఎరియా రంధ్రాలు నిర్మాణంలో ఉండాలి.

**బి) పోర్సుడ్ వెంటిలేషన్ :**

ఈ పద్ధతిలో గ్రీన్ హౌస్‌లోని గాలి కదలికను పవర్ ద్వారా చేస్తారు. దీని కోసం ఫాను, లోవర్స్, వెంట్స్ వుంటాయి. లోవర్సు మనుషుల

ద్వారా లేదా మోటర్ల ద్వారా పని చేస్తాయి. మోటర్ల ద్వారా పనిచేసే రోవర్లు అనుకోకుండా పెనుగాలులు వీచే సమయంలో గ్రీన్‌హౌస్ నిర్మాణాన్ని రక్షించుకోవడానికి ఉపయోగపడుతాయి.

ఎగ్జాస్ట్ వెంటిలేషన్ సిస్టంలో ఇన్‌లెట్‌లు ఎక్కువ ఏర్పాటు చేసింది, చాలా ముఖ్యమైన విషయం సింగల్ స్పాన్ గ్రీన్ హౌస్‌లో గాలి ప్రమాణపు దూరం 30 మీటర్లు, మల్టి బేహవుసులలో 60 మీటర్ల వరకు ఉండాలి. ఫాన్లకు ఒకవైపు చివర బిగించి, ఇన్‌లెట్‌లను మరోవైపు చివర అమర్చాలి.

**2. రూఫ్ షేడింగ్ :**

గ్రీన్‌హౌస్‌లో ప్రసరించే సూర్యకాంతి శక్తిని గ్లేజింగ్‌పై కర్ర లేదా అత్యామినియం లాథ్ అమర్చిగాని, తగ్గించవచ్చు. దీని కోసం వాణిజ్య పరంగా తయారు చేసిన షేడింగ్ కాంపౌండ్ లేదా రంగులలో తయారు చేసిన మిశ్రమ పదార్థాలను ఉపయోగించవచ్చు.

**1 -** 1.0 కిలో వైట్‌లెడ్, జింక్, టిలానియం పైంట్.
1.0 కిలో వెటెనింగ్
41/2 స్పూన్ల లిన్‌సీడ్ అయిల్
8 లీటర్ల గాసోలిన్ లేదా పెయింట్స్ సాప్తా (అగ్ని ప్రమాదానికి అరికట్టడానికి)

**2 -** 2.25 కిలో వైట్‌లెడ్
4 టీస్పూన్ల లిన్‌సీడ్ అయిల్
7.5 లీటర్ల గాసోలిన్ లేదా పెయింట్స్ నాప్తా

తెల్లని కాంపౌండ్స్ ఎక్కువ సూర్య కాంతిని పరావర్తనం చేస్తాయి. (83 శాతం) ఆకుపచ్చరంగు 43 శాతం, నీలం, ఉదా రంగులు 25 శాతం సూర్య కాంతిని మాత్రమే పరివర్తనం చెందెలా చేస్తాయి. కావున తెలుపురంగును ఎక్కువగా వాడుతారు.

**3) లాడ్‌షెడ్స్ :**

షేడింగ్ కాంపౌండుల కంటె కర్ర లేదా అత్యామినియంలో చేసినవి - అనువుగా వుంటాయి. కానిధర ఎక్కువగా ఉంటుంది. షెడింగ్ కాంపౌండ్సు లాథ్‌ల కంటె కొంచెం తక్కవ సామర్థ్యం కలిగి ఉంటాయి. షెడింగ్ కాంపౌండ్స్ సౌర శక్తిని చాల వరకు పరావర్తనం చేసినప్పటికి, కొంత భాగం గ్రహిస్తాయి. షెడిండ్‌గ్లాస్ కంటె లాథ్ కవర్సు ఎక్కువ చల్ల దనాన్ని కలుగచేస్తాయి.

**4) ఎవాపోరేటివ్ కూలింగ్ ఫ్యాన్, పాడ్ సిస్టం :**

ఫ్యాన్ పాడ్‌కూలింగ్ సిస్టంలో పెద్ద సైజు ఫ్యాన్లు, ఎప్పుడు తడిగా వుండే ఖచ్చితమైన సైజులో బిగించిన పాడ్ ఉంటాయి. వీటిని రెంటిని గ్రీన్ హౌస్ ప్లానింగ్ ప్రకారం సరైన చోట అమర్చుతారు. ఫ్యాన్ గ్రీన్



హౌస్‌లోని గాలిని బయటకు పంపిస్తుంది. దీని వల్ల గ్రీన్ హౌస్‌లో కొద్దిగా శూన్యం లేక వ్యతిరేక పీడనం ఏర్పడుతుంది. కొద్దిగా ఏర్పడిన శూన్యం ఫ్యాన్‌కు అభిముఖంగా మరో అంచున బిగించిన పాడ్ నుండి లోపలికి గాలిని లాగుతుంది. దీని వల్ల చల్లని గాలి లోపలికి మృధువుగా ప్రవేశించి మొక్కలు పెరుగుతున్న ప్రదేశంపై కదులుతూ వెడిని గ్రహిస్తుంది. ఈ వేడిగాలి ఫ్యాన్‌ల ద్వారా తిరిగి బయటకు పోతుంది. హీట్ సిస్టమ్‌కు తగినంత ప్లోస్థలం ఉండాలి. దీని వల్ల గ్రహించడానికి తగిన పరిమాణంలో ప్రవేశించడానికి అవకాశం ఏర్పడుతుంది. పాడ్‌లో తడవగల పీచు పదార్థం, ప్రత్యేకమైన సిత్యాలోజులో అరలు కలిగి వుండేలా తయారుచేయబడి ఉంటుంది. నీటిలో తడుపుతూ దీనిని ఎప్పుడు తడిగా ఉంచాలి.

## నీరు కట్టుట, పోషణ

గ్రీన్‌హవుసులో పెంచె వంట నీటి అవసరం, బయటి వాతావరణంలో పెరిగే పంట కంటెతక్కువగా ఉంటుంది. డ్రిప్ సిస్టం లేదా మైక్రో స్పింక్లర్‌ల ద్వారా గ్రీన్‌హౌస్‌లో నీటిన్ని పెట్టాలి. దీని వల్ల నీరు బాగా ఆదా అవడమే కాకుండా, పంట వివిధ దశల్లో అవసరమైనంత తేమ ఉండెలా నీరు పెట్టి పంట పెరుగుదల దిగుబడి, నాణ్యతలన్ని పెంచవచ్చు. గ్రీన్‌హవుసులో పూర్తిగా లేదా పాక్షికంగా వాతావరణాన్ని నియంత్రిస్తాం. కనుక మొక్కలు అత్యధిక ఉత్పాదక శక్తి కలిగి ఎక్కువ దిగుబడి నిస్తాయి. కాబట్టి ఫెర్టిగేషన్ ద్వారా పంటను బట్టి తగిన పరిమాణంలో సమతుల పోషకాలనుయివ్వాలి. ఫెర్టిగేషన్ పద్ధతిలో ఎరువులు ఆదా ఆవడమే కాకుండా లేబరు ఖర్చు తగ్గుతుంది. ఈ పద్ధతిలో వాడే ఎరువులు నీటిలో పూర్తిగా కరిగి పోవాలి. వెంచురీ ద్వారా లేదా ఫెర్టిలైజర్ పంపు ద్వారా గాని సిస్టంలోకి పంపాలి. గ్రీన్‌హవుసులో పంట మొక్కల సాంద్రత ఎక్కువగా ఉందటం వల్ల వీటి చుట్టు గల సూక్ష్మవాతావరణం పురుగులు, శిలీంధ్రాలు ఒకేసారి లోపల ప్రవేసిస్తూ త్వరగా అభివృద్ధి చెందడానికి అనుకూలంగా ఉంటుంది. కాబట్టి వీటి ప్రవేశానికి అస్కారం లేకుండా నిర్మూలనకు అన్నిముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ■

# స్థానిక పాలన వికేంద్రీకరణ – కలెక్టర్ పాత్ర గ్రామ పంచాయితీల కర్తవ్యం

**స్థానిక స్వపరిపాలన ప్రవేశ పెట్టింది రిప్పన్ మహాశయుడు. భారతదేశంలో 1959 అక్టోబర్ 2 రోజున రాజస్థాన్ లో పంచాయితీ రాజ్ వ్యవస్థకు శ్రీకారం చుట్టినారు. భారత దేశంలోని అనేక రాష్ట్రాలలో పంచాయితీరాజ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల తక్షణ అవసరాలు తీర్చుటకు 'పంచాయితీ పాలన' ఏర్పాటు చేశాయి. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం మూడంచెల విధానం కొనసాగుతోంది. జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయితీ.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కమీటీలు ఏర్పాటు చేసి పాలన దిశగా పలు సంస్కరణలు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం (29) శాఖలు కేటాయించాలని, నిర్ణయించినా కేవలం 11 శాఖలు మాత్రమే సగం సగం నిధులను కేటయించింది. ప్రస్తుతం పేరుకు మాత్రమే శాఖలు కేటాయింపులు ఉన్నా విభాగాల పని తీరు, బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి సంక్షేమం పట్లపూర్తి స్థాయిలో ఆయా శాఖల అధికారులు, పంచాయితీ రాజ్ శాఖతో అనుసంధానం చేయలేదు. మొక్కుబడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించి ఏదో ఒకటి చేశామనే దృక్పథంలో ఉన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజలకు జవాబుదారీతనం వహించుతున్నారు. అదే కాకుండా ప్రజలకు కావల్సిన కనీస సదుపాయాలు సౌకర్యాలు తీర్చడం పాలకుల ప్రధాన భాధ్యత. అందుకు అనుకూలంగా ప్రభుత్వాలు తరచు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతంలో లబ్ధిదారులకు పథకాలు చేరినప్పుడు 'ఫల ప్రదం' అవుతుంది. ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరపడంలో కలెక్టర్‌వారధిగా వుంటారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరగాలన్నా, నిర్వీర్యంకావలన్న కలెక్టర్ల పని తీరునుబట్టి వుంటుంది.

సాధారణంగా జిల్లాలో పనిచేసే కలెక్టర్లు నడిఈడు వయస్సు ఉన్నవారు మాత్రమే వుంటారు. ఉద్యోగంలో చేరి ఏదో ఒకటి ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే కలెక్టర్లు ఉంటారు. జిల్లాకు మకుటంలేని మహారాజుగా వెలుగొంది, ప్రభుత్వంలోని అన్నిశాఖల అధిపతులకు ఛైర్మన్‌గా వ్యవహరించడం వలన ప్రభుత్వ పథకాలు సక్రమంగా, వేగవంతంగా ప్రజలకుదగ్గర అవుతున్నాయి. అందులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవేశ పెట్టిన గ్రామ నోడల్ అధికారి నూతన విధానంలో మండల స్థాయిఅధికారి ఒకరు ప్రతిగ్రామ పంచాయితికి ఒక బాధ్యున్ని చేస్తు, గ్రామ నోడల్ అధికారిగా నామకరణం చేసినారు.

అంతేకాకుండా వారంలో ప్రతి శుక్రవారం రోజున ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయనికి వెళ్ళి గ్రామ సందర్శన చేసి ప్రజల్లో అన్ని శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించి మరుసటివారం మంగళవారం కార్యాలయంలో సమీక్ష నిర్వహించి, అదే రోజున శాఖల వారీగా వీడియో కాన్ఫరెన్సు ద్వారా గ్రామ ప్రత్యేక అధికారులు స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు అందరితో సమీక్షా సమావేశం వుంటుంది.

**ఎ. గ్రామ సందర్శన ప్రభావం :**

- ప్రతిశాఖలోని పనులు చేసే విధానం ప్రజలకు తెలుస్తుంది.
- ప్రతి శాఖ అధికారులు ప్రతివారం గ్రామానికి రావడం వల్ల ప్రజల సమస్యలు తెలుసుకుని త్వరగా పరిష్కారం అవుతున్నాయి.
- ప్రజలకు అధికారుల మధ్య సమన్వయం చేసేందుకు ఆదర్శ అధికారిని నియమించారు.
- అన్ని శాఖలకు సంబంధించి లక్ష్యాలు పూర్తి చేయుటకు అవకాశం ఉంది.
- పనిచేయు అధికారులు, ప్రజలకు అనుసంధానంగా ఉంటారు.
- సమస్య గ్రామం దాటి పోదు. అక్కడే పరిష్కారం అవుతుంది. ప్రజలు ఆర్థికంగా నష్టపోరు. ప్రభుత్వం పట్ల ప్రజలకు మంచి అభిప్రాయం ఏర్పడుతుంది.
- ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్ళినపుడు అధికారులు అందుబాటులో లేక అనేక వ్యయప్రయాసలకు లోనవుతారు. తద్వారా దుబారా ఖర్చు పెరుగుతుంది.
- సమయపాలన వీలౌతుంది. సమస్యను గ్రామాల్లోనే చెప్పి పరిష్కారం కనుగొంటారు.
- రేషన్లు డీలర్లు చేసే అవకతవకలు తగ్గుముఖం పట్టాయి. మధాహ్న భోజన పథకం పాఠశాలలో ''మెను' సక్రమంగా అమలు చేస్తున్నారు.

- గర్భిణీ, బాలింతలు, చిన్నారి పిల్లలకు అందవలసిన గ్రుడ్లు బాలామృతం ఫీడింగు సక్రమంగా అందుతుంది.
- ప్రభుత్వం ఎంత మంచిపథకం ప్రవేశపెట్టినా అమలు సక్రమంగా లేనపుడు లక్ష్యాలను చేరుకోలేం.
- జిల్లాలో ప్రతి పథకం సక్రమంగా అమలు జరిగినప్పుడు కలెక్టర్లు వివిధ శాఖ అధిపతులను సమన్వయం చేస్తూ ఆదేశాలు ఇవ్వటంవలన జిల్లా సంక్షేమ ప్రగతి పథంలో నడుస్తున్నాయి.

**ఆ. అపోహలు :**

- ప్రభుత్వం కలెక్టర్లుగా నియమించగానే ఎదో ఒకటి ప్రజలకు 'స్వంతంగా' చేసినట్లు చూపించాలనే ఉద్దేశ్యంతో వుంటారు. ప్రభుత్వం చేపట్టిన పనులు సక్రమంగా అమలు చేసి పర్యవేక్షణ ఉన్నపుడు స్వంతంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉండదు.
- పనులు చెప్పి చేయకుంటే మళ్ళీవారంలో వచ్చినపుడు ప్రజలముందు దోషిగా చూస్తారనే భావన అధికారులలో ఉంటుంది.
- వ్యయ ప్రయాసాలకు ఓర్చి రవాణా సదుపాయం ప్రభుత్వం కల్పించకున్నా స్వంత ఖర్చులతో గ్రామాలకు వెళ్ళటం అధికారులకు ఇబ్బందిగా వుంటుంది.
- వారం వారం గ్రామలలో సమస్యలు పరిష్కారం అయినట్లయితే స్థానిక పాలన అవసరం లేదనే భావన రాజకీయ వర్గాలలో ఏర్పడుతుంది.
- గ్రామస్థాయి అధికారులు భాధ్యత సక్రమంగా అమలు చేయటమే అంతేగాని విమర్శలు గాని సలహాలుగాని ఇచ్చిన ఆయా శాఖ అధిపతులు స్వీకరించారు.
- ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబీదారీతనం వహించాల్సింది సర్పంచులు, అధికారులు మాత్రమే. ప్రతి వారం సర్పంచ్ అధికారంను ప్రక్కకు పెడుతూ, అన్నీ తానే అన్నవిధంగా గ్రామ ఆదర్శ అధికారులు బాధ్యత వహించటం స్థానిక పాలనకు పూర్తి వ్యతిరేకం.
- గ్రామాల్లో మంచీ చెడులను ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలుచేయుటకు గ్రామ సభలు నిర్వహించి గ్రామ పాలనలో సరియైన నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వ పథకాలను అమలు చేస్తారు. దీనికి భిన్నంగా ఆదర్శ అధికారులు పనిచేస్తారు.

ఏది ఏమైనా, రాష్ట్ర ఆధినాయకుడు ముఖ్య మంత్రి ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే, 'జిల్లా కలెక్టర్లు' స్వయంగా నడుంబిగించి అన్నిశాఖల అధికారులను ప్రోత్సహించి ప్రగతి పథంలోనికి చొచ్చుకుపోయే విధంగా నిర్ణయాలు తీసకోవడం హర్షనీయం అదేరీతిలో వరంగల్ కలెక్టర్ జి. కిషన్ చొరవతో అనేక సమస్యలు పరిష్కారమై ప్రజవాణిలో 'కలెక్టర్ సోమవారం నిర్వహించి గ్రీవెన్స్ సెల్‌లో పలు సమస్యలు తగ్గు ముఖం పట్టుతుంటే గ్రామ సమగ్రాభివృద్ధికి దోహదం చేసిన అధికారుల కృషి అమోఘం, శ్లాఘనీయం.

**- విట్టకోల చంద్రమౌళి,**
**యం.పి.డి.ఓ., హన్మకొండ.**

## పాఠకుల స్పందన

***నమస్కారం!***

ఎ.ఎం.ఆర్ - అపార్డ్ ప్రచురించుతున్న స్థానిక పాలనలోని అంశాలు చాల ఉపయోగకరంగాను, పలురకమైన సమాచారం ఇస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ పత్రికనందు పేపరు గ్లాసులు, ఇస్తర్లు కాగితాలతో తయారుచేయు పద్ధతులను ప్రచురించిచే మరికొంత మందికి ఉపయోగకరంగా ఉంటుందని మనవి.

**ఇట్లు**
**ఎం.సి.డి.ఓ., మైలవరం, కడప జిల్లా**
**(22.02.2014 - మెయిల్)**

---

***ఆర్యా***

మీ స్థానికపాలన లో ముద్రించిన అంశాలు చాలవరకు తెలియని విషయాలను ప్రచురించుతున్నారు అదే రీతిలో వివిధ అంశాలను ప్రచురించవలెనని కోరుకొంటున్నాం.

**ఇట్లు**
**ప్రసాద్, ఎం.పి.డి.ఓ. ఖమ్మం జిల్లా**
**(20.02.2014 - మెయిల్)**

---

***ఆర్యా***

మీ స్థానికపాలన లో యిచ్చిన వ్యాసాలు ఉపయుక్తం గాను, సంక్షిప్త సమాచారం అందించుతున్నందుకు ధన్యవాదాలు -

**ఇట్లు**
**రామకృష్ణ, నెల్లూరు**
**21.02.2014**

Printed & Published by: G.D. Priyadarshini, Director, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : G.D. Priyadarshini**